ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
కడప
బుధవారం 30 ఆగస్టు 2017

6 లో



గ్రామ సమస్యల గురించి మహిళతో మాట్లాడుతున్న కలెక్టర్

ఊరికి గుర్తుండేలా అభివృద్ధి చేస్తా

పల్లెనిద్రలో కలెక్టర్ బాబూరావునాయుడు

ఏదైనా ఒక గ్రామానికి వెళితే.. ప్రాణం ఉన్నంతవరకు ఆ ఊరికి గుర్తుండేలా అభివృద్ధి చేస్తానని కలెక్టర్ బాబూరావు పేర్కొన్నారు. పల్లెనిద్రలో భాగంగా మంగళవారం రాత్రి లక్కిరెడ్డిపల్లె మండలం పాలెం గొల్లపల్లె పంచాయతీ గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలో చిన్నపిల్లలతో మాట్లాడుతూ పాఠశాలకు వెళుతున్నారా? ఎంత వరకు చదువుకున్నారు? అని ప్రశ్నించారు. అనంతరం ఆయన అధికారులపై ఆరా తీశారు.

కబళిస్తున్న ప్లాస్టిక్ భూతం

నీరుగారుతున్న నిషేధం

ప్లాస్టిక్ కట్టడిపై చేతులెత్తేసిన అధికారులు

జిల్లావ్యాప్తంగా పెరుగుతున్న వినియోగం

ఎవరికీ పట్టని వైనం



ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటాం
- కడప కార్పొరేషన్ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి

వర్షాకాలంలో వేసవిని తలపించే ఎండలు.. పగలు, రాత్రి తేడా లేకుండా ఒక్కటే ఉక్కపోత.. గాలి వీచదు.. ఆకులు ఊగవు.. వర్షం పడితే భూమిలోకి నీరు ఇంకని పరిస్థితి. గంటపాటు వర్షం కురిస్తే రహదారులపై వరదనీరు తటాకాలను తలపిస్తున్న తీరు. దీనికంతటికీ ప్రధాన కారణం ప్లాస్టిక్. పర్యావరణానికి గొడ్డలిపెట్టులా మారిన ప్లాస్టిక్ కవర్లు. హాని కలిగించే ఇతర ఆధారిత వస్తువులు నిరోధించడంలో పాలకులు, అధికారులు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. దీంతో ప్లాస్టిక్ ప్రకృతిని కబళిస్తోంది. పర్యావరణాన్ని హరిస్తోంది. పట్టణాల్లో పచ్చగడ్డి కరువై మూగజీవాలు చెత్తకుప్పల్లోని ఆహార పదార్థాలతో ఉన్న ప్లాస్టిక్ కవర్లను తిని జీర్ణకోశాల్లో అవన్నీ పేరుకుపోయి మృత్యువాత పడుతున్నాయి.

6 లో



చెత్తకుప్పల్లో కవర్లను తింటున్న పశువులు



పశువుకు పోస్టుమార్టం చేస్తున్న వైద్యులు



పశువు పొట్టలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

కరువు ప్రాంత రైతుల కల్పతరువు

గెర్కిన్స్ సాగుతో లాభాల పంట

విదేశాలకు ఎక్కువగా ఎగుమతి అయ్యే ఈ పంటను ఎక్కువగా తమిళనాడు, కర్నాటక ప్రాంతాల్లో సాగు చేస్తారు. గత ఏడాది నుంచి పోరుమామిళ్ల వ్యవసాయ డివిజన్ లో కూడా ఈ పంటపై రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. దిగుబడి ఎక్కువగా ఉండటంతో రైతులు ఈ రకం పంటను వేసేందుకు సిద్ధమయ్యారు.

వివరాలు మధ్యపేజీలలో



భూ అక్రమాలపై కలెక్టర్ కొరడా

● ఇద్దరు తహసీల్దార్లపై సస్పెన్షన్ వేటు ● మరో ఇద్దరు ఉద్యోగులపైనా చర్యలు

భూదందాలకు సహకారం అందిస్తూ అడిగిన వారికి అడిగినట్లు భూపందేరం చేసే వారిపై కలెక్టర్ బాబూరావునాయుడు సీరియస్ అయ్యారు. జిల్లాలో భూఅక్రమాలు, ఆన్‌లైన్‌లో మోసాలు, నిబంధనలు పక్కనపెట్టి భూములు ఆన్‌లైన్ చేయడం లాంటి వ్యవహారంపై ఆయన చర్యలకు దిగారు. ఆన్‌లైన్ అక్రమాలకు పాల్పడ్డ ఇద్దరు తహసీల్దార్లపై సస్పెన్షన్ వేటు వేశారు. మరో ఇద్దరు ఉద్యోగులకు ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్‌ను జారీ చేశారు.

6 లో

పల్లె వైద్యానికి పచ్చజెండా..!

● ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం ● ఆర్.ఎంపీ, పీఎంపీల్లో వెల్లివిరిసిన ఆనందం

కడప, కోటిరెడ్డిసర్కిల్ : రాష్ట్రంలోని ఆర్.ఎం.పీ, పీ.ఎం.పీ వైద్యులను అధికారికంగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటిస్తూ గ్రీన్ సిగ్నల్ (పచ్చ జెండా) ఊపారు. ఈ నిర్ణయం జిల్లాలోని సుమారు 4 వేల మంది ఆర్.ఎం.పీలకు వృత్తి పరంగా, వ్యక్తిగతంగా ఎంతో మేలు చేకూరుస్తుంది. ఇదివరకు జిల్లాలో గుర్తింపు కలిగిన సుమారు 360 మందికి ప్రభుత్వం శాఖ పరమైన శిక్షణ కూడ ఇచ్చింది. కాగా ఇప్పటివరకు గుర్తింపు లేకుండా సేవలు అందిస్తున్న వారికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పెద్ద ఊరట. ప్రభుత్వ వైద్య అందని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వీరి సేవలు ఉపయోగకరంగా ఉండే అవకాశం లేకపోలేదు. గుర్తింపు లభించడంతో పాటు వీరు తమ సేవలు బాధ్యతాయుతంగా అందించాల్సి ఉంటుంది.

జిల్లాలో మొత్తం 50 మండలాలు కాగా 790 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 371 క్లస్టర్ గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారు. కడప నగర పాలక సంస్థ, రాజంపేట, రాయచోటి, పులివెందుల, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేల్ పురపాలక సంఘాలతో పాటు ఎర్రగుంట్ల, జమ్మలమడుగు, రైల్వేకోడూరు వంటి నగర పంచాయతీలు ఉన్నాయి. వీటన్నింటితో కలిపి 3033963 మంది జనాభా నివశిస్తున్నట్లు అంచనా.



హర్షించతగ్గ విషయం..

ఏళ్ల తరబడి పోరానికి గుర్తింపు ఇస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించతగిన విషయమే. గ్రామీణ వైద్యులు అందరూ సీఎంకు దన్యవాదాలు తెలుపుతున్నారు. గుర్తింపు కలిగిన వారికి వైద్య ఆరోగ్యశాఖ ద్వారా శిక్షణ లభించడం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో లభిస్తాయి.

- ఎస్.ఎ. సెల్వం ఆచారి, ఆర్.ఎంపిల జిల్లా సంఘం సభ్యులు, కడప.

ప్రభుత్వ వైద్య సేవలు ఈ విధంగా...

జిల్లాలోని జనాభాకు తగ్గట్టుగా వైద్య సేవలందించేందుకు 73 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 448 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు, 24/7 పనిచేసే ఆరోగ్య కేంద్రాలు 34, సామాజిక ఆరోగ్యకేంద్రాలు 12, పట్టణ ఆరోగ్య కేంద్రాలు 10 ఉన్నాయి. వీటి ఆధారంగా ప్రజలకు వైద్య సేవలు అందించడం అంతంత మాత్రంగానే ఉంది. కాగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. సామజిక ఆరోగ్యకేంద్రాలు, ప్రాంతీయ వైద్యశాలల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థతిలో ప్రభుత్వ వైద్యాన్ని నమ్ముకుని ఆరోగ్యాలు బాగుచేసుకోడం ఆత్యాసే అవుతుంది. ఇలాంటి పరిస్థితిలో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్.ఎం.పి వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉన్నారు. అత్యధిక గ్రామాల్లో ఒకరికి మించి ఉన్నారు. ఇలా జిల్లాలో సుమారు నాలుగు వేల మంది ఉంటారనేది ప్రాథమిక అనధికారిక అంచానా. వీరు ఈ వృత్తిని చేపట్టక ముందు ప్రైవేటు వైద్యశాలల్లో పనిచేసి అనుభవం గడిచిన తరువాత ఆర్.ఎం.పిలుగా స్థిరపడిన వారున్నారు. జిల్లాలో ఇప్పటికే ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్లుగా ఉంటున్న వైద్యులు ఆర్.ఎం.పీ, పి.ఎం.పీ అసోషియేషన్ ఆధ్వర్యంలో తమ వంతు సేవలందిస్తున్నారు.

పీఎఫ్ ఖాతాల ఆన్‌లైన్ వేగవంతంపై కసరత్తు

● నేటి నుంచి డేటా ఎంట్రీ ప్రారంభం ● ఉద్యోగులను సమాయత్తం చేసిన డిప్యూటీ సీఇవో

కడప రూరల్ : ఇటీవల కాలంలో జడ్పీ పీఎఫ్ ఖాతాల అన్‌లైన్ నమోదు పక్రియ అనుకున్న మేరకు ముందుకు సాగలేదు. దీంతో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ఇటీవల జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో పీఎఫ్ ఖాతాల అన్‌లైన్‌లో పొందుపరచకపోవడంపై తద్వారా ఉపాధ్యాయులు, ఉపాధ్యేయతరులు ఎదుర్కొంటున్న సమస్యలపై గళం విప్పారు. ఈ మేరకు పై సమస్య పరిష్కారంపై జడ్పీ డిప్యూటీ సీఈవో సయ్యద్ ఖాదర్‌బాషా పీఎఫ్ ఈ ఖాతాల అన్‌లైన్ పక్రియను సజావుగా వేగవంతంగా ముందుకు సాగించేందుకు చర్యలకు ఉపక్రమించారు.

ఈ మేరకు పీఎఫ్‌కు సంబంధించి 1,2,3 విభాగాల అధికారులను సమాయత్తం పరిచారు. ఈ మేరకు మంగళవారం తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమావేశమైయ్యారు. ఈ సమావేశంలో పీఎఫ్ విభాగాలకు సంబంధించిన సూపరింటెండెంట్లు కామేశ్వరరావు, లక్ష్మి, తాయారమ్మ, మధు, టైపిస్టు సునీల్, సీనియర్ స్టేనో శ్రీనివాసులరెడ్డి, టెక్నికల్ సపోర్టర్ రహమాన్, చైర్మన్ సీసీ లంకా మల్లేశ్వరరెడ్డి, టైపిస్టులు నాగరాజు, ప్రవీణ్, సుదర్వన్, వరప్రసాద్ తదితరులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈవో ఖాదర్‌బాషా ఆన్‌లైన్ నమోదు పక్రియ వేగవంతంపై తగు సూచనలను చేశారు. జిల్లాలో టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి సబంధించి 9700 పీఎఫ్ ఖాతాలు ఉన్నాయని వీటన్నింటిని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పారదర్శకంగా నెలలోపు పూర్తిగా అన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. గతంలో 2015 ముందు పీఎఫ్ ఖాతాలను అప్‌డేట్ చేయలేదని ఆ తరువాత పీఎఫ్ ఖాతాలను అన్‌లైన్ చేసే పక్రియకు తాను శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందుకు అవసరమైన 4 కంప్యూటర్లను ఏర్పాటుచేసి 4 ఆపరేటర్లను, మరో 4 సహాయ సబ్బందిని సమకూర్చడం జరిగిందన్నారు. నాటి నుంచి అన్‌లైన్ పక్రియ జరుగుతోందని దీనిని మరింతగా వేగవంతం చేయాలన్నారు. ఇందుకు సబంధించిన డేటా ఎంట్రీని ఆగష్టు 30 నుంచి ప్రారంభించాలన్నారు. ఖాతాలు, జమలు సరిచూసుకోవాలన్నారు. మిస్సింగ్ ఏమైనా ఉంటే వాటిని గుర్తించి వెరిఫికేషన్ చేయాలని చెప్పారు. ఈ విధంగా పీఎఫ్ ఆన్‌లైన్‌కు సంబంధించిన అన్ని పనులను నెల రోజుల వ్యవదిలో పూర్తి చేయాలన్నారు.



ఉద్యోగులతో చర్చిస్తున్న డిప్యూటీ సీఈవో

ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ జడ్పీ పరిధిలో 9700 పీఫ్ ఖాతాలు ఉన్నాయని అయితే పిఫ్-1,2,3 విభాగాలల్లో కేవలం 10 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారని అయినప్పటికి పీఎఫ్ ఆన్‌లైన్ నమోదు పక్రియనంతటిని అనుకున్న సమయం కంకటే ముందే పూర్తిచేస్తామని భరోసా ఇచ్చారు.. ఇలా ఉద్యోగులు ఇచ్చిన బరోసాపై డిప్యూటీ సీఈవో ఖాదర్‌బాషా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అందరం సమష్టిగా పనిచేసి పీఎఫ్ ఆన్‌లైన్ ఖాతాల నమోదులో రాష్ట్రంలో మంచి గుర్తింపును తీసుకొని రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు.

ముగిసిన జాతీయ అంధత్వనివారణ సర్వే

3వేల మందికి కంటిపరీక్షలు

కడప, వినాయకనగర్ : జాతీయ అంధత్వ నివారణ సర్వే కార్యక్రమం జిల్లాలో సోమవారం ముగిసింది. అంధత్వ నివారణ సర్వే కార్యక్రమంలో జిల్లాలో పదిరోజుల పాటు కొనసాగింది. ఈ నెల 18న జిల్లాలో ప్రారంభమైన సర్వే 28వ తేదీన ముగిసింది. ఈ సర్వేలో ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు చెందిన ప్రముఖ కంటివైద్య నిపుణులు పాల్గొన్నారు. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాలను 50 క్లస్టర్లుగా విభజించి రోజుకు 5 క్లస్టర్లలో కంటివైద్యపరీక్షలు నిర్వహించారు. 50 ఏళ్లు పైబడిన వారిని గుర్తించి డయాబెటిక్, రక్తపోటు గల వారికి కంటి పరీక్షలు చేశారు.

కంటిశుక్లాలు, దృష్టిలోపాలు, కార్నియా జబ్బులు, పుట్టుకతో వచ్చే కంటివ్యాధులు తదితర వ్యాధులపై సర్వే నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన 3 వేలమందిలో కంటికి సంబంధించి కేంద్ర వైద్యఆరోగ్య మంత్రిత్వ శాఖకు నివేదిక సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన నివేదికల ఆధారంగా కంటిజబ్బులు సంబంధించి ఎంతమంది ఏయే వ్యాధులతో బాధపడుతున్నారో విశ్లేషించి వాటి నివారణకు దేశవ్యాప్తంగా చర్యలు తీసుకోనున్నారు. ప్రస్తుతం సర్వే నిర్వహించిన 3 వేలమంది కంటిరోగులకు మెరుగైన సేవల కోసం ఉన్నత ఆసుపత్రులకు సిఫారసు చేశారు. ఈ రోగులకు అవసరమైన వైద్యసేవలు కడప రిమ్స్, హైదరాబాద్‌లోని సరోజినీ కంటిఆసుపత్రి, ఇతర ఆసుపత్రులలో వైద్యసేవలు అందించనున్నట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి తెలిపారు.

అందరికీ ఆదర్శప్రాయుడు

ధ్యానX చంద్

● జాతీయ క్రీడాకారులకు సన్మానం
● విజేతలకు బహుమతులు ప్రదానం



జాతీయ క్రీడాకారులకుసన్మానం

కడప, స్పోర్ట్స్ : దేశంలోని క్రీడాకారులందరికీ హాకీ మాంత్రికుడు ధ్యానX చంద్ ఆదర్శనీయుడని జిల్లా హాకీ అసోసియేషనX కార్యదర్శి సుబానX బాష అన్నారు. మంగళవారం డీఎస్‌ఏ మున్సిపల్ మైదానంలో ధ్యానX చంద్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయనమాట్లాడారు. క్రీడాకారులకు ఎలాంటి వసతులు లేనప్పుడు క్రీడల పట్ల అవగాహన లేని సమయంలో ధ్యానX చంద్ దేశానికి ఒలంపిక్‌లో మూడుసార్లు బంగార పతకం సాధించారన్నారు. నేటితరం క్రీడాకారులకు అన్ని రకాల వసతులు, అవకాశాలు వున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎంఎస్ ఉమా శంకర్ మాట్లాడుతూ ఒక మహానీయుని జన్మదినాన్ని జాతీయ క్రీడాదినోత్సవంగా జరుపుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. వివిధ క్రీడల్లో రాణించిన క్రీడాకారులు ఎం.రామాంజనేయులు (కబడ్డీ), కార్తీక్‌కుమార్‌రెడ్డి (కబడ్డీ), నిసార్‌అహ్మద్ అబ్దుల్ (ఖోఖో), సీఎస్ గౌస్‌అహ్మద్ (వెయిట్‌లిఫ్టింగ్), సయ్యద్ మాజిర్ బాష (వెయిట్‌లిఫ్టింగ్), లవకుమార్ (తైక్వాండో) ధనుష్(హాకీ)లను సన్మానించారు. అనంతరం ధ్యానX చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ క్రీడల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌ఏ కోచX లు గౌస్‌బాష, షఫీ, జిలానీ, ఖాదర్ మొయినుద్దీనX , అమృతరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు సాజిద్, ప్రసాద్‌రెడ్డి, డీఎస్‌ఏ సిబ్బంది పాల్గొన్నారు.

పోటీ లేని క్రీడాకారుడు ధ్యానX చంద్

కడప, స్పోర్ట్స్ : హాకీ చరిత్రలో పోటీ లేని క్రీడాకారుడు మేజర్ ధ్యానX చంద్ అని స్టెప్ సీఈవో టి.మమత తెలిపారు. మంగళవారం కడప శివారుల్లోని క్రీడా పాఠశాలలో యువజన సర్వీసుల శాఖ వారు నిర్వహించిన జాతీయ క్రీడాదినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ 16 సంవత్సరాల వయసులోనే ఇండియనX ఆర్మీలో చే రారని అన్నారు. భారతX కు వరసగా మూడు ఒలంపిక్ గోల్డ్ మెడల్స్ సాధించాడని , 400 గోల్స్ చేసిన క్రీడాకారుడని తెలిపారు. అనంతరం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో క్రీడా పాఠశాల ప్రత్యేకాధికారి నటరాజురావు, కోచX లు, స్టెప్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇడుపులపాయ, ఒంగోలు

ట్రిపుల్‌ఐటీల్లో ముగిసిన కౌన్సెలింగ్

48 మంది విద్యార్థులకు అడ్మిషన్

వేంపల్లె: ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల్లో సూపర్‌న్యూమరీ కింద ఎంపికైన విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ విభాగాల్లో ఏ మండలానికైతే ఆ కేటగిరీల్లో సీటు దక్కలేదో అలాంటి మండలాల్లో విద్యార్థులకు సూపర్‌న్యూమరీ సీట్లు కేటాయించారు. మొదటిసారి 328 మందిని కౌన్సెలింగ్‌కు ఆహ్వానించగా, 57 సీట్లు మిగిలిపోయాయి. వీటికి మంగళవారం కౌన్సెలింగ్ ని ర్వహించారు. డైరెక్టర్లు భగవన్నారాయణ, బసవరావు పర్యవేక్షణలో కౌన్సెలింగ్ ప్రక్రియ సాగింది. ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో 34 మందికి 28 మంది, ఒంగోలు ట్రిపుల్‌ఐటీలో 23 సీట్లకు 20 మంది విద్యార్థులు హాజరై అడ్మిషనX పొందారు. తరగతి, హాస్టల్ గదులను కేటాయించారు. కార్యక్రమంలో పరిపాలనా అధికారులు అమరేంద్రకుమార్ సంద్ర, మెహబూబ్ జిలాని, కోఆర్డినేటర్ల బ్రహ్మానందయ్య, రోజర్ బిన్ని, లింగమూర్తి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రామంలో విషజ్వరాల విజృంభణ

చింతరాజుపల్లెలో 150మంది దాకా అస్వస్థత ● ఇంటింటికీ జ్వరపీడితులే..

ఒంటిమిట్ట: మారుమూల అటవీ ప్రాంతమైన చింతరాజుపల్లె దళితవాడలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. సుమారు 150 మంది అస్వస్థతకు గురయ్యారు. దళితవాడలో 150 ఇళ్ళు ఉండగా ప్రతి ఇంట్లోనూ ఒకరి నుంచి ఐదుగురి వరకు జ్వరపీడితులే కనిపిస్తున్నారు. వారం రోజులుగా చింతరాజుపల్లె దళితవాడ, పత్రపల్లె, బోయపల్లె గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలాయి. ఇదే విషయమై 'చింతరాజుపల్లెను వణికిస్తున్న విషజ్వరాలు.. 60మందికి అస్వస్థత' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీనిపై వైద్య ఆరోగ్య శాఖాధికారుల్లో కదలిక వచ్చింది. రెండు రోజులుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి బాధితులకు మందులు అందజేశారు. రక్తపూతలు తీశారు. పంచాయితీ అధికారులు సైతం చర్యలు చేపట్టి శుభ్రం చేయించారు. దీంతో పత్రపల్లె, బోయపల్లె గ్రామాల్లో జ్వరాలు తగ్గుముఖం పట్టగా చింతరాజుపల్లె దళితవాడను మాత్రం చుట్టుముడుతున్నాయి. ప్రస్తుతం ముక్కర ఓబులేసు, బాలిపోగు కొండమ్మ, బాలిపోగు రమణయ్య, బాలిపోగు నందకి, సగినాల చిన్నకదిరయ్య, బాలిపోగు జగదీష్, మరో 140మంది దాకా విషజ్వరాలతో బాదపడుతున్నారు. జలుబు, ఒళ్ళునొప్పులు, తీవ్రమైన నడుం నొప్పి, చలి వంటి లక్షణాలతో పాడు జ్వరాలు సంపేస్తున్నాయని బాలిపోగు రమణ, బాలిపోగు కొండమ్మ ఆవేదన వెలిబుచ్చారు. వైద్యసిబ్బంది మాత్రలతోనే సరిపెడుతున్నారని, కనీసం సూదులు కూడా వేయకుంటే జ్వరాలు ఎలా తగ్గుతాయని వారు ప్రశ్నిస్తున్నారు. తాము కడప, రాజంపేటలోని ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్ళి వైద్యం చేయించుకోవాలని అనుకున్నా వెళ్ళలేని పరిస్థితులున్నాయన్నారు. మంచంపై నుంచి లేవలేకున్నామన్నారు. తాము తాగుతున్న నీటిలో సుద్ద వస్తోందని, జ్వరాల వ్యాప్తికి దోమలతో పాటు తాగునీరు కూడా కారణమై ఉంటుందని ఆరోపిస్తున్నారు. కాగా కొందరు బాధితులు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోగా మలేరియా, టైఫాయిడ్, గున్యా వంటి జ్వరాలు సోకినట్లు వైద్యులు చెబుతుండడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జ్వరపీడితులకు మెరుగైన వైద్యం అందించి జ్వరాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



చంటి బిడ్డ సహా మంచం ఎక్కిన బాలిపోగు కొండమ్మ, జ్వరంతో బాధపడుతున్న బాలుడు జగదీష్, ముక్కర ఓబులేసు





రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఇద్దరికి తీవ్రగాయాలు



నుజ్జునుజ్జు అయిన లారీలో డ్రైవర్ మృతదేహం

పుల్లంపేట: రెడ్డిపల్లె డాబా వద్ద మంగళవారం ఉదయం ఆర్టీసీ బస్సును లారీ ఢీకొనడంతో లారీ డ్రైవర్ అక్కడిక్కకడే మృతి చెందగా బస్సు డ్రైవర్, కండెక్టర్ తీవ్రంగా గాయపడ్డారు. చెన్నై నుంచి మహారాష్ట్రకు కెమికల్ లోడుతో వెళుతున్న లారీ రెడ్డిపల్లె డాబా వద్ద రోడ్డుపై గుంతలు తప్పించబోయి ఎదురుగా వస్తున్న రాజంపేట డిపో నుంచి గాదెలకు వెళ్ళే ఆర్టీసీ బస్సును ఢీకొంది. ఈ ప్రమాదంలో మహారాష్ట్ర లారీ డ్రైవర్ మహదేవన్ శివలింగప్ప లారీలోనే ఇరుక్కుపోయి మృతి చెందారు. బస్సు డ్రైవర్ రామ్మోహన్ కాలు విరిగి పోగా కండెక్టర్ చెంగయ్యనాయుడు తలకు బలమైన గాయమైందన్నారు. బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించక పోతే మరో 10అడుగుల దూరంలో ఉన్న 13కేవీ విద్యుత్ లైన్‌ను ఢీకొనే అవకాశం ఉంది. దీంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లయింది. మృతుడు శివలింగప్పను, గాయపడిన రామ మూర్తి, చెంగయ్యనాయుడును రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిన్నకేశవ తెలిపారు. బస్సులో ప్రయాణిస్తున్న మరో ఐదుగురు ప్రయాణీకులకు స్వల్పగాయాలయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో ఆర్టీపీపీ ఈఈలకు గాయాలు

ఎర్రగుంట్ల: ప్రకాశం జిల్లా పామూరు వద్ద సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు ఈఈలకు గాయాలయ్యాయి. ఆర్టీపీపీలోని 600మెగావాట్ల నిర్మాణ యూనిట్‌లో ఈఈలుగా పనిచేస్తున్న క్రిష్ణారావు, సీతారాములు ఒక కారులో, ఎస్ఈ పీడీయల్‌కుమార్, మరో ఈఈ క్రిష్ణమోహన్ మరో కారులో విజయవాడ విద్యుత్ సౌధలో జరిగే సమావేశంలో పాల్గొనేందుకు సోమవారం రాత్రి బయలుదేరారు. బద్వేలు దాటిన తరువాత ఉదయగిరి సమీపంలో ఈఈలు క్రిష్ణారావు, సీతారాములు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి రోడ్డుకు కిందకు దిగి పల్టీలు కొట్టింది. దీంతో కారులో ఉన్న ఈఈ సీతారాములుకు స్వల్పంగా గాయాలు కాగా క్రిష్ణారావు వెన్నెముకకు తీవ్ర గాయమైనట్లు సమాచారం. సమాచారం అందుకున్న ఎస్ఈ కుమార్ సంఘటనా స్థలం వెళ్లి సీతారాములును ప్రొద్దుటూరులోని ప్రైవేటు ఆస్పత్రికి, క్రిష్ణారావుకు పామూరులో ప్రథమ చికిత్స చేయించి ఒంగోలు సంఘమిత్ర ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాద ఘటన తెలుసుకున్న ఆర్టీపీపీ సీఈ జి.శ్రీరాములు వారి క్షేమ సమాచారాలపై వాకబుచేశారు. వారికి మెరుగైన చికిత్స చేయించేందుకు ఏర్పాట్లు చేశారు.

వ్యక్తి ఆత్మహత్య

రాయచోటిటౌన్: ఎస్ఎన్‌కాలనీ ఐసీఐసీఎస్ బ్యాంకు సమీపంలో మంగళవారం మానసిక పరిస్థితి సరిగ్గా లేని రమేష్‌నాయక్ (37) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు వివరాల్లోకెళితే... గొర్లముదివేడు గ్రామం చెర్లోపల్లె వాసి రమేష్‌నాయక్ ఐదేళ్లగా ఎస్ఎన్‌కాలనీలోని నివాసం ఉంటున్నాడు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రమేష్‌నాయక్ ఆరోగ్య పరిస్థితి, మానసిక స్థితి సరిగ్గా లేకపోవడంతో భార్య ఇతన్ని వదిలేసి మరో వివాహం చేసుకుని కువైట్‌కు వెళ్లిపోయింది. ఇతను వృద్ధురాలు తల్లితో కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలో మానసికంగా మనస్తాపానికి గురైన రమేష్‌నాయక్ ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు అర్బన్‌సీఐ మహేశ్వర్‌రెడ్డి, ఎస్ఐ రమేష్‌బాబు సంఘటనా స్థలానికి వెళ్లి చుట్టు పక్కల విచారించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయస్థాయి పోటీలకు నారాయణ విద్యార్థి

రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించిన విద్యార్థులు



రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న నారాయణరెడ్డి

వేంపల్లె: జాతీయస్థాయి టెన్నిస్, వాలీబాల్‌కు వేంపల్లె నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి నాగకార్తీక్ ఎంపికయ్యాడు. ప్రకాశం జిల్లా ఉప్పలపాడులో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నిస్, వాలీబాల్ పోటీల్లో నారాయణ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచారు. అద్భుత ప్రతిభ కనబరిచిన నాగకార్తీక్ రాష్ట్రజట్టు తరపున జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని కరస్పాండెంట్ నారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయిలో రాణించిన విద్యార్థులను అభినందించారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు శేఖర్‌బాబు, గంగయ్యను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, కోటిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోదండరామాలయానికి రసాయనిక శుద్ధి

కొలతలు తీసిన అధికారులు

ఒంటిమిట్ట: ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయానికి త్వరలో భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో రసాయనిక శుద్ధి చేయనున్నారు. ఆ మేరకు మంగళవారం హైదరాబాదు నుంచి పురావస్తు కెమికల్ యూనిట్ అధికారి కోటయ్య ఆధ్వర్యంలోని సిబ్బంది ఒంటిమిట్టకు వచ్చి రాజగోపురంతో పాటు కోవెల ప్రహరీని పరిశీలించి కొలతలు తీశారు. రెండేళ్ళ కిందట కోవెల దక్షిణగోపురం, ఉత్తర గోపురాలకు పురావస్తు శాఖ రసాయనిక శుద్ధి చేసింది. ఇక మిగిలిన రాజగోపురం, కోవెల ప్రహరీకి కూడా మరో 20రోజుల్లో రసాయనిక శుద్ధి చేపట్టి కోవెలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నారు.

సోలార్ సమస్యలపై అధికారుల్లో కదలిక

గాలివీడు: సోలార్ సమస్యలపై అధికారుల్లో చలనం కలిగింది. క్షేత్రస్థాయికి ఆర్డీఓ చిన్నరాముడు, తహసీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు కదిలివచ్చారు. రైతుల భూముల వివరాలను సేకరించడంలో నిమగ్నమయ్యారు. వివరాల్లోకెళితే...

రెండు నెలలుగా సోలార్ నిర్మాణంతో భూముల పరిహారం విషయంలో అధికారుల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంతో సోమవారం తూముకుంట రైతులు కలిసికట్టుగా అధికారులపై తిరుగుబాటు చేశారు. రెండేళ్లగా పరిహారం అందించడంలో అధికారులు నాన్పుడివేత ధోరణిని అవలంభిస్తూ వచ్చారు. కాగా నెల కిందట డీకేటీలకు చెందిన 24 మంది రైతులకు మాత్రమే నష్టపరిహారాన్ని అందించి మిగతా రైతులకు ఎందుకు పరిహారం అందించడం లేదని రైతులు అధికారులపై మండిపడ్డారు. వచ్చిన 24 మందిలో కూడా ఇతర గ్రామాల ప్రజలవి ఎక్కువగా ఉన్నాయన్నారు. సాగుచేసుకుంటున్న తమకు ఇంతవరకు ఎందుకు నష్టపరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. దీంతో హుటాహుటిన కడప ఆర్డీఓ చిన్నరాముడు తూముకుంటకు చేరుకుని రైతులను శాంతింపజేశారు. ఇదే సందర్భంలో

రైతుల తిరుగుబాటు ఫలితమిది

మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి రైతుల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో సమావేశం నిర్వహించారు. అధికారులు నిక్కచ్చిగా పనిచేస్తే రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం వారంలోపలే అయిపోయేదని ఎందుకు పేద రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆర్డీఓపై మండిపడ్డారు. దాదాపుగా తూముకుంట పంచాయతీలో ఉన్న రైతులందరూ భూమిని నమ్ముకుని బతికేవారన్నారు. అలాంటి వారు సమ్మతితో భూములు ఇస్తూ ఉంటే వారికి ఎందుకు నష్టపరిహారం రెండేళ్లగా నాన్చుతున్నారని అధికారులను నిలదీశారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో కడప ఆర్డీఓ చిన్నరాముడు, వీరబల్లి, రాయచోటి తహసీల్దార్లు, ఆర్డీఓ కార్యాలయం అధికారులు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని రైతుల భూముల వివరాలను సేకరించడంతో నిమగ్నమయ్యారు. త్వరితగతిన రైతుల భూముల ఆధారాలను సేకరించి ఉన్న వాటికి నష్టపరిహారం అందజేయాలని రమేష్‌రెడ్డి ఆర్డీవోకు సూచించారు. దీంతో రాత్రింబవళ్లు అధికారులు ఫైళ్ల పరిశీలన నిమగ్నమయ్యారు.

తల్లిదండ్రుల కష్టాన్ని వమ్ముచేయకూడదు



యాంటీ ర్యాగింగ్‌పై మాట్లాడుతున్న ఏఎస్పీ కృష్ణారావు

పులివెందుల టౌన్: పిల్లలు ఉన్నతస్థానాలకు ఎదగాలని కష్టాన్ని లెక్కచేయకుండా తల్లిదండ్రులు ఎంతో మంది తమ పిల్లలను చదివిస్తారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకూడదని, ఏఎస్పీ కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని ఈఈఈ విభాగంలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయన్నారు. ప్రభుత్వం మహిళా చట్టాలను అమలు చేసిందన్నారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే ఏ యూనివర్సిటీ కూడా ఆ విద్యార్థికి అడ్మిషన్ కల్పించరన్నారు. తల్లిదండ్రులు మీపై ఎంతో నమ్మకంగా ఉంటారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా చదువుపై దృష్టిసారించి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. తహసీల్దార్ ఎల్వీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ దూరంగా ఉండాలన్నారు. జూనియర్స్‌ను సీనియర్స్ ర్యాగింగ్ చేయడంతో మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకునే అవకాశం ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరాజులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి, కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి, వివిధ విభాగాలకు చెందిన హెచ్ఓడీలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్యలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

రాజంపేట : స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్‌కళాశాలలో హాకీ లెజండరీ పర్సనాలిటీ మేజర్ ధ్యాన్ సింగ్ చంద్ పుట్టిన రోజు సందర్భంగా జతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ప్రిన్సిపాల్ ఎస్ఎంవీ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి.నాగముని, ప్రిన్సిపాళ్లు చిత్రపటానికి పూలమాలలు వేసి మేజర్ ధ్యాన్ సింగ్‌చంద్ గొప్పతనం గురించి విద్యార్థులకువివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో షటిల్ బాట్మింటన్ ; త్రోబాల్, వాలీబాల్ వంటి క్రీడలను నిర్వహించి క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

వర్షాలతో దెబ్బతింటున్న రోడ్లు

- పూర్తిగా పాడైన హైవే
- దుస్థితిలో ఆకేపాడు రోడ్డు

రాజంపేట

రాజంపేట ప్రాంతంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో జాతీయ రహదారులతో పాటు స్థానిక రోడ్లు దెబ్బతిని నడవడానికి కూడా వీలులేకుండా ఉంటోంది. ప్రధానంగా కడప-చెన్నై ప్రధాన హైవే రోడ్డు రాజంపేట వద్ద భాగా దెబ్బతింది. రాజంపేట బైపాసు రోడ్డుగా చెప్పబడే ఈ హైవే రోడ్డు అనేక చోట్ల పూర్తిగా పాడైంది. అన్నమయ్య 108అడుగులు వద్ద విగ్రహం ఎక్కువ రద్దీగా ఉండే ప్రాంతంలో హైవే రోడ్డు పూర్తిగా పాడైపోయి వాహనాలు వెళ్ళడానికి ఇబ్బందిగా ఉంది. ఇక పోతే రాజంపేట మండలంలో ఎక్కువ గ్రామీణ ప్రాంతాలు ఉన్న ఆకేపాటి రోడ్డు నడవడానికి వీలులేకుండా దుస్థితిలో ఉంది. ఈ ఆకేపాటి రోడ్డు 10సంవత్సరాలుగా వేయకపోవడంతో తారు రోడ్డు పూర్తిగా పాడైపోయింది. ఇటీవలే 5కోట్ల రూపాయల పనులకు టెండర్లు కూడా పిలిచారు. పనులు ప్రారంభించే సమయంలో వర్షాలు పడటంతో ఇప్పటికే పూర్తైన ఈ రోడ్డులో భారీగా వర్షపు నీరు చేరడంతో వాహనాదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పూర్తిగా రోడ్డులో వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది.

ఇక్కడ చాలా గ్రామలు న్నాయి. ఇక పోతే పట్టణంలో ఉన్న అనేక రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నా ఇంత వరకు మర మ్మతులు చేయలేదు. హైవే రోడ్డు నుంచి ఎర్రబల్లి రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నా పట్టించుకునే వారు లేరు. గ్రామీణ ప్రాంతా లకు వెళ్ళే రోడ్లు అనేకం దెబ్బతిన్నాయి. ఈ వర్షాల వల్ల వర్షపు నీరు రోడ్లలోని గుంతల్లో చేరడంతో వాహనాదారులు, పాదాచారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



అన్నమయ్య విగ్రహం వద్ద హైవే రోడ్డు భారీగా దెబ్బతిన్న దృశ్యం

మందులతో క్షయవ్యాధి నయం

ఒంటిమిట్ట : మందులను క్రమం తప్పకుండా వాడితే క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందని జిల్లా టీబీ యూనిట్ సూపర్‌వైజర్‌లు బలరామయ్య, వెంకటరమణలు తెలిపారు. వారు మంగళవారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి టీబీ వ్యాధిగ్రస్తుల రిజిష్టర్‌ను పరిశీలించారు. అనంతరం రైల్వే కాలనీకి వెళ్ళి క్షయ బాధితుడితో మాట్లాడి మందులు సక్రమం గా వాడుతున్నారా? లేదా..? అని అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారి రాజశేఖర్, ల్యాబ్‌టెక్నీషియన్ రమణ ఉన్నారు.

చింతరాజుపల్లెలో వైద్యశిబిరం

ఒంటిమిట్ట : మండలంలోని చింతరాజుపల్లె దళితవాడలో మంగళవారం కూడా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దగ్గు, జలుబు, జ్వరాలతో బాధపడుతున్న 64మందికి వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. సీహెచ్ వో నాగరాజు, పీహెచ్ ఎన్ ఉమామహేశ్వర్, సూపర్‌వైజర్ మహబూబ్‌బాషా, ఏఎన్ ఎంలు గౌరీ, లీలావతి, జ్యోతి, కవిత,స్వర్ణలత పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి

రాజంపేట టౌన్ : మండల పరిధిలోని దిగువమందపల్లెకు చెందిన మలిశెట్టి రామయ్యపై గ్రామానికి చెందిన చమర్తి రామచంద్రరాజు దాడి చేశాడని మన్నూరు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామచంద్రరాజు తాగడుకు బానిసై ప్రతి ఒక్కరితో గొడవ పడేవాడని, అయితే తన ఇంటి పక్కన ఉన్న మలిశెట్టి రామయ్యను బియ్యం ఇవ్వమని అడగగా తన వద్ద బియ్యం లేదని అతను చెప్పాడని, అయితే తన వద్ద ఉన్న కట్టితో రామయ్య తలపై కొట్టాడని, దీంతో బందువులు రాజంపేట ఏరియా ఆసుపత్రికి రామయ్యను తరలించారని, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రామయ్య చికిత్స చేయించు కుంటు న్నాడని, ఎస్ఐమహేష్ తెలిపారు.

అన్నమాచార్యలో స్వచ్ఛభారత్

రాజంపేట రూరల్ : స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ గోపినాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేసుకోవాలని ప్రిన్సిపాల్ అన్నారు. ఫార్మ్‌డీ, బిఫార్మసీ, డిఫార్మసీ, ఎంఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయాలి

రాష్ట్ర కథానిలయం అధ్యక్షుడు అబ్బిగారిరాజేంద్రప్రసాద్



మాట్లాడుతున్న అబ్బిగారి రాజేంద్రప్రసాద్

రాజంపేట టౌన్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మూడునెలల కిందట ప్రకటించిన తెలుగు ప్రాధికార సంస్థను వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర కథానిలయం అధ్యక్షుడు అబ్బిగారి రాజేంద్రప్రసాద్ కోరారు. మంగళవారం రాజంపేటలో ఎస్‌టియూ, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర సెల్ కన్వీనర్ పిల్లి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అబ్బిగారి రాజేంద్ర మాట్లాడుతూ ప్రాథమిక విద్యను మాతృభాషలోనే అన్ని పాఠశాలలో నేర్పించాలని చేసిన సిఫార్సులను వెంటనే ఆమోదించాలని కోరారు. భాష నశిస్తే జాతి నశిస్తుందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని భాషాభివృద్ధికి పాటుపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిరి సాహిత్య, సంగీత, నృత్య అకాడమిలను, గ్రంథాలయ సంస్థ పాలక వర్గాలను వెంటనే నియమించా లన్నారు. కార్యక్రమంలో వివిద ఉపాధ్యాయ సంఘ నాయకులు జయచంద్రారెడ్డి, పొత్తపి వెంకటసుబ్బయ్య, ఆర్.వెంకటేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

పీడీ షామీర్ సేవలు అద్వితీయం



పీడీ షామీర్‌బాషా దంపతులను సన్మానిస్తున్న విప్ మేడా , మాజీ ఎమ్మెల్సీ బత్యాల

రాజంపేట : రాజంపేట ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించి మంగళవారం పదవీ విరమణ చేసిన సయ్యద్ షామీర్ సేవలు అద్వితీయ మని రాజంపేట ఎమ్మెల్యే, విప్ మేడా మల్లికార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్‌రాయులు అన్నారు. ఈ సందర్భంగా విప్ మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీర్చిదిద్దిన వ్యక్తిషామీర్ అని, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నాడన్నారు. ఈ సందర్భంగా షామీర్ దంపతులను శాలువా కప్పి మెమెంటోను అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐపీఈ భానుమూర్తిరాజు, మైనారిటీ నాయకులు గుల్జార్‌బాషా, టీడీపీ పట్టణాధ్యక్షుడు సంజీవరావు, మండలాధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, రైతు శవనం వెంకటసుబ్బానాయుడు, ఏజీపీ లక్ష్మీనారాయణ, మాజీ టీడీపీ మండలాధ్యక్షుడు బాపనయ్యనాయుడు, పట్టణ కార్యదర్శి మీసాల వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాతృభాష తల్లిలాంటిది

రాజంపేట రూరల్ : తెలుగు భాష తల్లిలాంటిదని రాజంపేట మండలంలోని హత్యరాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. భాగంగా జరిగాయి. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయుడు సుబ్బరాయుడు మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి తెలుగు ప్రజలందరూ పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, రాధ, లక్ష్మీరాజ్యం, శ్రీనివాసులు, సుజాత, శివ కుమారి, సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్ళపాక పాఠశాలలో..

రాజంపేట మండల పరిధిలోని తాళ్ళపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోగిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషాదినోత్సవం, భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా క్రీడాదినోత్సవాన్ని హెచ్ ఎం వణజాక్షి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని వాడుక భాషలోకి తీసుకొచ్చిన బహుబాషా వేత్త గిడుగు రామ్మూర్తి పంతులన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. పీఈటీ రాణీపద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో ..

రాజంపేట టౌన్ : రాజంపేటలో భువనగిరిపల్లె ఆర్చీ శ్రీచైతన్య స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలుగు భాషా సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లె వెంకటరమణ హాజరై మాట్లాడారు. ప్రిన్సిపాల్ కళ్యాణ్‌చక్రవర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీ చైతన్యలో మాట్లాడుతున్న గంగనపల్లె వెంకటరమణ

ఆంధ్రజ్యోతి
రాజంపేట
5
కడప । బుధవారం 30 ఆగస్టు 2017
రాజంపేట । సిద్దవటం । ఒంటిమిట్ట । నందలూరు । వీరబల్లి । టి.సుండుపల్లె

జై బోలో గణపతి మహరాజ్‌కీ బై..బై


రాజంపేటలోనిమజ్జనానికి బయలు దేరిన గణనాథుడు


అన్నదానంలో భోజనం వడ్డిస్తున్న అమర్‌నాథ్‌రెడ్డి


నిమజ్జనానికి బయలు దేరిన గణనాథులు

రాజంపేట టౌన్ : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను 5వ రోజైన మంగళవారం భక్తుల జయజయ ధ్వానాలతో జై బోలో గణపతి మహరాజ్‌కీ జై .. బై..బై అంటూ నినాదాలు చేసుకుంటూ స్థానిక చెరువులు, నదులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. నూనెవారిపల్లె, ములక్కాయపల్లె, అమ్మవారిశాల, సుద్దగుంతలు, ఉప్పరపల్లె, ఉస్మాX నగర్, ఊటుకూరు, బోయనపల్లె, సుమోస్టాండ్ ఇంకా పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు నిమజ్జనాకి బయలు దేరాయి. నిర్వాహకులు భక్తులు భారీబాణా సంచా పేలుస్తూ గణనాథులను నిమజ్జనానికి తీసుకెళ్ళారు. డప్పులు, కేరింతల నడుమ గణనాథుడు నిమజ్జనానికి బయలు దేరాడు. పట్టణంలో ఏ వీధిలో చూసినా, మండల పరిధిలోని పలు ఊర్లలో వినాయక నిమజ్జన సందడే నెలకొనిఉంది. కొన్ని ప్రదేశాల్లోని వినాయక ప్రతిమల వద్ద భారీ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా రాజంపేట బలిజపల్లె వద్ద వైసీపీ జిల్లా కన్వీనర్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు.

ఒంటిమిట్టలో..

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలో మంగళవారం గణేష్ నిమజ్జనం వైభవంగా జరిగింది. వివేకానందనగర్, చల్లావీధి, దళితవాడలలో కొలువుదీరి 5రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడిని మంగళవారం ప్రత్యేక అలంకరణలు చేసి బాజా భజంత్రీల మధ్య యువకులు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహల మధ్య పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి సిద్దవటం పెన్నానదిలో ప్రశాంతంగా నిమజ్జనం చేశారు.

సిద్దవటంలో..

సిద్దవటం : మండలంలోని వినాయక విగ్రహాలు 5రోజులు ఘనంగా పూజలు నిర్వహించి మంగళవారం స్థానిక పెన్నానదిలో నిమజ్జనం చేశారు. మండలంలోని నేకనాపురం, మాధవరం, సిద్దవటం, మరి కొన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి పెన్నానది హైలెవల్ కాజ్వే నుంచి నిమజ్జనం చేశారు. కడప, అట్లూరు, ఒంటిమిట్ట మండలాల్లోని విగ్రహాలను పెన్నానదిలో నిమజ్జనం చేశారు. పెన్నానది వద్ద ముందు జాగ్రత్త చర్యగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దవటం ఎస్ఐ అరుణ్‌రెడ్డి బందోబస్తు ఏర్పాటు చేసి కట్టుదిట్టంగా నిమజ్జన కార్యక్రమాలు చేశారు. నిమజ్జనానికి భక్తులు మధ్యాహ్నం నుంచే వాహనాలు పెన్నానది వద్ద బారులు తీశారు. మండలంలో దాదాపు 90శాతం విగ్రహాలు 5రోజుల నిమజ్జనం చేశారని ఎస్ఐ అరుణ్‌రెడ్డి తెలిపారు. మండలంలో విగ్రహాల వద్ద ప్రతి చోట భారీగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.


ఒంటిమిట్టలో నిమజ్జనానికి వెళుతున్న గణనాథుడు


సిద్దవటంలో వినాయక విగ్రహాల గ్రామోత్సవం

ఎర్రబల్లి ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి ఆచూకీ లభ్యం

రాజంపేట టౌన్ : రాజంపేట మండల పరిధిలోని ఎర్రబల్లి ఎంవీఐ కార్యాలయం ఎదుట జూలై 31వ తేదీన టాటా మ్యాజిక్-లారీ ఢీకొన్న ఘటనలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. దీనిపై అదే రోజు మన్నూరు పోలీస్‌స్టేషX లో కేసు నమోదు చేశారు. అయితే మృతి చెందిన గుర్తు తెలియనివ్యక్తి ఆచూకీ లభ్యమైందని మన్నూరు పోలీసులు తెలిపారు. ఇతను అట్లూరు మండలం రెడ్డిపల్లెకు చెందిన కేశయ్య అని, ఇతని భార్య అక్కమ్మ, వారికి ఒక కుమారుడు ఉన్నారన్నారు. అయితే జూలై 31వ తేదీన అట్లూరు నుంచి నాయుడువారిపల్లెలో ఉన్న తన చెల్లెలు ఇంటికి వెళుతుండగా ఎర్రబల్లి వద్ద ప్రమాదం జరగడంతో మృతి చెందాడని తెలిపారు. భార్య అక్కమ్మ తన భర్త ఇంటికి రాకపోవడంతో అట్లూరులో పోలీసులకు ఫిర్యాదు చేసిందని, దీంతో అట్లూరు ఎస్ఐ మృతి చెందిన కేశయ్య ఫొటోను చూపించగా ఇది తన భర్తేనని గుర్తించిందని పోలీసులు తెలిపారు.

అరటి పిలకల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి


సిద్దావాండ్లపల్లెలో అరటిపిలకల ఎంపిక వివరిస్తున్న వ్యవసాయాధికారి

పుల్లంపేట : అరటి పిలకల ఎంపికలో జాగ్రత్తలు పాటిస్తే వైరస్‌ను దూరం చేసి నాణ్యమైన దిగుబడిని పొందవచ్చని వ్యవసాయాధికారి కృష్ణచైతన్య పేర్కొన్నారు. మండల పరిధిలోని సిద్దావాండ్లపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ నర్సరీలలో పిలకలుతెచ్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అలాగే ఎరువుల యాజమాన్య పద్ధతులు తప్పక పాటించాలన్నారు. పై పాటిగా ఎరువులు వేయడం వల్ల అరటి చెట్టుకు బలం ఏర్పడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో రోజా పాల్గొన్నారు.

నకిలీ హాల్‌టికెట్ల జారీపై చర్య తీసుకోవాలి

రాజంపేట టౌన్ : రైల్వేకోడూరులోని వశిష్ట దూర విద్యాకేంద్రం నడుపుతూ 50 మంది విద్యార్థులకు నకిలీ హాల్‌టికెట్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రాజంపేట డిగ్రీ కాలేజీలో జరుగుతున్న దూర విద్య పరీక్షలకు లోపలికి అనుమతించలేదని విద్యార్థులు కాలేజీ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేశారు. అనంతరం నాయకులు, విద్యార్థులతో కలిసి కళాశాల అధ్యాపకులతో, ప్రిన్సిపాల్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్, శివరామ కృష్ణదేవర, సికిందర్, విద్యార్థులు పాల్గొన్నారు.


పరీక్ష సెంటర్ ఎదుట నకిలీ హాల్‌టికెట్‌ను చూపిస్తున్న విద్యార్థులు

సెప్టెంబర్ 30 తరువాత విద్యుతX సమ్మె


డీఈకి వినతిపత్రం ఇస్తున్న విద్యుత్ కార్మికులు

రాజంపేట టౌన్ : సెప్టెంబర్ 30వ తరువాత విద్యుతX కార్మికులు సమ్మె బాట పడుతున్నారని కార్మిక సంఘాలనాయకులు అన్నారు. మంగళవారం విద్యుతX కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన అన్ని కార్మిక సంఘాలు సమావేశమై ఆ మేరకు ఎలక్ట్రికల్ డీఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియX ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. సీఐటీయూ రవికుమార్, యూఈఈయూ నుంచి ఇ శ్రీహరి, టీఎX టీయూసీ సుబ్రమణ్యం, బీసీ అసోసియేషX నుంచి హరిశంకర్‌బాబు, ఎస్సీ అసోసియేషX సుధాకర్, యూఈసీడబ్ల్యూయూ కార్యదర్శి బాలకృష్ణ, అధ్యక్షులు సుధాకర్, సురేంద్ర, చంద్రారెడ్డి, రాజ, శంకర్, శ్రీకాంతX , వాసు తదితరులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులందరిని క్రమబద్ధీకరించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమంగా తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. అనంతరం ఏడీఈ, ఏఏవో, ఏఈలకు నోటీసులు ఇచ్చారు.

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :వివేకం
సుదర్శన్ :నేనే రాజు నేనే మంత్రి
పీవై : ఫిదా
బీఎస్: ఆనందోబ్రహ్మ
ఎన్ఎస్ఆర్: జయజానకి నాయక

కబళిస్తున్న ప్లాస్టిక్ భూతం

కడప, ఎర్రముక్కపల్లె : ప్లాస్టిక్ వాడితే భవిష్యత్X వుండదు అంటూ పర్యావరణ వేత్తలు, శాస్త్రవేత్తలు ఎన్నో విషయాలను విశదీకరించి హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు మురుగు కాలువల ప్రవాహానికి అవుట్‌లెట్లకు అడ్డం పడ్డం వల్ల వరదలు వచ్చే ప్రమాదం వుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినా ప్రజల్లో మార్పు రావడం లేదు. పర్యావరణం ఏమైపోతే నాకేమీ, వానొస్తే.. రాకుంటే నాకేంటి అన్న నిర్లక్ష్యధోరణిలో ప్లాస్టిక్ కవర్లను ప్రజలు వినియోగిస్తున్నారు. అవసరం తీరాక కాలువల్లో, చెత్త కుప్పల్లోకి విసిరి పారేస్తున్నారు. ఇవి మురుగు ప్రవాహానికి ప్రతిబంధకాలుగా మారి దుర్గంధాన్ని.... వాటి వెంట రోగాలను ప్రజలకు పంచుతున్నాయి.



చట్టాన్ని పట్టించుకోరు : కనీసం 50 మైక్రానX ల మందం కలిగిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను మాత్రమే వినియోగించాలి. ఇది చట్టం చెబుతుంది. అయినా ఈ మైక్రాన్ల మందం తగ్గించి తయారు చేసిన ప్లాస్టిక్ కవర్లు మార్కెట్‌లో విక్రయాలు జరుగుతున్నాయి. ప్రజలు వీటిని అధికంగా వినియోగిస్తున్నారు. పట్టణం, పల్లె అని తేడా లేకుండా రోజువారీ వచ్చే చెత్తలో కనీసం రెండున్నర శాతం ప్లాస్టిక్ వ్యర్థాలు వుంటున్నాయంటే పరిస్థితి తీవ్రతను అంచనా వేయొచ్చు. ఉదాహరణకు కడప నగరపాలక సంస్థ పరిధిలో రోజుకు 160 టన్నుల చెత్త వస్తుండగా ఈ చెత్తలో ఐదు టన్నుల పైగా ప్లాస్టిక్ వ్యర్థాలు వుంటున్నాయి. ఇవికాకుండా ముగురు కాల్వల్లో ప్రవాహానికి అడ్డంకిగా ప్లాస్టిక్ వ్యర్థాలు వుండడంతో కొద్దిపాటి వర్షానికి రోడ్లపై నీరు నిలబడి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తోంది.

చట్టం : ప్లాస్టిక్ కవర్ల నిరోధానికి సంబంధించి 2011లో రూపొందించిన ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ హ్యాండ్లింగ్ యాక్టులో చాలా విషయాలను పొందుపరిచారు. నిబంధలను పట్టించుకోకుండా నిషేధిత కవర్లను ఎవరైనా విక్రయిస్తే రూ.25 వేలు నుంచి 50 వేల వరకు జరిమానా విధించవచ్చు. కొన్ని సందర్భాల్లో విక్రయదారుల లైసెనX్స రద్దు చేయవచ్చు. కవర్లు కొనుగోలు చేసే వారికి కూడా రూ.5 నుంచి 25 వేల వరకు జరిమానా విధించవచ్చు. ప్లాస్టిక్ కవర్ల కారణంగా 2005లో ముంబైలో.. ఆ తరువాత బంగ్లాదేశX లో వరదలు వచ్చిన సందర్భాలు తెలిసిందే. మురుగునీటి ప్రవాహాలకు ప్లాస్టిక్ అడ్డం పడడంతో ఇంతటి ఉపద్రవం వచ్చిందని అప్పట్లో విశ్లేషకులు పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాక జిల్లాలో ప్లాస్టిక్ నిరోధించాలని అప్పటి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కడప కార్పొరేషనX పరిధిలో మేయర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి కొంత సరుకును కూడా సీజ్ చేశారు. తరువాత ఏమైందో తెలియదు కానీ పాలకవర్గం, అధికారులు సైలెంట్‌గా వుండిపోవడం వంటి కారణాలతో వీటి వినియోగం అడ్డుఅదుపు లేకుండా పోతుంది. కొద్దినెలల క్రితం ప్రొద్దుటూరులో అనూహ్యంగా పశువులు మృతి చెందాయి. ఈ పశువులకు పోస్టుమార్టం నిర్వహించిన వైద్యులు ఆయా పశువుల పొట్టలో గుట్టలకొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలను చూసి విస్తుపోయారు.

ప్లాస్టిక్ ఎందుకు అనర్థం : ప్లాస్టిక్ భూమిలో శిథిలమవడానికి కనీసం వెయ్యి సంవత్సరాలు పడుతుంది. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో వుండిపోవడం వల్ల వర్షం నీరు భూమిలోకి ఇంకకుండా అడ్డుపడతాయి. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలను మండించడం వల్ల వెలువడే వాయువు పీల్చడంతో ప్రజలు కేన్సర్ బారిన పడే అవకాశముంది. మనుషులకే కాకుండా పశువులు ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం ద్వారా వాటి ప్రాణాలు పోయే ప్రమాదం వుంది.

త్వరలో ప్లాస్టిక్ నియంత్రణపై చర్యలు



ప్లాస్టిక్ వాడకం ద్వారా అనేక అనర్థాలు వున్నాయి. పర్యావరణంలో మార్పులకు ప్లాస్టిక్ ప్రధాన కారణమని చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధంపై కొన్ని నిబంధనలతో కూడిన చట్టాన్ని ప్రవేశపెట్టింది. త్వరలో కార్పొరేషనX పరిధిలో ప్లాస్టిక్‌ను నియంత్రిస్తాం.

- చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, కార్పొరేషన్ కమిషనర్

ఊరికి గుర్తుండేలా... అభివృద్ధి చేస్తా



అంగన్వాడీ కేంద్రంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్



పాఠశాలకు వెళుతున్నారా లేదా అని పిల్లలను అడుగుతున్న కలెక్టర్

లక్కిరెడ్డిపల్లె: ఏదైనా ఒక గ్రామానికి వెళితే.. ప్రాణం ఉన్నంతవరకు ఆ ఊరికి గుర్తుండేలా అభివృద్ధి చేస్తానని జిల్లా కలెక్టర్ బాబురావు పేర్కొన్నారు. పల్లెనిద్రలో భాగంగా మంగళవారం రాత్రి లక్కిరెడ్డిపల్లె మండలం పాలెం గొల్లపల్లె పంచాయతీ గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలో చిన్నపిల్లలతో మాట్లాడుతూ పాఠశాలకు వెళుతున్నారా? ఎంత వరకు చదువుకున్నారు? అని ప్రశ్నించారు. అనంతరం ఆయన అధికారులపై ఆరాతీశారు. ఏఎన్ఎం, అంగన్వాడీ, రెవెన్యూ సిబ్బంది, హార్టికల్చర్, హౌసింగ్, పంచాయతీ సెక్రటరీ, ఏపీవో, ఏపీయంలు అధికారులెవ్వరూ అందుబాటులోకి రాలేదు. సాయంత్రం 6 గంటలకు గ్రామానికి కలెక్టర్ చేరుకోగా, పట్టణాల్లో ఉన్న కొంతమంది అధికారులు రాత్రి 8 గంటలకు మాత్రమే చేరుకున్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గ్రామసభ నిర్వహించి ఆ గ్రామ సమస్యల గురించి ఆరా తీశారు. గ్రామంలో మూడు చెరువులు ఉన్నాయని, ఈ మూడు చెరువులను పూర్తి చేస్తే 200 ఎకరాలు సాగులోకి వస్తుందని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. చిన్నేరపుకుంట, నాయునిచెరువు, కాడపకుంట పనులు పూర్తి చేస్తే సాగునీరు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. అంతేగాకుండా గతంలో గ్రామానికి గతంలో బస్సు సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం ఉన్న బస్సును తొలగించారని, దీంతో రవాణా పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు అన్నారు. పశువుల ఆసుపత్రి వైద్యులు అందుబాటులో ఉండరని, ఇక్కడ ఎక్కువ జీవాలే జీవనాధారంగా బతుకుతున్నామని, రోగాలు వస్తే జీవాలను చంపుకుంటున్నామని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో రోడ్లు, తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని, వర్షం వస్తే నీరు ఎర్రగా ఉంటుందని, దీని వల్ల రోగాలు వస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వీధి దీపాలు, మరుగుదొడ్లు, పక్కా గృహాలు, చంద్రన్న బీమా పథకాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. చాలా మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్నారని వారికి అందుబాటులో మంచి ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. అనంతరం అన్ని శాఖల అధికారుల పనితీరుపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అధికారులు తమ దృష్టికి తేలేదని, ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయం సహాయక సంఘాల గ్రూపులు సకాలంలో తీసుకున్న రుణాలు చెల్లించి కొత్త రుణాలు తీసుకోవాలన్నారు.

గ్రామానికి బస్‌షెల్టర్ ఏర్పాటు

కోనంపేట నుంచి పాలెం ఎగువపల్లె 15 కిలో మీటర్లు ఉంటుందని, బురుజుపల్లె వద్ద బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ గ్రామస్తులకు తెలిపారు. ఉపాధి ద్వారా పెండింగ్‌లో ఉన్న వాగులు, వంకలు, నీటి నిల్వ కుంటలు, ఫారంపాండు పనులు పూర్తి చేస్తాం. వారం లోపు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. కలెక్టర్‌తో డీపీఆర్‌వో రఫీ, తహసీల్దార్ దేవలానాయక్, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

భూ అక్రమాలపై కలెక్టర్ కొరడా

కడప, ఆంధ్రజ్యోతి : జిల్లాలోని పలు మండలాల్లో భూ వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. భూములను ఎవరి పేరుతో బడితే వారి పేరుతో ఆనX లైనX చేయడం, ప్రభుత్వ భూములను నిబంధనలు పక్కనపెట్టి ఆనX లైనX చేయడం లాంటి వాటిపై దృష్టి సారించిన కలెక్టర్ బాబూరావు నాయుడు అట్లూరు, తొండూరు తహసీల్దార్లపై చర్యలు చేపట్టారు. అట్లూరు తహసీల్దార్‌గా వున్న టి.ఈశ్వరయ్యపై పలు ఆరోపణలు వస్తున్నాయి. పీవోటీ భూములను ఆనX లైనX చేశారు. దీనిపై విచారణ జరిపించిన కలెక్టర్ ఆరోపణలు రుజువుకావడంతో ఆయన్ను సస్పెండ్ చేశారు. అలాగే తొండూరు మండల తహసీల్దార్‌గా వుంటున్న కనక దుర్గయ్య గతంలో ఒంటిమిట్ట తహసీల్దార్‌గా పనిచేస్తున్నప్పుడు 14 ఎకరాల ప్రభుత్వ భూమిని అసైనX మెంట్ కమిటీ ఆమోదం లేకుండా ఇతరుల పేరుతో ఆనX లైనX చేశారు. ఈ రకంగా భూములను బదలాయించడంపై ఆయన్ను సస్పెండ్ చేశారు. దీనిపై మరింతలోతుగా విచారణ చేపట్టే అవకాశాలు వున్నాయి. మైలవరం మండలం డిప్యూటీ తహసీల్దార్ కె.వెంకట సాయినాథ్ గతంలో మైలవరం మండలానికి పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో సోలార్ ప్రాజెక్టుకు భూములను ఆనX లైనX చేయడంలో అవకతవకలకు పాల్పడ్డారని అలాగే గురజాల గ్రామరెవెన్యూ అధికారిగా పనిచేసిన మునిశేఖర్ కూడా అప్పట్లో అక్కడ పని చేస్తూ ఆనX లైనX అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై సీసీఏ రూల్స్ ప్రకారం ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్‌ను కలెక్టర్ వారికి జారీ చేశారు. జిల్లాలో మరికొన్ని మండలాల్లో భూఅక్రమాలపై విచారణ జరుగుతోంది. ఈ విచారణ పూర్తయితే వీటిపై కూడా చర్యలు చేపట్టనున్నారు.

నిమజ్జనానికి భారీ బందోబస్తు

కడప, క్రైం : వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా కడప డీఎస్పీ మాసుమ్ బాష ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. బచ్చుంపల్లె చెరువు, ఫాతిమా మెడికల్ కాలేజీ వద్ద పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. పెద్ద పెద్ద విగ్రహాలను క్రేనX ల ద్వారా నీళ్లలో వేశారు.

దేశం గర్వించదగ్గ క్రీడాకారుడు మేజర్ ధ్యానX చంద్

కడప, స్పోర్ట్స్ : భారత దేశంతో పాటు ఇతర దేశాల వారు గర్వించదగ్గ క్రీడాకారుడు మేజర్ ధ్యానX చంద్ అని ఒలింపిక్ అడహక్ కమిటీ జిల్లా చైర్మనX తోటకృష్ణ అన్నారు. మంగళవారం నగరంలోని డిఫైవడ్ హాస్టల్‌లో అనాథ పిల్లల మధ్య జాతీయ క్రీడా దినోత్సవాన్ని జిల్లా ఒలింపిక్ అడహక్ కమిటీ జరిపింది. ఈ సందర్భంగా తోటక్రిష్ణ మాట్లాడుతూ ఇలాంటి పిల్లల మధ్య అలాంటి గొప్ప వ్యక్తి జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. కార్యక్రమంలో శివరామకృష్ణమూర్తి, వెంకటేష్, దామోదర్, రాజశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కేట్ చేస్తున్న తోటక్రిష్ణ, తదితరులు

మినీ లోకం



ఇకనైనా పాఠాలు నేర్చుకోండి!!

పందుల పెంపకందార్ల జీవితాల్లో మార్పు తీసుకొస్తాం

● మీ డేటా నా చేతుల్లో ఉంది.. మీకు మంచి జరిగేలా చేస్తా.. ● సమగ్ర ప్రణాళికను రూపొందిస్తాం
● సమస్యలు విన్నాం.. పరిష్కారానికి కృషి చేస్తాం ● జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు వెల్లడి



సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు, పాల్గొన్న పందుల పెంపకందార్ల కుటుంబాలు, అధికారులు

కడప, కోటిరెడ్డిసర్కిల్ : కాలం మారింది.. వాతావరణంలో కూడ మార్పులు వస్తున్నాయి.. సాంకేతిక యుగంలో ఉన్నాం.. ప్రస్తుత పరిస్థితిని అనుసరించి మనం కూడ మారాలంటూ కలెక్టర్ బాబూరావునాయుడు ఉద్భోదించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సభాభవనంలో ఏపీ పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొత్త బాట అనే కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పందుల పెంపక కుటుంబాల ఉపాధి మార్పు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పందుల పెంపకందార్ల జీవితాల్లో మార్పును తీసుకొస్తామన్నారు. వారు ఏ విధంగానూ నష్టపోకుండా మంచి జరిగేలా చేస్తామన్నారు.

పందుల పెంపకం నుంచి ఇతర ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా ఏ రకంగా, ఎలా చేస్తే బాగుందనే అంశంపై స్పష్టమైన ఆలోచనతో ఒక సమగ్ర ప్రణాళిక ను రూపొందిస్తామన్నారు. చదువుకుని అర్హతలు కలిగిన మేరకు స్థాయికి అనుగుణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు లేవని, రుణ సౌకర్యాలు కల్పించలేదనే సమస్యలతో పాటు అది నుంచి వస్తున్న పందుల పెంపకానికి ఆయా ఊర్లకు దూరంగా భూమి కేటాయించాలనే వంటి సమస్యలు తెలుసుకున్నట్లు చెప్పారు. అయితే వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. పందుల పెంపకం జీవనోపాధికి అవసరమైన ఊరికి బయట 5 ఎకరాల విస్తీర్ణంలో షెడ్డు ఏర్పాటు, నీటి వసతికి సంబంధించి బోరు వేయించడం, ఏకలవ్య విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

సమస్యలను గుర్తించడానికి డివిజన్ వారీగా కమిటీలను వేస్తామన్నారు. కలెక్టర్ పందుల పెంపక కుటుంబాలు, సంఘ నాయకులు కొందరిని వేదికపై నుంచి మాట్లాడించి వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉపాధి మార్పుకు సంబంధించి ప్రత్యామ్నాయ మార్గాలను తెలుసుకున్నారు. జిల్లాకు చెందిన సంఘ నేత రామయ్య మాట్లాడుతూ పందుల పెంకకానికి పట్టణాల్లో ఆంక్షలు ఉన్న దృష్ట్యా ఇతర వృత్తుల్లో జీవించడానికి అవసరమైన రుణాలను మంజూరు చేయించాలన్నారు. మేకలు, గొర్రెలు వంటి పెంపకానికి అవసరమైన రుణ సాయం అందించాలన్నారు. తన పాట ద్వారా పందుల పెంపక కుటుంబాల జీవనగాధను వివరించారు. ఎర్రగుంట్లకు చెందిన రమాదేవి మాట్లాడుతూ తాను డిగ్రీవరకు చదువుకున్నట్లు తెలిపారు. అయితే రుణాల మంజూరులో అసలైన తమకు రాకుండా ఇతరులు అడ్డదారుల్లో వాటిని సొంతం చేసుకుంటున్నారని వేదిక దృష్టికి తెచ్చింది. చదువుకున్న వారికి ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు. ఈ సదస్సులో కడప నగర పాలక సంస్థ కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డి, ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ శేషన్న, గృహ నిర్మాణ సంస్థ పీడీ ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జేడీ జయకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీలక్ష్మి, నాబార్డు ఏజీఎం శ్రీనివాస్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయాచారి, వివిధ ప్రాంతాల మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

మా తల్లిదండ్రుల్లో మార్పు తీసుకొస్తాం..



పందులు పెంపకంతోనే మా తల్లిదండ్రులు చదివించారు. డిగ్రీవరకు చదివాను. ఆ తరువాత పెళ్లి చేశారు. ఇలా నామాదిరిగా చదువుకుని ఉద్యోగం రాక ఇబ్బందులు పడుతున్న వారు మాకులంలో చాల వరకు ఉన్నారు. అయితే మార్పు రావలంటున్నారు. దీనికి మేము సమ్మతమే కానీ ఆ చదువుకు సరిపడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తే బాగుంటుంది. దీని ద్వారా తల్లిదండ్రుల్లో మార్పును తీసుకొస్తాం. తొలిసారిగి కలెక్టర్‌గారు ఇలా మమ్మల్ని అందరిని ఒకచోటికి పిలిపించి సమస్యలు తెలుసుకున్న ఏకైక కలెక్టర్ బాబూరావునాయుడుకు చేతులు జోడించి నమస్కరిస్తున్నా.

\- జ్యోతి, రాజంపేట.

నవరత్నాల పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి : ఎంపీ



బహిరంగసభలో ప్రసంగిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి, హాజరైన వైసీపీ నాయకులు, కార్యకర్తలు

బద్వేలు : వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉందని ఎంపీ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బద్వేలులోని ఎరుకలభావి సమీపంలోగల మైధానంలో నవరత్నాల బహిరంగసభ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి, వైసీపీ జిల్లా కన్వీనర్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, బద్వేలు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ జి. వెంకటసుబ్బయ్యలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, మూడేండ్ల చంద్రబాబునాయుడు పాలనలో ప్రజలు ఎవరూ సంతోషంగా లేరని, ఏ ఒక్క సామాజిక వర్గానికి న్యాయం జరగలేదని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా అనేక హామీలను ఇచ్చి అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ ఒక్క హామీని నెరవేర్చిన పాపాన పోలేదన్నారు. రైతులకు సంబంధించిన రుణాలు మాఫీ చేస్తానని రైతులకు మోసపూరిత మాటలు చెప్పి, వారి ఓట్లతో గద్దెనెక్కి రైతులకు టోపిపెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. అదే విధంగా డ్వాక్రా మహిళలను కూడా మోసం చేశారని, ఈ విధంగా ముఖ్యమంత్రి అన్ని విధాలా మోసాలతో, అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టడం జరిగిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్దంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం మాజీ మంత్రి వివేకానందరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిలు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి, వారికి అవగాహన కల్పించాలని, ఈ పథకాల వలన ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందన్నారు. నంద్యాల ఉపఎన్నికల్లో అధికార, ధనబలంతో గెలవడం జరిగింది తప్ప, ప్రజాభిమానంతో టీడీపీ గెలవలేదని వారు పేర్కొన్నారు. బద్వేలు ప్రాంత రైతాంగానికి కుందూ నది నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టేందుకు జగన్ దృష్టికి తీసుకువెళతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.కోడూరు జడ్పీటీసీ రామక్రిష్ణారెడ్డి, పోరుమామిళ్ల ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగార్జునరెడ్డి, కలసపాడు సింగిల్‌విండో అధ్యక్షుడు అంకన గురివిరెడ్డి, బి.కోడూరు సింగిల్‌విండో అధ్యక్షుడు ఓ. ప్రభాకర్‌రెడ్డి, కరెంట్ రమణారెడ్డి, వైసీపీ నాయకులు సుందర రామిరెడ్డి, గురుమోహన్ , ఎద్దారెడ్డి, భూపాల్‌రెడ్డి, బిజ్జం రమణ, సురేంద్ర, శ్రీనియాదవ్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

విశ్వాసంతో మరియతల్లిని పూజించండి

ఆరోగ్యమాత మహోత్సవాల ప్రారంభోత్సవంలో విజయవాడ పీఠాధిపతి




ప్రార్థనల ప్రారంభోత్సవంలో విశ్వాసులు, సిలువతో ప్రార్థనల్లో పాల్గొన్న ఆరోగ్యమాత సభ సిస్టర్స్

కడప, మారుతీనగర్ : విశ్వాసంతో మరియతల్లిని పూజించడం ద్వారా జీవితంలో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని విజయవాడ పీఠాధిపతి తెలగతోటి జోషఫ్ రాజారావు విశ్వాసులకు సూచించారు. ఆరోగ్యమాత మహోత్సవాలను పురస్కరించుకొని నగర రైల్వేస్టేషనX రోడ్డులో ఉన్న కడప వేళాంగణి ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో ఈ నెల 29 నుంచి సెప్టెంబరు 7, 8 తేదీల వరకు తొమ్మిది రోజుల పాటు ప్రార్థనలు జరగనున్నాయి. ఈ మేరకు మంగళవారం పుణ్యక్షేత్రంలో ప్రార్థనల ప్రారంభోత్సవ పతాకావిష్కరణకు ముఖ్య అతిథిగా జోషఫ్ రాజారావు హాజరై ప్రారంభించి మాట్లాడారు. తదుపరి సమిష్టి బలిపూజలో సహాయ అర్చకులుగా కడప మేత్రాసన వికార్ జనరల్ మెన్సిగ్నోర్ ఈరి యార్దు మరియన్న, కడప మేత్రాసన చాన్సలర్ ఫాదర్ సగినా పాతప్రకాష్, ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ కన్నా జయన్న వ్యవహరించారు. కార్యక్రమంలో సెయింట్ మేరీస్ కేథడ్రల్ మరియాపురం ఫారం సగిలిప్రకాష్, ఎంపీఎస్ఎస్ఎస్ డైరెక్టర్ ఎల్. ఆరోగ్యరాజ్, డి.శ్యాంసనX, ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం సహాయ గురువులు ఫాదర్ రాజన్న, డీకనX ప్రభుకుమార్‌తో పాటు అధిక సంఖ్యలో గురువులు, ఉపదేశకులు, తిరుణాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు స్వాగతం

- 1 నుంచి క్రీడా పాఠశాలకు నూతన క్రీడాకారులు
- జిల్లా నుంచి ఆరుగురికి చోటు

కడప, స్పోర్ట్స్ : రాష్ట్రంలోని ఏకైక క్రీడా పాఠశాల కడప నగరంలోని వైఎస్ఆర్ క్రీడా పాఠశాలకు సెప్టెంబరు 1వ తేదీ నుంచి 4వ తరగతి విద్యార్థులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 20 మంది బాలికలు, 20 మంది బాలురు చేరనున్నారు. జూనX మాసంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రీడాపాఠశాల ఎంపికల్లో చక్కని ప్రతిభ కనబరచిన వారు ఎంపికయ్యారు. మన జిల్లా నుంచి ఆరుగురు ఎంపికయ్యారు. ఇందులో ఇద్దరు ఆడపిల్లలు, నలుగురు మగపిల్లలు ఎంపిక కావడం గమనార్హం. జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులను ఆంధ్రజ్యోతి పలకరించగా..



హాకీ కోచX కావాలనేదే ధ్యేయం

నాకు హాకీ అంటే చాలా ఇష్టం. అందుకే అందులో రాణించడానికి చక్కటి వేదిక క్రీడా పాఠశాల. కావున హాకీ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో రాణించి హాకీలో మంచి కోచX గా రాణిస్తాను.

- టి.పావని (సీకే దిన్నె)
బాలికల్లో రాష్ట్ర స్థాయి మొదటిర్యాంకు



స్విమ్మింగ్ అంటే చాలా మక్కువ

అన్ని క్రీడల కంటే స్విమ్మింగ్ క్రీడ అంటే నాకు చాలా మక్కువ. ఇందులో రాణించడానికి క్రీడా పాఠశాలలోని స్విమ్మింగ్ కోచX లు ఉన్నారు. అందుకే క్రీడా పాఠశాలకు ఎంపిక కావాలనే పట్టుదలతో సాధన చేసి పాఠశాలకు ఎంపికయ్యాను.

- గాయత్రి (సీకే దిన్నె) బాలికల రాష్ట్ర స్థాయి రెండో ర్యాంకు




క్రీడా కోటాలో పోలీసు ఉన్నతాధికారి కావాలి

పోలీసు అధికారి కావాలంటే ఫిట్‌నెస్ ఉండాలి. ఫిట్‌నెస్‌గా ఉండాలంటే క్రీడల్లో రాణించాలి. ఇందులో క్రీడాకారులు మరింత ఫిట్‌గా ఉండి పోలీసుకు సులువుగా ఎంపికవుతారు. అందువల్లే కోచX వద్ద శిక్షణ తీసుకొని సాధన చేసి క్రీడా పాఠశాలకు ఎంపికయ్యాను.

- ఎస్.మాధవ్ (సీకే దిన్నె),
బాలుర విభాగం రాష్ట్రస్థాయి ఏడో ర్యాంకు





క్రీడా పాఠశాలలోని స్విమ్మింగ్‌పూల్



చదువులో, క్రీడల్లో రాణించాలి

చదువుతో పాటు క్రీడల్లో రాణించడానికి క్రీడా పాఠశాల చక్కని వేదిక. అందుకే క్రీడా పాఠశాల ఎంపికల్లో చక్కని ప్రతిభ కనబరచి ఎంపికయ్యాను. రాబోయే రోజుల్లో మంచి క్రీడాకారుడిగా రాణిస్తాను.

- ఎస్ఎం మహ్మద్ (లింగాల),
బాలుర రాష్ట్రస్థాయిలో ఐదో ర్యాంకు



క్రీడల వల్ల గుర్తింపు లభిస్తుంది

క్రీడల వల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుంది. అందుకు చక్కని వేదిక క్రీడా పాఠశాల ఒక్కటే మార్గం. కోచX ల సూచనల మేరకు రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు కోచX లకు మంచి పేరు తీసుకువస్తా.

- వై.శశాంక్ (కడప),
బాలుర రాష్ట్ర స్థాయిలో 14వ ర్యాంకు



చాలా సంతోషంగా వుంది

క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది. బాలుర విభాగంలో 20 మంది ఎంపిక కావాల్సి ఉండగా చివరగా 20 నెంబరులో ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. క్రమశిక్షణతో మెలిగి చక్కని ప్రతిభతో రాణిస్తాను.

- బి.సుదర్శన్ (దువ్వూరు)
బాలుర విభాగంలో 20వ ర్యాంకు

క్షీరధారల పాల గిరులు





నింగి నుంచి నేలను ముద్దాడటానికి దూకుతున్నట్లుండే జలపాతాన్ని చూస్తుంటే మనసు మైమరిచిపోతుంది, ఒళ్లు పులకరిస్తుంది. వయ్యారాల అలలతో పాల నురగలతో జాలువారుతున్న ఈ జలపాతం తిలకిస్తుంటే ఒక్కసారి తడిసి ముద్దవాలని మనసు ఉరకలు వేస్తుంది. వయసు తుళ్లింతలు కొడుతుంది. ఇటీవల కురిసిన వర్షాలకు కడప నగరం రిమ్స్ సమీపంలోని పాలకొండల నుంచి పాలు కుమ్మరించినట్టు చూపరులను కట్టిపడేస్తున్న దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. ఫొటోలు : మౌలాన, కడప

కరువు ప్రాంత రైతుల కల్పతరువు

గెర్కిన్స్ (హైబ్రీడ్ కీరదోస)

పోరుమామిళ్ల : వరుస కరువులతో అల్లాడుతున్న రైతాంగానికి గెర్కినXస హైబ్రీడ్ కీరదోస కల్పతరువుగా మారింది. గతంలో 14 ఏళ్ల క్రితం ఈ పంటను దుగ్గిరెడ్డి అనే వ్యక్తి పరిచయం చేసినా గిరాకీ లేకపోవడంతో రైతులు ఆ పంటను వేసేందుకు ఆసక్తి చూపలేదు. విదేశాలకు ఎక్కువగా ఎగుమతి అయ్యే ఈ పంటను ఎక్కువగా తమిళనాడు, కర్నాటక ప్రాంతాల్లో సాగు చేస్తారు. గత ఏడాది నుంచి పోరుమామిళ్ల వ్యవసాయ డివిజనX లో కూడా ఈ పంటపై రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. దిగుబడి ఎక్కువగా ఉండటంతో రైతులు ఈ రకం పంటను వేసేందుకు సిద్ధమయ్యారు. విత్తనాలు, ఎరువులు కంపెనీకి చెందిన వారే ముందుగా పెట్టుబడులు పెట్టడంతో రైతులు సేద్యాలు, కూలీలకు ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.





గెర్కినXస కాయలు చూపుతున్న రైతు



గెర్కినXస కాయలు

నీరు తక్కువగా ఉన్నా, ఈ పంటకు కాయలు ఎక్కువ దిగుబడి రావడంతో గెర్కినXస పంటలు వేసే రైతులు కూడా ఎక్కువయ్యారు. గతంలో ఒక కంపెనీకి చెందిన వారు మాత్రమే ఈ ప్రాంతంలో రైతుల ద్వారా ఈ పంటలు పండించి కాయలను వారే కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం 5 కంపెనీలకు చెందిన వారు ఈ గెర్కినXస పంటపై రైతులను ప్రోత్సహించి విత్తనాలు, ఎరువులు సప్లయ్ చేస్తున్నారు. దాదాపు 90 రోజులకల్లా కాయలు తయారవుతున్నాయి. గతంలో దుక్కులు దున్ని 4 అడుగుల దూరంలో ఈ పంటను వేసేవారు. ప్రస్తుతం కాయలు దెబ్బతినకుండా ఉండటానికి తీగ రకం పంటను సాగు చేస్తున్నారు. ఎకరాకు 6 నుంచి 12 టన్నుల మధ్యలో దిగుబడులు వస్తాయని కంపెనీకి చెందిన వారు చెబుతున్నారు. ప్రస్తుతం మండలంలో రాజాసాహెబ్‌పేట, తిమ్మారెడ్డిపల్లె, గుర్రప్పగారిపల్లె, పోరుమామిళ్ల వ్యవసాయ డివిజనX లోని 5 మండలాల్లో దాదాపు 1000 ఎకరాల్లో సాగు చేసినట్లు సమాచారం. తీగ ద్వారా పండిన దిగుబడి వచ్చిన గెర్కినXస 1వ రకానికి కిలో 30, 2వ రకానికి కిలో రూ.20, 3వ రకానికి కిలో రూ.10, 4వ రకానికి కిలో రూ.7 వంతున ధర చెల్లిస్తున్నారు. ప్రతిరోజూ కర్నాటక, తమిళనాడుకు వాహనాల్లో 15 టిప్పులు తరలిస్తున్నారు. ఈ కాయలు దెబ్బతినకుండా ఎక్కువకాలం నిల్వ ఉండేందుకు నల్లక్యాన్లలో వెనిగర్, మరికొన్ని కెమికల్స్‌తో నింపి చెడిపోకుండా చేస్తున్నారు. ఇటీవల 6 నెలల పాటు గెర్కినXస కాయలు చెక్కు చెదరవని కంపెనీ ఏజెన్సీల వారు చెబుతున్నారు. వీటిని ఎక్కువగా అమెరికా, కెనడా, బ్రిటనX, థాయ్‌లాండ్ ప్రాంతాలకు ఎగుమతులు చేస్తారన్నారు. చిన్న సైజు ఉన్న గెర్కినXస కాయలకే ధర ఎక్కువ పలుకుతుంది, సైజు పెరిగే కొద్దీ ధర తగ్గుతూ వస్తుంది. ఈ కాయలను గ్రామాల్లోనే నాలుగు భాగాలు గ్రేడింగ్ చేసి రైతుల నుంచి కంపెనీ వారు కొనుగోలు చేస్తున్నారు.



రాజాసాహెబ్‌పేటలో సాగైన గెర్కినXస పంట

గెర్కిన్స్ వల్ల లాభాలే

వర్షాభావ పరిస్థితుల్లో గెర్కినXస పంట రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. గత ఏడాది ఎకరా పొలంలో గెర్కినXస పంటను వేస్తే, పెట్టుబడి పోను రూ.40 వేలు ఆదాయం వచ్చింది. ఈ ఏడాది కూడా 80 సెంట్లలో ఈ పంటను సాగుచేశాను.

- నారాయణరెడ్డి, రైతు, రాజాసాహెబ్‌పేట



రైతులు ఆసక్తి కనపరుస్తున్నారు

14 ఏళ్ల క్రితమే ఈ రకం పంటను పోరుమామిళ్ల ప్రాంతానికి నా స్నేహితుడి ద్వారా తీసుకొని వచ్చాను. మళ్లీ రెండేళ్ల నుంచి ఇక్కడ కరువు రైతులకు ఈ పంట కల్పతరువుగా మారింది.

- దుగ్గిరెడ్డి, రైతు



నాడు వెల..వెల..
నేడు కళ..కళ...



నాడు ఎండిపోయిన వేరుశనగ



నేడు కళకళలాడుతున్న వేరుశనగ

సంబేపల్లె: నాడు ఖరీఫ్‌లో సాగుచేసిన వేరుశనగ, జొన్న పంటలు నాడు వర్షాలు లేక భానుడి తీవ్రతకు ఎండిపోయే పరిస్థితి కనిపించింది. ప్రస్తుతం రైతుకు ప్రకృతి సహకరించి వర్షాలు పడడంతో అదే పంట నేడు ఏపుగా పెరిగి పచ్చగా కళకళలాడుతోంది. దీంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుకు ప్రకృతి సహకరిస్తే రైతే రారాజు.

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: **సి**
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: **బి**
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: **ఎ**
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: **డి**
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: **డి**
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: **ఎ**
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: **బి**
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: **సి**
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: **ఎ**
వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: **డి**
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: **డి**
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: **బి**
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: **డి**
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) థాల్ సి) చిలక డి) థార్
సమాధానం: **డి**
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: **సి**
వివరణ: ఎల్లోరా మినహా మిగిలివన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: **బి**
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. అయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: **ఎ**
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: **డి**
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: **బి**
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: **ఎ**
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: **సి**
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: **డి**
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: **ఎ**
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: **ఎ**
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: **సి**
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: **డి**
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: **సి**
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: **డి**
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతావన్ డి) ఫారడే
సమాధానం: **సి**
వివరణ: బీతావన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: **డి**
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: **బి**
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలి బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి డి) జార్ఖండ్
సమాధానం: **డి**
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: **సి**
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్ సి) అబుల్ ఫజిల్ డి) తాన్‌సేన్
సమాధానం: **బి**
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: **బి**
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సొప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: **ఎ**
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్ .

JOBS ఉద్యోగాలు

సిడాక్

నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 67

ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు:** 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు

ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్ లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 66

టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.

వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) బైరాన్ సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

		15) ఎ	24) ఎ	33) సి	42) బి
		16) బి	25) సి	34) ఎ	43) సి
1) సి	8) బి	17) సి	26) బి	35) డి	44) బి
2) ఎ	9) సి	18) బి	27) ఎ	36) సి	45) డి
3) ఎ	10) బి	19) సి	28) డి	37) బి	46) ఎ
4) డి	11) ఎ	20) డి	29) డి	38) ఎ	47) బి
5) ఎ	12) సి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
6) సి	13) సి	22) సి	31) సి	40) డి	49) ఎ
7) బి	14) డి	23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఎ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఎ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

ధ్యాన్ చంద్ స్ఫూర్తి మరువలేనిది

చిట్వేలి : హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ స్ఫూర్తి మరువలేనిదని ప్రధానోపాధ్యాయుడు సామినేని చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. హెచ్ ఎం మాట్లాడుతూ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని జాతీయ క్రీడాదినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. పీడీ డేవిడ్, హెచ్ ఎంలు కృష్ణమూర్తి, విశ్వనాధం, ప్రసాద్, నాగమణి, వాణి, సంతోష్, మహేశ్వర పాల్గొన్నారు.



ధ్యాన్ చంద్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

బొప్పాయిని ముంచుతున్న వర్షాలు

● వందలాది ఎకరాల్లో నీరు నిలిచి నిలువునా చనిపోతున్న పండ్లతోటలు ● అన్నదాత చివరి ఆశపై వర్షపు నీళ్లు

ఓబులవారిపల్లె

ఈ ఏడాది బొప్పాయి రైతుపై కన్నెర్ర జేసింది. మొదట వైరస్ తెగుళ్ళు, చివరి దశలో వర్షాలు కలసి రైతులను నిలువునా ముంచుతున్నాయి. మూడు దశాబ్దాల క్రితం తైవాన్ దేశానికి చెందిన బొప్పాయి ఈ ప్రాంతానికి పరిచయం అయింది. రాబడిలో బొప్పాయి సాగు రైతు దిశను మార్చే పంటగా పేరెన్నిక కలిగి సాంప్రదాయ సంఘటనను సైతం వదిలి ప్రతి ఏటా సాగుకు ఈ ప్రాంత రైతులు అధిక ప్రాధాన్యమిచ్చారు. 2016లో టన్ను బొప్పాయి 25వేల రూపాయలు పలకడంతో అదే సంవత్సరం బంజరు భూములను వదలకుండా యుద్ధ ప్రాతిపదికన చదును చేసి వేలాది ఎకరాల్లో బొప్పాయిని సాగు చేశారు. నర్సరీ యజమానులు గణాంకాల ప్రకారం రైల్వే కోడూరు కేంద్రంగా రెండు కోట్ల మొక్కలు విక్రయ లావాదేవీలు జరిగినట్లు సమాచారం. మొదట బొప్పాయి మొక్కలు ఏపుగా పెరిగినా జనవరి, ఫిబ్రవరి మాసాల్లో కురిసిన మంచుతో కోటి మొక్కలకు పైగా వైరస్ సోకి అంతరించిపోయాయి. వేలాది రూపాయల మందులు వాడినా ఫలితం లేక కొందరు రైతులు దున్నేసి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేశారు. ఏప్రిల్ నుంచి జూన్ చివరి వరకు భూగర్భ జలమట్టం పడిపోయి బోర్లలో నీరు రాక కొందరు రైతులు పూత పిందె దశలో ఉన్న పంట నిలువునా ఎండిపోయింది. ఇక చేసేది లేక పంటను వదిలేసుకున్నారు. అదృష్టం బాగుండి మంచి దిగుబడి వచ్చే సమయానికి మార్కెట్ పడిపోయి టన్ను మూడు వేలకు తెగనమ్ముకొవాల్సి వచ్చింది. కొంచెం ధరలు పెరిగాయి. లాభం రాకపోయినా ఫర్వాలేదు బొప్పాయిపైచేసిన అప్పులు తీర్చాలని ఆశాజనకంగా ఉన్న రైతుల ఆశలపై వర్షాల రూపంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతుల ఆశలు అడియాలు చేసింది. 2016 వర్షాలు రాకపోవడంతో చెరువులు, కుంటలు నిండలేదు. దీంతో బోర్లలో సాగుకు సరిపోయే నీరు ఉండటంతో చెరువు ఆయకట్టు బీళ్ళుగా వదులుకోక బొప్పాయి సాగు చేశారు. వారం రోజులుగా విడతల విడతలుగా కురుస్తున్న వర్షాలకు బొప్పాయి తోటల్లోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. లారీలు వెళ్ళాలంటే బురదలో కూరుకుపోతాయని లారీ డ్రైవర్లు మొండికేస్తున్నారు. కారణంగా వందలాది ఎకరాల్లో బొప్పాయి తోటల్లో మూడు రోజుల పాటు నిల్వ ఉండటంతో వేర్లు కుళ్ళిపోయి చెట్లు నిలువునా చనిపోయాయి. ఒక వైపు మార్కెట్ ధరలు మరో వైపు వర్షాలు వెరసి బొప్పాయి రైతులను కుంగదీసింది.



వర్షపు నీటితో నిండిన బొప్పాయి తోట(ఇన్‌సెట్) ఆయకట్టు భూముల్లో మాగుతున్న బొప్పాయి కాయలు

మాజీ సర్పంచ్ కు కన్నీటి వీడ్కోలు



నారయ్యనాయుడు (ఫైల్‌ఫొటో)

పుల్లంపేట : మండల పరిధిలోని పీవీజీ పల్లె మాజీ సర్పంచ్ పోలూరి నారయ్య నాయుడుకు కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానుల మంగళవారం కన్నీటి వీడ్కోలు పలికారు. సోమవారం మాజీ సర్పంచ్ పోలూరి నారయ్య నాయుడు మృతి చెందారు. మంగళవారం జరిగిన అంత్యక్రియలకు మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్‌రాయులు హాజరై ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ అంత్యక్రియలకు మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడుతో పాటు మండలంలోని సర్పంచ్ లు, ఎంపీ టీసీలు, సీనియర్ నాయకులు హాజరై నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ పీవీజీపల్లె టీడీపీకి కంచుకోట అని, పార్టీ అభివృద్ధికి నారయ్య నాయుడు ఎంతగానో కృషి చేశారని ఆయన లేకపోవడం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.

9న జాతీయలోక్ అదాలత్

రైల్వేకోడూరు: వచ్చేనెల 9వతేదీన జాతీయ లోక్అదాలత్ నిర్వహిస్తున్నట్లు కోడూరు న్యాయస్థానం న్యాయమూర్తి ప్రసూన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యే కేసులు, పెండింగ్‌లో ఉన్నకేసులు పరిష్కారంచేసుకోవచ్చునని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని, రాజీమార్గమే రాజమార్గమన్నారు.

నాయుడువారిపల్లెలో ఉచిత వైద్యశిబిరం

పెనగలూరు : మండలంలోని నాయుడువారిపల్లెలో ముస్లిం మైనారిటీ నాయకుడు మహ్మద్‌రిజ్వాన్ అధ్యక్షతన మంగళవారం తిరుపతికి చెందిన సంకల్ప సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రోగులను పరీక్షించారు. నాయుడువారిపల్లెలో ఇటీవల దాదాపు 50మంది జ్వరపీడితులు సంకల్ప ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకున్నారు. ఇది గమనించిన ఆసుపత్రియాజమాన్యం ఒకే గ్రామానికి చెందిన ఇంత మంది రోగులు రావడం ఏమిటని గుర్తించారు. ఒక్కో కుటుంబంలో 50వేల నుంచి లక్ష రూపాయల వరకు ఆసుపత్రికి వైద్యఖర్చులు పెట్టుకోవడంతో కదిలిన ఆసుపత్రి యాజమాన్యం జ్వరాలకు మూలకారణాలను కనుక్కునేందుకు మంగళవారం గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు రోగులను పరిశీలించి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామంలో నీరు కలుషితం కావడం వల్ల జ్వరాలకు మూలకారణమని గుర్తించారు. ప్రజలు కాచిచల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగిని బాషా, జిలానీ, మహ్మద్‌హుస్సేన్ పాల్గొన్నారు.

సొసైటీల్లో జరిగిన కుంభకోణాలపై విచారణ

డీసీసీబీ ఏజీఎం బాలవెంకటరెడ్డి



మాట్లాడుతున్న డీసీసీబీ ఏజీఎం బాలవెంకటరెడ్డి

రైల్వేకోడూరు: సొసైటీ ల్లో జరిగిన కుంభకోణాలపై యాక్టు 51ప్రకారం విచారణచేస్తున్నట్లు డీసీసీబీ ఏజీఎం బాలవెం కటరెడ్డి తెలిపారు. మంగ ళవారం ఆయన రైల్వే కోడూరు డీసీసీబ్యాంకును తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడు తూ సొసైటీల్లో జరిగిన కుంభకోణాలపై గతంలో విచారణ జరిగిందని, ఎవరైతే అవినీతి పాల్పడి ఉంటారో వారిపై చర్యలు ఖచ్చితంగా ఉంటాయన్నారు. రైల్వేకోడూరు మండలంలోని వీపీఆర్ కండ్రిక, రాఘవరాజపురం, ఓబులవారిపల్లె సొసైటీల్లో కుంభకోణాలు జరిగాయని ఇందుకు సంబంధించిన నివేదికలు ఉన్నాయని, విచారణ అధికారులు అన్నికోణాల్లో విచారణలు చేశా రన్నారు. ఇంకా చేస్తున్నారన్నారు. రైల్వేకో డూరు డీసీసీబీలో రూ.1.15కోట్లు బంగారంపై రుణాలు 125మందికి ఇచ్చారని వాటిని పరిశీలించడానికి వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనే జర్ శ్రీనువాసులురెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సునీత, బంగారు అప్‌రైజర్ తోటయుగంధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకే దివ్యదర్శనం



దివ్యదర్శనం బస్సు యాత్రను ప్రారంభిస్తున్న ఏసీ శంకర్‌బాలాజీ తదితరులు

పెనగలూరు : హిందూ ధర్మపరిరక్షణకు ప్రభుత్వం తిరుపతి తిరుపతి దేవస్థానం ద్వారా దివ్యదర్శనకార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం పెనగలూరు మండలంలోని 192మంది భక్తుల నాలుగు రోజులలో ఆరు పుణ్యక్షేత్రాలు సందర్శించేందుకు పెనగలూరు వేణుగోపాలస్వామి దేవాలయం నుంచి భక్తుల యాత్రను ప్రారంభించారు. భక్తుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 25మండలాలకు చెందిన వేల మంది భక్తులకు దివ్యదర్శనంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలను చూపించడం జరిగిందన్నారు. వచ్చే మార్చి నాటికి మరో 25మండలాల భక్తులకు దివ్యదర్శనం కల్పించి ప్రభుత్వం నిర్దేశించిన 10వేల మంది టార్గెట్‌ను విజయవంతంగా పూర్తి చేయగలమన్నారు. కార్యక్రమంలో జిల్లా సమరసత సేవా ఫౌండేషన్ ధర్మప్రచారక్ బి.వి.కృష్ణ, పెనగలూరు మండల ఇన్ చార్జి జె.శ్రీనివాసులు, దేవాదాయ రాజంపేట డివిజన్ ఇన్ స్పెక్టర్ సోమశేఖర్, వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్త కృష్ణయ్యనాయుడు, పురోహితుడు చెంచు సుబ్బనరసయ్య, ప్రధాన అర్చకులు కె.రామలింగయ్య, పెనగలూరు-2 ఎంపీటీసీ కొత్త బాలకృష్ణ, రామ్మోహన్ నాయుడు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పాజిటివ్ దృక్పథం అలవర్చుకోవాలి

చిట్వేలి : పాజిటివ్ దృక్పథం అలవర్చుకొని ముందుకు సాగినప్పుడే లక్ష్యాలను చేరుకోవచ్చని సైకాలజిస్ట్ మహర్షిసాగర్ అన్నారు. మంగళవారం స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో ఆయన ప్రసంగిస్తూ మానసిక ఒత్తిడి నుంచి బయటపడి పాజిటివ్ దృక్పథంతో కృషి చేసినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిణి సుమతమ్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న మహర్షిసాగర్

గణపతి బప్పా మోరియా



పుల్లంపేట రాచపల్లెలో లడ్డు వేలంపాట నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు



కోడూరులో వినాయకుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

రైల్వేకోడూరు: గణేష్ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఐదోవరోజున వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు భజనలు, పూజలు నిర్వహించారు. యువకులు రంగులుచల్లుకుని నృత్యాలు చేశారు. డ్రమ్స్ ఆకట్టుకున్నాయి. రైల్వేకోడూరు పట్టణంలోని ధర్మాపురం ప్రాంతంలో ఉన్న అత్తిమానుమడుగులో వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

ఘనంగా గణేశX నిమజ్జనం

రైల్వేకోడూరురూరల్ : మండలంలోని పలుగ్రామాలలో మంగళవారం వినాయక నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాలకు 5 రోజులపాటు పూజలు నిర్వహించి పురవీధుల్లో గ్రామస్తులు వైభవంగా గ్రామోత్సవం నిర్వహించి వినాయక నిమజ్జనం చేశారు. మండలంలోని ఉర్లగట్లుపోడు అసాది దళితవాడలో 10 అడుగుల వినాయకుని మంగళవారం ఘనంగా నిమజ్జనం చేశారు, ఈకార్యక్రమానికి కాపునాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగిశెట్టి హరహరినాథ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆయన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ ఎత్తున బాణా కాల్చుతూ వినాయక నిమజ్జనం చేశారు. నాగిశెట్టి హరహరినాథ్‌ను స్థానిక దళితులు ఘనంగా సత్కరించారు.

చిట్వేలిలో..

చిట్వేలి : మండల కేంద్రమైన చిట్వేలి బ్రాహ్మణ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జన కార్యక్రమాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం పూజాది కార్యక్రమాలు అనంతరం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం విగ్రహాన్ని గ్రామంలో ఊరేగిస్తూ తీసుకుపోయి యల్లమరాజు చెరువులో నిమజ్జనం చేశారు. మేళతాళాలు, బ్యాండు మేళం, బాణా సంచా పేలుళ్ళతో యువకులు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య నిమజ్జనోత్సవాన్ని జరుపుకున్నారు. అలాగే చిట్వేలి గాజులవీధిలో వినాయక విగ్రహం వద్ద భారీగా అన్నదానం నిర్వహించారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంతంగా జరిపించారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను 5వ రోజు పుల్లంపేట మండలంలో ఘనంగా నిమజ్జనం చేశారు. పుల్లంపేట శివాలయం వీధి, రాచపల్లె తదితర ప్రాంతాల విగ్రహాలను ఆనందోత్సాహాల మధ్య రంగులు చల్లుకుంటూ టపాకాయలు పేలుస్తూ డప్పు వాయిద్యాల మధ్య నిమజ్జనానికి నిర్వహించారు. ఈ సందర్భంగా రాచపల్లెలో వినాయకుని వద్ద ఉంచిన లడ్డుకు వేళం పాట నిర్వహించారు. రాచపల్లె గ్రామానికి చెందిన సామలూరి వెంకటరామరాజు 38వేల రూపాయలు వేళంపాటలో లడ్డును దక్కించుకున్నారు.

ఎస్టీకాలనీలో ఘనంగా వసంతోత్సవం

పెనగలూరు : వినాయక చవితి పర్వదినం సందర్భంగా గాంధీ నగర్ ఎస్టీ కాలనీలో ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహాన్ని మంగళవారం సాయంత్రం కాలనీ వాసులు ఘనంగా నిమజ్జనం చేశారు. అంతకంటే ముందుగా కాలనీలో దాదాపు మూడు గంటల సేపు వైభవంగా వసంతోత్సవం నిర్వహించుకుంటూ రంగునీళ్ళతో వసంతోత్సవం నిర్వహించుకున్నారు. ఎనX .ఆర్.పురంలోని గుంజనేరులో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని మరో నాలుగు గ్రామాల నుంచి కూడా వినాయకుని విగ్రహాలను నర్సింగరాజపురం గుంజనేరులో నిమజ్జనం చేశారు.

సుండుపల్లెలో..

సుండుపల్లె: మండలంలోని ఆరోగ్యపురం మిట్టబిడికి, పెద్దబిడికి, మండల కేంద్రంలోని శివాజీనగర్, గాజులవడ్డెపల్లె పలు ప్రాంతాల్లో మంగళవారం వినాయక నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు రోజులుగా గణపతికి ప్రత్యేక పూజలు, అలంకరణ నిర్వహించడంతో పాటు పలు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం ప్రత్యేక వాహనంలో వినాయకుడిని ఆశీనులు చేయించి రంగులు చల్లుకుంటూ, బాణా సంచాల మధ్య, చెక్కభజనల మధ్య కోలాహలంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



చిట్వేలిలో వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవ దృశ్యం



రైల్వేకోడూరు రూరల్ ఉర్లగట్టుపోడు దళితవాడలో నాగిశెట్టి హరహరినాథ్‌ను సత్కరిస్తున్న స్థానిక దళితులు



పెనగలూరు ఎస్టీ కాలనీలో నిమజ్జనం సందర్భంగా వసంతోత్సవం చల్లుకుంటున్న ఎస్టీలు

అన్ని భాషలకన్నా అమ్మ భాషే మిన్న

పుల్లంపేట : భాషలన్నంటిలోకి అమ్మభాషను మించింది లేదని తెలుగు పండితుడు వెంకటరమణ పేర్కొన్నారు. తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని పీవీజీపల్లె జిల్లా పరిషX ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి పండితులు చిత్ర పటానికి అలాగే క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాX చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచX ఎం కృష్ణవేణి, ఉపాధ్యాయులు రెడ్డిప్రసాద్, సుబ్బరామిరెడ్డి, శివకుమార్ రాజు, సుజాత, భారతి, పీఈటీ చంద్రలు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లెలో..

ఓబులవారిపల్లె : ఓబులవారిపల్లె జిల్లా పరిషX ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు తెలుగు భాషను అభివృద్ధి చేసిన గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను కొనియాడారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుభాష గొప్పది

సుండుపల్లె: భాషలన్నింటిలోనూ తెలుగుభాష లెస్స అని మాచిరెడ్డిగారిపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటసిద్దయ్య తెలిపారు. మంగళవారం తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు తెలుగుభాషపై పద్యాలు, గేయాలు, పొడుపు కథలు, పలు కార్యక్రమాలపై పిల్లలకు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలి

రైల్వేకోడూరురూరల్ : దేశభాషలకంటే లెస్సఅయిన తెలుగుభాషా ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలుగుభాషా అభివృద్ధి ప్రచారక్ మర్రి రెడ్డయ్య అన్నారు. మంగళవారం మండలంలోని అనంతరాజుపేటలో తెలుగు భాషోత్సవాలను మర్రి రెడ్డయ్య ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ పాఠశాలలో నిర్వహించారు. 9, 10వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల భాషలేని ప్రసంగాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజమ్మ మాట్లాడుతూ తెలుగు భాషా గొప్పతనం, పద్యాలు, సాహిత్యం, కవులు కళాకారులు ప్రసంగాలు విద్యార్థులు తెలుసుకోవాలన్నారు, కార్యక్రమంలో తెలుగు పండిట్ రాధా సంయుక్త, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కాకినాడలో గెలుపు మాదే..



కేక్ కట్ చేస్తున్న అధ్యక్ష ఉపాధ్యక్షులు

ఓబులవారిపల్లె : కాకినాడ మున్సిపల్ కార్పొరేషనX కు జరిగిన ఎన్నికలతో పాటు 2019లో ఆంధ్రప్రదేశX లో జరుగబోవు సార్వత్రి ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయదుందుబి మోగించి మళ్ళీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి పీఠం అదిష్టించడం ఖాయమని మండల అధ్యక్షుడు గంగరాజు వెంకటేశ్వరరాజు ఉపాధ్యక్షులు గునిపాటి చెన్నరాయుడులు స్పష్టం చేశారు. మంగళవారం ఓబులవారిపల్లెలో ఎంపీటీసీలతో పాటు సీనియర్ నాయకులు కలిసి నంద్యాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపుకు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరరాజుతో పాటు ఉపాధ్యక్షులు చెన్నరాయుడు, ఎంపీటీసీలు వేమన రవీంద్రనాయుడు, ఎన్నార్ ఫనీంద్ర, సర్పంచX లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిమండలంలో ఆర్టీసీ పార్శిల్‌సర్వీసులు

రైల్వేకోడూరు: ప్రతిమండలంలోను ఆర్టీసీ పార్శిల్‌సర్వీసులు ఏర్పాటుచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్‌మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కోడూరు ఆర్టీసీ బస్టాండులో పార్శిల్‌సర్వీస్‌కుచెందిన వివరాల పట్టికలు విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువధరలకు పార్శిల్, కొరియర్‌లు తీసుకుని 24గంటల్లో సురక్షితంగా ఇతరప్రాంతాలకు పంపిస్తున్నామని తెలిపారు. ఏజెన్సీలు కావాల్సినవారు రూ.5000లు చెల్లిస్తే పార్శిల్, కొరియర్‌ల ఏజెన్సీలు ఇస్తామని, ఇందుకు ఏజెంట్‌కు 7శాతం కమీషన్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్‌ట్రాఫిక్‌మేనేజర్ క్రిష్ణమూర్తి, ఆర్టీసీ కంట్రోలర్ స్వామిదాసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

సుండుపల్లె: మండలంలోని మడితాడు ఉర్దూ ఉన్నత పాఠశాలలో 6 మంది ఉపాధ్యాయులకు మంగళవారం ఆ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జయచంద్ర, ఉపాధ్యాయ బృందం బదిలీ ఉపాధ్యాయులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు జయచంద్ర మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా ఈ పాఠశాలకు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు, కాంప్లెక్స్ సెక్రటరీ ఆరీపుల్లా, గ్రామస్తులు పాల్గొన్నారు.


దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 3, 5




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మార్పులను అనుసరించి అభివృద్ధి సాధించాలి

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ● సంకల్ప.. సాకారం సభలో జేసీ - 2 శివారెడ్డి





సంకల్పంతో సాకారం ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, హాజరైన రైతులు

కడప, ఐటిఐ సర్కిల్ : వ్యవసాయరంగంలో రోజురోజుకు వస్తున్న ఆత్యాధునికి వ్యవసాయ పద్ధతులకు, ఆయా సీజన్లలో చోటు చేసుకుంటున్న వాతావరణ మార్పులకు అనుగుణంగా ఆ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ఇస్తున్న సూచనలు, సలహాలకు రైతులు అనుసరించి నష్టాలు లేని వ్యవసాయ ఉత్పత్తులను సాధించి రెట్టింపు ఆదాయం పొందాలని జేసీ - 2 శివారెడ్డి పేర్కొన్నారు. ఊటుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నవభారతX నిర్మాణంలో భాగంగా వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంకల్పంతో సహకారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి సంకల్పంతో సాహోకారం కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయన్నారు. వచ్చే ఐదేళ్ల నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు పలు అంశాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు అమలుపరుస్తున్నారన్నారు.

భూసార పరీక్ష కీలకం : ఏడీఆర్

వ్యవసాయంలో ప్రధానంగా భూసార పరీక్ష కీలమని, పరిశోధన కేంద్రం ఉపసంచాలకుడు డాక్టర్. టీసీఎం. నాయుడు అన్నారు. కేవీకేలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయనఅధ్యక్షత వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భూసార పరీక్షలు నిర్వహించి సూక్ష్మ పోషకాలను అందించేందుకు ఉచితంగా రైతాంగానికి సూక్ష్మపోషకాలను పంపిణీ చేస్తుందన్నారు.

రైతన్నకు ప్రభుత్వం చేయూత... : జేడీఏ

రైతుకు అన్ని విధాల ప్రభుత్వం చేయూత నిస్తుందని వ్యవసాయశాఖ జేడీ టి.ఠాగూర్‌నాయక్ పేర్కొన్నారు. ఆధునిక యంత్రపరికాలను రాయితీతో రైతాంగానికి అందించిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ఇనX పుట్ సబ్సిడీ అందిస్తుందన్నారు.

బిందు,తుంపర సేద్యం ద్వారా నీటి పొదుపు : ఏపీఎం ఐపీ పీడీ

సూక్ష్మ నీటి సేద్యం ద్వారా నీటిని పొదుపు చేయవచ్చని మైక్రోఇరిగేషనX ప్రాజెక్టుపీడీ మదుసూధనరెడ్డి పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం రాయితీతో పరికరాలను అందిస్తోందన్నారు.

మార్కెట్ యార్డులో అన్నిరకాల మౌలిక సదుపాయాలు : చైర్మనX

అన్నదాతకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కడప మార్కెట్ యార్డు కమిటీ కృషి చేస్తోందని ఆ కమిటీ చైర్మనX ఇందిరెడ్డి శివారెడ్డి పేర్కొన్నారు. అనంతరం మార్కెటింగ్ జేడీ సుధాకర్ , హార్టీకల్చర్ ఏడీ వెంకటేశ్వరరెడ్డి,ఆత్మ పీడీ భాస్కర్, కేవీకే కో-ఆర్డినేటర్ వీరయ్య, తదితరులు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఏఆర్ఎస్ శాస్త్రవేత్త కరుణాసాగర్, డాట్ కోఆర్డినేటర్ డాక్టర్ అంకయ్యకుమార్,డీపీడీ పీడీ మైకెల్‌రాజు ఏడీఏలు నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి,రమేష్‌బాబు ,సీకేదిన్నె సర్పంచX శ్రీరామ్‌రెడ్డి, ఏఓ సుమంతX కుమార్‌రెడ్డి, ఏఓలు, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలి

కలెక్టర్ బాబూరావునాయుడు

కడప, కోటిరెడ్డిసర్కిల్ : ఎంపీడీవోలు ఫారం పాండ్స్, పల్స్, హౌసింగ్ సర్వే బాగా చేశారని, అదే ప్రకారం స్వచ్ఛభారతX కింద మరుగుదొడ్ల నిర్మాణంలో కూడా లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ టి.బాబూరావునాయుడు పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లోని సభాభవనంలో జేసీ శ్వేతతో కలిసి స్వచ్ఛభారతX మిషనX కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, గృహనిర్మాణం డీఆర్‌డీఏ ద్వారా పింఛన్లపంపిణీ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారతX కింద ప్రతి పంచాయతీలో 100 నుంచి 200 వరకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేయాల్సి వుందన్నారు. అక్టోబర్ 2 నాటికి మన లక్ష్యాలు పూర్తికాకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి మన జిల్లాకు నిధులు విడుదల కావని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలో 61500 టాయిలెట్స్‌కు జియోట్యాగింగ్ చేస్తే అందులో 51వేల టాయిలెట్స్‌కు మాత్రమే ఉత్తర్వులు జారీ చేశారన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు స్వచ్ఛభారతX కింద నిర్మించిన 73వేల టాయిలెట్స్‌ను డ్వామా ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా ఫొటోగ్రఫీ చేయించి అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లాలో 83,335గృహాలకు డేటా ఎంట్రీ చేయాల్సి వుండగా ఇంకా 7వేల గృహాలు పెండింగ్‌లో వున్నాయన్నారు. సీపీవో తిప్పేస్వామి, డీపీవో సుబ్రహ్మణ్యం, గృహనిర్మాణశాఖ పీడీ ప్రసాద్, జడ్పీ డిప్యూటీ సీఈవో ఖాదర్‌బాష, ఉపాధి హామీ ఏపీడీ మొగిలిచండు సురేష్, జిల్లాలోని ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఫీల్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు డాక్టర్ల మెరిట్‌జాబితా విడుదల

కడప, వినాయకనగర్ : జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో 19 సివిల్ అసిస్టెంట్ సర్జనX పోస్టులకు సంబంధించి మూడేళ్ల కాల పరిమితితో కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించేందుకు మెరిట్ జాబితాను తయారుచేసి వెబ్‌సైట్‌లో పెట్టినట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రామిరెడ్డి తెలిపారు. అభ్యర్థుల మెరిట్, రోస్టర్ ప్రకారం ప్రొవిజినల్ సెలక్షనX లిస్టును తయారుచేసినట్లు తెలిపారు. ఈ జాబితాను కడపడాట్ఎనX ఐసీడాట్ఇనX వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. అభ్యర్థులకు మెరిట్ జాబితాపై అభ్యంతరాలు వుంటే వాటిని రుజువులతో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. అభ్యంతరాల స్వీకరణకు 4వ తేదీ చివరితేదీ అన్నారు.

25వేల పైచిలుకు అసంపూర్తి గృహాలు

ఒక్కో ఇంటికి రూ.25వేలు

కడప, సెవెన్‌రోడ్స్ : జిల్లాలో 2014 సంవత్సరం ముందు మంజూరై అసంపూర్తిగా 25,149 గృహాలు వున్నట్లు గృహనిర్మాణశాఖ గుర్తించింది.ఇలా నిలిచిపోయిన ఒక్కో ఇంటికి రూ.25వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. జిల్లాలో రూ.62.87కోట్లు ఖర్చు చేయనున్నారు. కడప నియోజకవర్గంలో 2931, కమలాపురంలో 2026, రాయచోటిలో 3337, ప్రొద్దుటూరులో 1593, మైదుకూరులో 2570, జమ్మలమడుగులో 1053, పులివెందులలో 2521, రాజంపేటలో 3466, కోడూరులో 2173, బద్వేల్‌లో 3479 గృహాలు అసంపూర్తిగా వున్నాయి. వీటిలో ఒక్కో ఇంటికి రూ.25వేలు చొప్పున అందించనున్నారు.

జిల్లాలో 18 మండలాల్లో ఓ మోస్తరు వర్షం

● జిల్లా సరాసరి వర్షపాతం 3.5 మి.మీ

● పోరుమామిళ్లలో అత్యధికంగా 29.2 మి.మీటర్ల వర్షపాతం

కడప, ఐటిఐ సర్కిల్ : జిల్లాలో కొద్దిరోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. అయితే సోమవారం రాత్రి జిల్లాలో 18 మండలాల్లో ఓమోస్తరు వర్షాలు కురవడంతో అత్యధికంగా రాజంపేట డివిజనX పరిధిలోని పోరుమామిళ్లలో 29.2 మిలిమీటర్లు, జమ్మలమడుగు డివిజనX పరిధిలో పెద్దముడియంలో 20.2 మిలిమీటర్లు కురవడంతో జిల్లా సరాసరి వర్షపాతం 3.5 మిలిమీటర్లు నమోదైంది.

పలు మండలాల్లో ఇలా... కడపలో 0.8 మి.మి. పెండ్లిమర్రి 0.6 మి.మి.ఎర్రగుంట్ల 1.6మి.మి, చిన్నమండెం 3.0మి.మి, సంబేపల్లి 11.0 మి.మి, టీ.సుండుపల్లి 15.6మి.మి లతో డివిజనX లో 40.8 మి.మిటర్లతో సరాసరి 2.3 మి.మి వర్షపాతం నమోదైంది. రాజంపేట డివిజనX పరిధిలో కోడూరు 27.8 మి.మి, ఓబులవారిపల్లి 11.2 మి.మి, పుల్లంపేట 2.8 మి.మి, చిట్వేల్ 8.2 మి.మి, పోరుమామిళ్ల 29.2 మి.మి, బీ. కోడూరు 5.2 మి.మి, బద్వేల్ 2.8 మి.మి, గోపవరం 4.8మి.మి, కలసపాడు 6.8 మి.మి, ఎస్.ఏ.కాశినాయన 10.6మి.మి,సిద్దవటం 6.2మి.మి, కురవడంతో డివిజనX లో 115.6 మి.మి వర్షపాతంతో సరాసరి 6.8 మి.మి నమోదైంది. జమ్మలమడుగు డివిజనX పరిధిలో మైలవరం 3.6 మి.మి, పెద్దముడియం 20.2 మి.మి కురవడంతో డివిజనX లో 23.8 మి.మిలతో సరాసరి 1.5 మి.మి నమోదైంది.

వర్షాలు కురవని మండలాలు..

వల్లూరు, చెన్నూరు, ఖాజీపేట, కమలాపురం, వీ.ఎనX పల్లి, రాయచోటి, వీరబల్లి, ఎల్.ఆర్.పల్లి, చక్రాయపేట, రామాపురం,గాలివీడు, రాజంపేట, నందలూరు, పెనగలూరు, బి.మఠం, ఒంటిమిట్ట, జమ్మలమడుగు, ముద్దనూరు, కొండాపురం, ప్రొద్దుటూరు, చాపాడు, దువ్వూరు, మైదుకూరు, రాజుపాలెం, పులివెందుల, లింగాల, వేంపల్లి, వేముల, తొండూరు, సింహాద్రిపురం.

తెలుగుభాషను బతికించుకోవాలి : జిల్లా జడ్జి

కడప, కల్చరల్ : మన మాతృభాష తెలుగుభాషను బతికించుకోవాల్సిన బాధ్యత తెలుగు ప్రజలందరిపై వున్నదని జిల్లా ప్రధాన జడ్జి గోకవరపు శ్రీనివాస్ అన్నారు. వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి 154వ జయంతి పురస్కరించుకొని కవిత సాంస్కృతిక సేవాసంస్థ, జానుమద్ది సాహితీపీఠం, డాక్టర్ భూతపురి మెమోరియల్ ట్రస్టు, కొండూరు పిచ్చమ్మ వెంకటరాజు స్మారక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కవితా సాంస్కృతిక సేవాసంస్థ అధ్యక్షుడు అలపర్తి పిచ్చయ్యచౌదరి అధ్యక్షతన సాహిత్య సభ జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఆంగ్లభాష ప్రభావం, సాంకేతిక, విజ్ఞానపు ప్రభావంతో నేడు మాతృభాష గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నది. తెలుగు మాట్లాడేవారందరు సమష్టిగా తెలుగుబాషను బతికించుకోవాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. విశిష్ట అతిథిగా ఎస్పీ అట్టాడ బాబూజీ పాల్గొని మాట్లాడుతూ తెలుగుభాషను సంస్కృతిని గుర్తుకుతెచ్చే కార్యక్రమాలు చే పట్టడం ముదావహమన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ నిర్వహించిన పద్యార్చన కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్జానమద్ది విజయభాస్కర్ బృందాన్ని అభినందించారు. పద్యార్చన పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని అభినందిస్తూ భవిష్యత్X లో తెలుగును అభివృద్ధి చేసే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సభాధ్యక్షులు అలపర్తి పిచ్చయ్యచౌదరి మాట్లాడుతూ మాతృమూర్తిని, మాతృమూర్తిని, మాతృభూమిని సదా స్మరించాలన్నారు. 9 కోట్ల మందిమాట్లాడే తెలుగుబాషను, 50 లక్షల కాపీలు అమ్ముడయ్యే తెలుగు పత్రికలు, మరెన్నో తెలుగు ఛానెల్స్ తెలుగును జీవింపచేయడంలో ముందున్నవని తెలుగువారు తద్వారా తమ భాషను మరింత అభివృద్ధి పరచాలన్నారు. అనంతరం పద్యార్చన పోటీలో విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. ప్రథమ, తృతీయ బహుమతులను కె. నాగమల్లేశ్వరి, పి.మహాలక్ష్మీ మున్సిపల్ కార్పొరేషన్X విద్యార్థులు గెలువగా ద్వితీయ బహుమతిని వైష్ణవి కొలుములపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కైవసం చేసుకుంది. ప్రధానవక్తగా డాక్టర్ భూతపురి గోపాలక్రిష్ణ గిడుగు రామ్మూర్తి జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పుత్తా బాలిరెడ్డి, సుబ్బరాయకవి, సంగీత అధ్యాపకులు యలమర్తి మధుసూదనX , అధ్యాపకులు అనుపాటి సుబ్బరాయుడు, వేణుగోపాల్, ఉపాధ్యాయులు చెంచిరెడ్డి, తెలుగుభాష మండలి సాయిప్రసాద్, బాషాభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న జడ్జి శ్రీనివాస్, చిత్రంలో పిచ్చయ్య చౌదరి, జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎస్పీ అట్టాడ బాబూజీ

ట్రిపుల్ఐటీలో ఘనంగా క్రీడా దినోత్సవం

క్రీడా కార్యాలయాన్ని ప్రారంభించిన డైరెక్టర్లు

వేంపల్లె : విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ఐటీల డైరెక్టర్లు భగవన్నారాయణ, బసవరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని ఇడుపులపాయ ట్రిపుల్ఐటీ క్యాంపస్లో హాకీ క్రీడాకారుడు ధ్యానX చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. క్యాంపస్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్యాంపస్లో ఫిజికల్ ఎడ్యుకేషనX కు నూతన కార్యాలయ భవనాన్ని డైరెక్టర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ట్రిపుల్ఐటీలో క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం ఇస్తున్నామని, ఏ ఒక్క విద్యార్థిలో ప్రతిభ ఉన్నా వెలికితీసేందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ఐటీ విద్యార్థులకు షటిల్, మూడు కిలోమీటర్ల పరుగు పందెంలను వేర్వేరుగా నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పరిపాలనా అధికారులు అమరేంద్ర కుమార్ సంద్ర, మెహబూబ్ జిలాని, పీడీలు శంషాద్ బేగం, ఓబయ్య, రమణారెడ్డి, ఎనX ఎన్ఎస్ కోఆర్డినేటర్లు భాస్కరయ్య, బ్రహ్మానందయ్య, వెంకటరమణలు పాల్గొన్నారు.



ట్రిపుల్ఐటీలో క్రీడా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న డైరెక్టర్, విద్యార్థులు

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు శ్రీచైతన్య విద్యార్థులు

బంగారు, వెండి పతకాలు పొందిన విద్యార్థులు



పతకాలు సాధించిన విద్యార్థులతో ఎండీ చేతన్రెడ్డి తదితరులు

వేంపల్లె: వేంపల్లె శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో బంగారు, వెండి పతకాలను సాధించారు. రాజంపేటలో నాలుగో రాష్ట్రస్థాయి ఓపెనX కరాటే చాంపియనX షిప్ 27న జరిగింది. కటా, కుమ్మితే విభాగాల్లో ఏడు బంగారు, ఎనిమిది వెండి పతకాలు సుమంతX కుమార్, చరితX , అబ్దుల్ రెహ్మనX , శివ, కార్తికేయ, సత్యాన్వితX , గౌతం, సన సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, ఎండీ చేతనX రెడ్డి అభినందించారు. శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ విజయ్కు కృతజ్ఞత తెలిపారు.

సెమీస్ చేరిన విశాఖ, తూర్పుగోదావరి

ఇన్నింగ్స్ 64 పరుగులతో చిత్తూరు విజయం

కడప, స్పోర్ట్స్ : నగరంలోని వైఎస్ఆర్ఆర్, ఏసీఏ, కేవోఆర్ఎం, కేఎస్ఆర్ఎం క్రీడామైదానంలో జరుగుతున్న అండర్-16 అంతర్జిల్లా క్రికెట్ పోటీల్లో విశాఖపట్నం, తూర్పుగోదావరిలు సెమీస్ చేరాయి. మరో మ్యాచX లో వెస్ట్ గోదావరి ఇన్నింగ్స్ 64 పరుగులతో చిత్తూరు విజయం సాధించింది.

వెస్ట్గోదావరిని చిత్తు చేసిన చిత్తూరు

వైఎస్ఆర్ఆర్ క్రీడామైదానంలో చిత్తూరు-వెస్ట్గోదావరి మ్యాచX లో మూడోరోజు ఓవర్నైట్ స్కోర్ రెండో ఇన్నింగ్స్ 81/2తో బ్యాటింగ్ చేసిన వెస్ట్గోదావరి 64.4 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో కేఎస్ఎనX రాజు 64 పరుగులు చేశారు. చిత్తూరు బౌలింగ్లో కరణ్కన్ననX , దీపక్ రామాంజులు చెరో నాలుగు వికెట్లు తీశారు.

సెమీస్కు తూర్పుగోదావరి



నెల్లూరు, తూర్పుగోదావరి మధ్య మ్యాచ్

కేఎస్ఆర్ఎం మైదానంలో ఓవర్నైట్ స్కోర్ 54/4తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు 71.5 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో సాయి మనీష్ 31, అఖిల్ 22 పరుగులు చేశారు. తూర్పుగోదావరి బౌలింగ్లో సూర్యచైతన్య 6 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్చేసిన తూర్పుగోదావరి 35 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. ఇందులో పాండురంగరాజు 48, సూర్యచైతన్య 25 పరుగులు చేశారు. దీంతో నెల్లూరుపై విజయంతో తూర్పుగోదావరి సెమీస్కు చేరింది.

సెమీస్కు చేరిన విశాఖపట్నం

కేవోఆర్ఎం క్రీడామైదానంలో రెండో ఇన్నింగ్స్ 210/8తో బ్యాటింగ్ చేసిన విశాఖ 81.4 ఓవర్లలో 220 పరుగులకుఆలౌట్ అయింది. ఇందులో నితీష్కుమార్ 146పరుగులు చేశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన క్రిష్ణ 47.2 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులోసుబాని 58 పరుగులు చేశాడు. విశాఖ బౌలింగ్లో నితీష్కుమార్ ఆరు వికెట్లు తీశాడు. దీంతో విశాఖ క్రిష్ణపై 76 పరుగులతో విజయం సాధించి సెమీస్కు చేరింది.

ఇంధనాలను పొదుపు చేయండి

చాపాడు : ప్రతి ఒక్కరూ పెట్రోలు వంటి ఇంధనాలను పొదుపు చేయాలని ఇండియన్ గ్యాస్ దిలీప్ ఇండేన్ గ్రామీణ వితరక్ ప్రొప్రైటర్ చాపాడు రామసుధాకర్‌రెడ్డి అన్నారు. చిన్నగురవలూరు గ్రామంలోని స్వామి వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం ఇంధనాల సంరక్షణ అనే విషయంపై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వర్‌రెడి మాట్లాడుతూ పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చన్నారు. ఈ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు పంపడం జరుగుతుందన్నారు. పోటీ పరీక్షల్లో 106 మంది, పెయింటింగ్‌లో 102 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

ఎంఈఓ పుల్లయ్య



బ్రహ్మంగారిమఠం : మండలంలోని ప్రభు త్వ పాఠశాలల్లో, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నామని ఎంఈఓ పుల్లయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మండలంలో విద్యాశాఖ తీరుతెన్నుల గురించి వివరించారు.

ప్రశ్న: బి.మఠం ఎంఈఓగా ఎప్పుడు బాధ్యతలు చేపట్టారు ?

జ : 2017 మార్చి 26వ తేదీ బాధ్యతలు చేపట్టాను.

ప్రశ్న: మండలంలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయి ? ఎంత మంది విద్యార్థులు చదువుకుంటున్నారు ?

జ : ప్రాథమిక పాఠశాలలు 50, ప్రాథమికోన్నత పాఠశాలలు 4, కస్తూర్బాపాఠశాల, గురుకుల పాఠశాలలు ఉన్నాయి. 4556 మంది విద్యార్థులు చదుకుంటున్నారు.

ప్రశ్న : పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రతను చేపడుతున్నారా ?

జ : ప్రధాని ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద ప్రతి శుక్రవారం పరిసరాలను పరిశుభ్రత పాటిస్తున్నాం.

ప్రశ్న: పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయా ?

జ : కొన్ని పాఠశాలల్లో మాత్రమే మౌలిక వసతులు ఉన్నాయి, చెంచయ్యగారిపల్లె పాఠశాలలో ప్రహరీ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రశ్న: పాఠ్యపుస్తకాలు అన్ని పాఠశాలలకు అందించారా ?

జ : జిల్లా నుంచి వచ్చిన పాఠ్యపుస్తకాలు అన్ని పాఠశాలలకు అందించాం.

ప్రశ్న: ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల విద్యను బోధిస్తున్నారా ?

జ : ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లవిద్యను బోధిస్తున్నారు.

ప్రశ్న: మొక్కలు నాటే కార్యక్రమం ఏమైనా చేపట్టారా ?

జ : ఇటీవల వనం మనం కార్యక్రమం కింద ప్రతి పాఠశాలలో మొక్కలు నాటించాం.

ప్రశ్న: ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు ఏ విధంగా విద్యను బోధిస్తున్నారు ?

జ : ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత పాఠశాల ఉందని, ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేస్తున్నాం. ప్రతి బుధవారం ఫిజియోథెరపీ కూడా చేయిస్తున్నాం.

ప్రశ్న: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా ?

జ : ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తున్నారు, వారంలో నాలుగు రోజులు పాఠశాలలను తనిఖీ చేస్తున్నాం.

ప్రశ్న: ఎస్ఎంసీ సమావేశాలు జరుగుతున్నాయా ?

జ : స్కూల్‌కమిటీ సమావేశాలు ప్రతి నెలా జరుగుతున్నాయి.

ప్రశ్న: డిజిటల్ క్లాసులు నిర్వహిస్తున్నారా ?

జ : మండలంలోని కె.బసవాపురం, మల్లెపల్లె ప్రాథమిక పాఠశాలల్లో డిజిటల్ క్లాసులు బోధించాలని జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపాం.

ఉంటామయ్యా...ఉండ్రాలయ్యా...





మైదుకూరులో ఊరేగుతున్న భారీ వినాయకుడు, గ్రామోత్సవంలో వేషధారణలు



కుందూనదిలో నిమజ్జనం చేస్తున్న దృశ్యం

మైదుకూరు : వినాయక చవితి సందర్భంగా మైదుకూరులో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహంను మంగళవారం రాత్రి నిమజ్జన వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని మాదన్నవీధిలో దాదాపు 20 అడుగల మేర ఈశ్వరుని ఒడిలో కూర్చున్న వినాయక విగ్రహను ఏర్పాటు చేశారు. గత నాలుగు రోజులుగా పూజలు చేపట్టి 5వ రోజు అయిన మంగళవారం రాత్రి పట్టణంలో ప్రత్యేక వాహనంలో గ్రామోత్సవం నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై సాగిన అనంతరం చాపాడుమండలంలోని కుందూ నదిలో నిమిజ్జనం చేశారు. కాగా గ్రామోత్సవంలో విచిత్ర వేషాదారణలతో, బ్యాండు వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

దువ్వూరు మండలంలో..

దువ్వూరు: వినాయక చవితి సందర్భంగా మండలంలోని పెద్దజొన్నవరం గ్రామంలో అయిదు రోజులపాటు వినాయక విగ్రహాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం నిమజ్జనం సందర్భంగా గ్రామంలోని విగ్రహాలను డప్పు వాయిద్యాల మధ్య ఊరేగిస్తూ యువకులు, గ్రామస్థులు రంగులు చల్లుకుంటూ ఉంటామయ్యా ఉండ్రాలయ్యా అంటూ కుందూనదిలో నిమజ్జనం చేశారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మైదుకూరు : తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు మంగళవారం డీఈఈ కార్యాలయంలో సమ్మె నోటీసును అందచేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాయకులు కొండారెడ్డి, సురేష్‌బాబు, రామక్రిష్ణారెడ్డి, సుబ్బారావు, రామమోహన్, నాగసుబ్బయ్య తదితరులు కలసి కార్యాలయానికి చేరుకొని అధికారి వెంకట సుబ్బయ్యకు సమ్మె నోటీసును అందచేశారు. విద్యార్హత, వయస్సుతో నిమిత్తం లేకుండా కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలని లేదా విలీనం చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికులకు 10లక్షల రూపాయల నష్టపరిహారం, కుటుంబసభ్యులకు ఉద్యోగం కల్పించాలని తదితర డిమాండ్లతో పలుమార్లు ఆందోళన చేసినా పట్టించుకోకపోవడంతో సెప్టెంబర్ 20 తరువాత ఏక్షణమైనా సమ్మెలో దిగుతామని వినతిపత్రంలో పేర్కొన్నారు.



విద్యుత్‌శాఖ అధికారికి వినతిపత్రం అందచేస్తున్న కార్మిక నాయకులు

నష్టపరిహారం పెంచాలని వినతి

జమ్మలమడుగు: జమ్మలమడుగు-ముద్దనూరు నాలుగు రోడ్ల విస్తరణలో భాగంగా పట్టణంలోని పాత బస్టాండు మొదలుకుని ప్రొద్దుటూరులోని ఆర్అండ్‌బీ బంగ్లా వరకు వాణిజ్య సముదాయాలు, స్థలాలు కోల్పోతున్న బాధితులు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. మంగళవారం ఆ సందర్భంగా ఆర్డీవో కార్యాలయ ఆవరణంలో రోడ్డు విస్తరణలో భాగంలో ఆస్తులు కోల్పోతున్న బాధితులు విలేకరులతో మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఒక సెంటు స్థలానికి రూ.10.20 లక్షలు నష్టపరిహారం చెల్లిస్తుందని హామీ ఇచ్చిందన్నారు. ప్ర స్తుతం ఒక సెంటు స్థలానికి రూ.4.30 ల క్షలు చెల్లించడం అన్యాయమన్నారు.

పచ్చదనం, పరిశుభ్రతతో మానవ మనుగడ



పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

బద్వేలు : భూమిపై జీవి మనుగడ కొనసాగాలంటే పచ్చదనం, పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, ఇవి రెండూ మానవ అభివృద్ధికి ప్రతీకలని బిజివేముల వీరారెడ్డి డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రామలక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో ఎన్‌ఎస్ఎస్, ఎన్‌సిసి సంయుక్తంగా పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీజీ కలలుకన్న స్వచ్ఛభారత్ ను రూపొందించడానికే ప్రతి ఒక్క విద్యార్థిగా విధిగా పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. కళాశాలను హరితవనంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు శ్రమధానంతో కళాశాల ఆవరణలో కలుపుమొక్కలను పీకేసి, పరిసరాలను శుభ్రంగా మార్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్ఎస్ సమన్వయకర్తలు జివి రాఘవరెడ్డి, వెంకటసుబ్బయ్య, ఎన్‌సిసి సమన్వయకర్త పి. హరినాథ్‌రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'టీడీపీ పాలనలో బలిజలకు, బీసీలకు మొండిచెయ్యి'

పోరుమామిళ్ల : తెలుగుదేశం ప్రభుత్వం బలిజ కులస్థులకు, బీసీలకు మొండిచెయ్యి చూపిందని నియోజకవర్గ బలిజ సంఘం అధ్యక్షుడు రుద్ర శ్రీకాంత్ రాయల్ పేర్కొన్నారు. టీడీపీ అభ్యర్థులను ప్రకటించడంపై ఆయన మండిపడ్డారు. టీడీపీకి బలిజకులస్థులు, బీసీలు మాత్రమే నిజమైన ఓటుబ్యాంకు అని, అటువంటి వారికి 7మండలాల్లో ఒక్క అధ్యక్ష పదవి కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. నియోజకవర్గంలో 35వేల మంది బలిజ కులస్థులు ఉన్నారని పేర్కొన్నారు. అటువంటి వారికి బద్వేలు మున్సిపాలిటీ తప్ప ఏఒక్క స్థానం కేటాయించలేదన్నారు. పోరుమామిళ్ల, కలసపాడు మండలాల్లో ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవచేసిన బలిజ కులస్థులు ఉన్నారని, వారిని విస్మరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

వరకట్నం కేసులో ఇద్దరికి రిమాండ్

పోరుమామిళ్ల : మండలంలోని రంగసముద్రం పంచాయతీ పరిధిలోని గిరినగర్ కాలనీకి చెందిన ముత్యాల ప్రసాద్ కుమార్తె సునందినిని ఆమె భర్త, బావలు అదనం కట్నం కోసం వేధించినట్లు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. ఈ కేసులో సునందిని భర్త, బావలను అరెస్ట్‌చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఆయన తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీ.. వ్యక్తికి గాయాలు

పోరుమామిళ్ల : ఈనెల 27వ తేదీ రాత్రి రెడ్డికొట్టాలకు వెళ్లే దారిలో గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో బాలరాజుపల్లెకు చెందిన వెంకటసుబ్బారెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన అతనిని బంధువులు చికిత్స నిమిత్తం తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రొద్దుటూరు అర్బన్: ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు కార్యాలయంలోని సభాభవనంలో జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి తెలిపారు. ఇందులో 67 అంశాలపై చర్చించి తీర్మానిస్తామన్నారు.

వైసీపీ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలవండి

● ఎమ్మెల్యే రాచమల్లు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్: ఒక్క నంద్యాల ఉప ఎన్నికల్లో ఓడగానే వైసీపీ మూతపడుతుందని మాట్లాడేవారు 2009-2014 వరకు రాష్ట్రంలో జరిగిన 52 ఉప ఎన్నికల్లో టీడీపీ ఒక్కస్థానం గెలవలేదని, మరి టీడీపీ ఎన్నిసార్లు మూతపడిందో తెలపాలని మంత్రులు ఆదినారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ప్రశ్నలు సంధించారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామన్నారు. ఒక్క హింసాత్మక ఘటన చోటు చేసుకోకుండా ఎన్నికలు పూర్తి చేసినందుకు ప్రభుత్వ అధికారులకు అభినందనలన్నారు. ప్రత్యేకించి నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ ఓట్లేసిన 70 వేల మంది ఓటర్లకు కృతజ్ఞతలన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ విజయానికి విచ్చలవిడిగా రూ.200 కోట్లు డబ్బు వెదజల్లడం తల్లిదండ్రులు లేని పిల్లలనే సానుభూతి, ఓటేయకుంటే అభివృద్ధి ఆగిపోతుందనే బ్లాక్‌మెయిలింగ్‌లకు నంద్యాల ఓటర్లు టీడీపీ గెలిపించారన్నారు. 2004లో 294 సీట్లకు 47 స్థానాల్లో టీడీపీ గెలిచి కేవలం 16 శాతం మాత్రమే విజయం పొందారన్నారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రజావిజయంగా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా తీర్పు అన్నట్లు మాట్లాడుతున్న వారు ప్రజాస్వామ్యం అనే మాటను ఉచ్చరించడానికి అర్హత లేని వాళ్లన్నారు. వరదరాజులరెడ్డి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా ఓడినా 2019లో మళ్లీ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటమితో అల్లాడుతూ కోరుతున్నాడన్నారు. ఉప ఎన్నికలో ఏ కారణాలతో టీడీపీ నంద్యాల్లో గెలిచిందో నంద్యాల ప్రజలతోపాటు రాష్ట్రం మొత్తం పరిశీలించిందన్నారు. నిజంగా టీడీపీకి, చంద్రబాబుకు దమ్ము, ధైర్యం ఉంటే వైసీపీ నుంచి వచ్చిన 21 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలని, అప్పుడు టీడీపీని ప్రజలు విశ్వసిస్తున్నారని నమ్ముతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పదవులకు రాజీనామాలు చేసి స్వతంత్రం ఎమ్మెల్యేలను గెలిపించుకున్న చరిత్ర ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని రాచమల్లు పేర్కొన్నారు. ఆఖరికి కొడుకు కూడా ప్రత్యక్ష ఎన్నికల్లో గెలువలేడని ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రిని చేయించుకున్న దౌర్భాగ్యం చంద్రబాబునాయుడిదేనని విమర్శించారు. ఈ సమావేశంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు చిప్పగిరి ప్రసాద్, చేనేత సెల్ అధ్యక్షులు బీఎన్ఆర్, మాజీ జెడ్పీటీసీ వెల్లాల భాస్కర్, వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్షావలి, మాజీ సర్పంచ్ నశ్యం శ్రీను, పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తా - మున్సిపల్ చైర్మన్


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రఘు

ప్రొద్దుటూరు టౌన్: ఎందరో కవులు, కళాకారులకు పట్టణం ప్రసిద్ధి చెంది కవులకానాచిగా గుర్తింపు పొందిందని, తెలుగుభాషాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి తెలిపారు. మంగళవారం తెలుగుభాషా దినోత్సవంను పురస్కరించుకుని తెలుగు రక్షణ వేదిక ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి 154 జయంతి మాతృభాష దినోత్సవంను గాంధీ పార్కులో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆసం రఘురామిరెడ్డి మట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల విద్యార్థుల్లో భాషాభిమానం పెంపొందించడానికి కవులను సత్కరిస్తామన్నారు. పార్కులోని తెలుగుతల్లి విగ్రహానికి త్వరలో మండపం, ప్రహరి నిర్మించి సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కమిషనర్ శేషన్న మాట్లాడుతూ మాతృమూర్తిని, మాతృభాషను మరువరాదన్నారు. తెలుగుభాషాభివృద్ధికి కృషి చేసిన మహనీయుల భావాలను మరువరాదన్నారు. రచయిత జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ తెలుగుభాషను విస్మరిస్తే తెలుగుజాతి అంతరిస్తుందని, తెలుగుభాష వైభవానికి మన వంతుగా కృషి చేయాలని కోరారు. ప్రాచీన సాహిత్యానికి కడపజిల్లా పునాది అని, పెద్దన్న, పోతన, అన్నమయ్యల పుట్టినిల్లు కడపజిల్లా అని వారిని స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌బాబు, డాక్టర్ సుబ్బరాయుడు, కవి జి.చంద్రాయుడు, సాధు గోపాలకృష్ణ, జేవీవీ జిల్లా అధ్యక్షుడు ఆరవేటి చంద్రశేఖర్, తవ్వా సురేష్, విద్యార్థి భాస్కర్‌రెడ్డి, ఆర్వై కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

1న మిలీనియం మార్చ్‌ను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న శ్యాంసుందర్‌రెడ్డి

ప్రొద్దుటూరు టౌన్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక ఆర్థిక భద్రత లేకుండా చేస్తున్న సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించాలని సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహిస్తున్న మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సాయంత్రం ఏపీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004 అక్టోబరులో రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలలో చేరిన వారికి సీపీఎస్ విధానం వర్తిస్తుందన్నారు. ఈ పెన్షన్ విధానం ఉద్యోగులకు శాపంగా మారిందని, సీపీఎస్ పేరుతో జీతాల నుంచి పదిశాతం డబ్బులను ప్రతినెల ఉద్యోగుల నుంచి వసూలు చేస్తున్నారన్నారు. వసూలు చేసిన డబ్బులకు జవాబుదారి తనం లేదన్నారు. రాష్ట్రంలో రెండు లక్షలు, దేశంలో 20 లక్షల మంది సీపీఎస్ పరిధిలో ఉన్నారన్నారు. అయిదు సంవత్సరాలు పనిచేసిన ప్రజాప్రతినిధులకు శాశ్వతంగా పెన్షన్ చెల్లిస్తున్న ప్రభుత్వం 30 యేళ్లు ఉద్యోగం చేసి వారికి పెన్షన్ లేకుండా చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మునివర్ధన్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కళావతి చిన్నలక్ష్మికి పురస్కారం


కళావతి చిన్నలక్ష్మికి గిడుగు భాషాపురస్కారం అందిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్: నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ కళావతి చిన్నలక్ష్మికి గిడుగు భాషా పురస్కారం లభించింది. గిడుగు రామమూర్తి 154వ జయంతిని పురస్కరించుకుని మొల్లసాహితీపీఠం ఆధ్వర్యంలో తెలుగుభాషకు చేసిన సేవలకు గుర్తింపుగా గిడుగు పురస్కారం ప్రశంసాపత్రం ఇస్తున్నట్లు మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు, కార్యదర్శి డాక్టర్ చంద్రప్రసాద్ తెలిపారు. కళావతి శతాధిక కవి సమ్మేళనంతోపాటు తెలుగుభాష, సంస్కృతి, సంప్రదాయాల గొప్పదనాన్ని చాటిచెప్పేలా కార్యక్రమాలు నిర్వహించారు.

ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలుగా పదోన్నతులు కల్పించండి

ప్రొద్దుటూరు అర్బన్ : ప్రొద్దుటూరు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల్లో నాలుగు ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ల ఖాళీలున్నాయని, సీనియార్టీబట్టి ఎస్టీటీలకు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలుగా పదోన్నతి కల్పించాలని యూటీఎఫ్ అధ్యక్షులు రవీంద్రుడు డిమాండ్ చేశారు. మంగళవారం చైర్మన్ ఆసం రఘురామిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. స్థానిక మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల్లో నాలుగు ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ల ఖాళీలను భర్తీ చేసి బాలికా విద్యను ప్రోత్సహించాలన్నారు. హోమస్‌పేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో బాలుర కంటే అధికంగా బాలికలను పాఠశాలలో చేర్పించి బాలికా విద్యను ప్రోత్సహిస్తున్నామని ఆ పాఠశాలకు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టును మంజూరు చేసి అక్కడ సీనియార్టీ ఉన్న ఎస్టీటీలకు పదోన్నతిపై ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టు ఇవ్వాలని రవీంద్రుడు కోరారు.

అవీ.. ఇవీ..

ఘనంగా మాతృభాష దినోత్సవం


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్: గిడుగు రామమూర్తి పంతులు జయంతిని మంగళవారం మీనాపురం మండల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ నాగిరెడ్డి మాట్లాడుతూ దేశభాషలందు తెలుగులెస్స అని శ్రీకృష్ణ దేవరాయలు తెలుగుభాషను కీర్తించారని, మాతృభాషను మరువవద్దని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు గజ్జల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవహారిక తెలుగుభాషను ప్రాచుర్యంలోకి తెచ్చిన గిడుగు రామమూర్తి జయంతిని మాతృభాష దినోత్సవంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. మాతృభాషపై పట్టు సాధిస్తే పరిభాషలను సులభంగా నేర్చుకోవచ్చన్నారు. పూజారి ప్రసాద్, అంగన్వాడీ వర్కర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రొద్దుటూరు టౌన్: దివ్యాంగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల హక్కుల పోరాట సమితి కన్వీనర్ అఫ్జల్, జిల్లా గౌరవాధ్యక్షుడు చలపతి తెలిపారు. శిక్షణ కాలం మూడు నెలలు ఉంటుందని, శిక్షణ అనంతరం స్వయం ఉపాధికి బ్యాంక్ ద్వారా రుణాలు మంజూరు చేయిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న దివ్యాంగులకు కడప శ్రీలక్ష్మి ఆన్‌లైన్ సెంటర్ వారు ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, మెడికల్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు, 10వ తరగతి సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, 6 ఫోటోలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చిన్నసుబ్బయ్యయాదవ్, నగర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్, శివారెడ్డి, ఖాజామొహిద్దీన్, అంజి, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

ప్రొద్దుటూరు టౌన్: హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని ఆర్ఎస్‌పీఈఈ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.గోపాలరెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జయంతిని ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఒలంపిక్స్‌లో వరుసగా మూడు బంగారు పతకాలను సాధించి దేశ ఖ్యాతిని పెంచారన్నారు. ఆ మహనీయుడి చరిత్రను పాఠ్యాంశంగా చేసి క్రీడాస్ఫూర్తిని పెంచాలన్నారు.

భావ వ్యక్తీకరణతోనే మెరుగైన ఉపాధి

ప్రొద్దుటూరు టౌన్: భావవ్యక్తీకరణతో ఉపాధి అవకాశాలు పొందవచ్చని విజయవాడ కేఎల్ యూనివర్శిటీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఇమ్రాన్ పేర్కొన్నారు. వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడలేకపోవడం వలన మంచి ఉద్యోగాలను పొందలేకపోతున్నారన్నారు. ఇంగ్లీష్ దినపత్రికలు చదవడం, ఇంగ్లీషు వార్తలు వినడం ద్వారా వక్తృత్వ పోటీల్లో పాల్గొనడం, గ్రూప్ డిస్కషన్ ద్వారా తమ భావాలను ఇంగ్లీషులో వ్యక్తం చేయాలన్నారు. భావవ్యక్తీకరణకు అవసరమైన విధి విధానాల గురించి వివరించారు. చక్కటి భావాలను వ్యక్తం చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ జగదీశ్వర్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ భార్గవరామ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

ప్రొద్దుటూరు టౌన్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. మంగళవారం పీడీ అహమ్మద్‌బాషా ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, 100 మీటర్ల రన్నింగ్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీలను కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, కరస్పాండెంట్ బసిరెడ్డి వీరకల్యాణిరెడ్డిల పర్యవేక్షణలో నిర్వహించామని ప్రిన్సిపాల్ వీరసుదర్శన్‌రెడ్డి తెలిపారు.

బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ కట్

చిన్నమండెం: విద్యుత్ వినియోగదారులు ఆగస్టు 31లోగా తమ విద్యుత్ బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సరఫరా కట్ చేస్తామని చిన్నమండెం మండల లైన్ఇన్స్పెక్టర్ రమణ తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ మేరకు మండల వ్యాప్తంగా వాహనంలో ప్రచారం చేస్తున్నారు. వ్యవసాయ సంబంధిత బకాయిలు రూ.10 లక్షలు, గృహ అవసరాలకు సంబంధించి 4 నుంచి రూ.5 లక్షల దాకా ఉందని తెలిపారు.

భక్తిభావంతో చవితి ఉత్సవాలను జరుపుకోవాలి

రాయచోటిటౌన్: ప్రజలు, ఉత్సవ కమిటీల సభ్యులు వినాయక చవితి ఉత్సవాలను భక్తిభావంతో జరుపుకోవాలని టీడీపీ నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని గాలివీడు మార్గంలో ఉన్న ప్రసన్నాంజనేయస్వామి వీధి, బోస్‌నగర్, ఎంపీ పాలకొండ్రాయుడు వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేస్త్రీ సుబ్బయ్య, గిరి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆయా విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు వడ్డించారు. అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా భక్తిభావంతో వినాయకుడికి పూజలు నిర్వహించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా ఊరేగింపు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నేరు రామాంజినేయులు, బడిశెట్టి రవి, మడితాటి కిరణ్‌రెడ్డి, వాటర్‌కిశోర్, టీఎన్ఎస్ఎఫ్ శివ, ఆనంద్, శేఖర్, వాకా పవన్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

గాలివీడులో...: మండలంలోని వెలిగల్లు ప్రాజెక్టుతో పాటు గ్రామాల్లోని వివిధ చెరువుల్లో గణనాధుల నిమజ్జనాన్ని ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వెలిగల్లు ప్రాజెక్టులోకి కడప జిల్లాతో పాటు గాలివీడు మండల సమీపంలోని చిత్తూరు, అనంతపురం జిల్లా సరిహద్దు మండలాల నుంచి అత్యధికంగా నిమజ్జనానికి గణనాధులను తీసుకొచ్చారు. నూలివీడు పంచాయతీ కొత్తబండివాండ్లపల్లెలో గణనాధుల నిమజ్జనం సందర్భంగా యువకులు తాడులాగుడు, ఉట్టి కొట్టడం వంటి వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహించారు.

లక్కిరెడ్డిపల్లెలో...: మండలంలోని అనంతపురం, చౌటపల్లె, లక్కిరెడ్డిపల్లె, దిన్నెపాడు గ్రామాల్లో గణనాధుని నిమజ్జనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. యువకులు ఉత్సాహంతో రంగులు చల్లుకుంటూ జానపద చెక్కభజనలతో ఊరేగింపులు చేశారు. మూడు రోడ్ల కూడలిలో పవన్‌కళ్యాణ్ కమిటీ రాహుల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లెలో...: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు భక్తులు వినాయక నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. ఉండ్రాలయ్యా ఇక ఉంటామయ్యా అంటూ నీటిలో ముంచి గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. మండలంలోని పెద్దజంగంపల్లె, బండకాడ దళితవాడ, యడబల్లె, మోటకట్ల, దేవపట్ల, మండల వ్యాప్తంగా పలు చోట్ల వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పెద్దజంగంపల్లెలో పవన్‌కుమార్ రూ. 10,500తో గణపతి లడ్డును దక్కించుకున్నారు.

చిన్నమండెంలో...: మండలంలోని నడిగడ్డపల్లె, కేశాపురం దేవలంపేట, కలిబండ పంచాయతీల్లోని కుగ్రామాలలో ఏర్పాటు చేసిన దాదాపు 10 వినాయక విగ్రహాలకు మంగళవారం నిర్వహించిన నిమజ్జన సంబరాలు అంబరాన్ని తాకాయి. యువకులు, మహిళలు, పిల్లలు, పెద్దలు వెంట రాగా మహిళలు భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండిపల్లె నాగిరెడ్డి జలాశయంలో నిమజ్జనం చేశారు.



చౌటపల్లెలో వినాయక ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం.. చెక్కభజన చేస్తున్న కళాకారులు





నడిగడ్డపల్లెలో వినాయక నిమజ్జన ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం









రాయచోటి బోస్‌నగర్‌లో భక్తులకు అన్నదానం చేస్తున్న సుగవాసి ప్రసాద్‌బాబు.. గాలివీడు మండలం కొత్తబండివాండ్లపల్లెలో తాగులాగుడు, ఉట్టి కొట్టే పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం.. పెద్దజంగంపల్లెలో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపు దృశ్యం

వందశాతం సబ్సిడీతో అలసందలు, ఉలవలు

లక్కిరెడ్డిపల్లె: వందశాతం సబ్సిడీతో అలసందలు, ఉలవలు, పెసలు, మినుములు అందిస్తున్నట్లు ఏడీఏ దివాకర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మధ్యన కురిసిన వర్షాలు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి అనువుగా ఉందని, ప్రభుత్వం లక్కిరెడ్డిపల్లె డివిజన్ పరిధిలో 1200 క్వింటాళ్ల అలసందలు, 845 క్వింటాళ్ల ఉలవలు, 50 క్వింటాళ్ల మినుములు, 25 క్వింటాళ్ల పెసలు మంజూరు చేసిందన్నారు. పూర్తిగా వేరుశనగ విత్తనకాయలు తీసుకోని రైతులకు ముందు ప్రాధాన్యత ఇస్తామన్నారు. బయోమెట్రిక్ విధానంతో విత్తనాలను పంపిణీ చేస్తామన్నారు. అవసరమున్న రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బీసీ సంఘాల బలోపేతానికి కృషి చేయండి

లక్కిరెడ్డిపల్లె: బీసీ సంఘంలోని అన్ని కులాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఆవులకుంట రమణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ కమిటీని ఈనెల 31వ తేదీన లక్కిరెడ్డిపల్లెలో నిర్వహిస్తున్నామని, బీసీ సంఘంలోని అన్ని కులాలు హాజరుకావాలన్నారు. బీసీ కులాలకు అన్యాయం జరుగుతోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని, బీసీలకు రావాల్సిన నిధులు పక్కదారి పడుతున్నాయని, అందరం కలిసికట్టుగా కమిటీని ఏర్పాటు చేసుకుని సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అంగన్వాడీ కేంద్రాల రికార్డులు సక్రమంగా ఉండాలి

రాయచోటిటౌన్: చిన్నపిల్లలకు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించే అంగన్వాడీ కేంద్రాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని లక్కిరెడ్డిపల్లె సీడీపీవో రెడ్డిరమణమ్మ పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల తనిఖీలో భాగంగా మంగళవారం ఆమె ఆవులవాండ్లపల్లె, రెడ్డివారిపల్లె, మాసాపేట-3, పెంట మాదిగపల్లె, మేదరవీధి, మహబూబ్‌నగర్, కొత్తపల్లె, మహమ్మద్‌పురా మసీదు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతిరోజు పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు అందజేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అలాగే కేంద్రంలో ఒకరోజు మధ్యాహ్న భోజనం కింద పప్పు, అన్నంతో పాటు సాంబారు, ఆకు కూరలతో కూడిన పౌష్టికాహారం, కోడిగుడ్లు, పాలు క్రమం తప్పకుండా అందజేయాలని సూచించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న సీడీపీవో

నంద్యాల గెలుపుతో మురిసిపోవాల్సిన పని లేదు

రామాపురం: రాష్ట్రంలోని 175 అసెంబ్లీల్లో నంద్యాల ఒకటని, దాని ఉప ఎన్నిక గెలుపును చూచి టీడీపీ మురిసిపోవాల్సిన పనిలేదని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సూరం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అధికార దుర్వినియోగం చేసి కోట్ల రూపాయలు ఖర్చు చేసి క్యాబినేట్ మంత్రులను గల్లీగల్లీకి నియమించి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి గ్రామస్థాయి చోట మోటా నాయకులను ప్రబోలపెట్టి తెచ్చుకున్న విజయమన్నారు. భూమా నాగిరెడ్డి కుటుంబంపై కొంత సానుభూతి పని చేసిందన్నారు. నిజంగా రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓటర్లు తీర్పు ఇచ్చినట్లయితే వైసీపీ గుర్తుపై గెలిచిన 20 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రజానీకం టీడీపీ అవినీతి పాలనను చూస్తున్నారని, 2019 ఎన్నికల్లో టీడీపీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. శిల్పా మోహన్‌రెడ్డి కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందన్నారు. సమావేశంలో చిట్లూరు ఎంపీటీసీ శివశంకర్, వెంకటసుబ్బారెడ్డి, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ నేతలు

శ్రీకాంత్‌రెడ్డి తప్పుడు ప్రకటనలు మానుకోవాలి

రాయచోటిటౌన్: అబద్దాల శ్రీకాంత్‌రెడ్డి ఇకనైనా తప్పుడు ప్రకటనలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, టీడీపీ మండల అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి సైకం రమేష్‌రెడ్డి, సంబేపల్లె టీడీపీ అధ్యక్షుడు చిన్నరెడ్డెయ్య యాదవ్, దుద్యాల టీడీపీ నాయకుడు కోటిరెడ్డి, టీడీపీ జిల్లా కోశాధికారి సుబ్బయ్యనాయుడు, సాంస్కృతి విభాగం అధ్యక్షుడు గ్రంధే గంగాధర్ హితవు పలికారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ 2019లో జరిగే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో టీడీపీ జెండా రెపరెపలాడుతుందని, 175 సీట్లు టీడీపీకే దక్కుతాయన్నారు. వైసీపీ గంప ఖాళీ కావడం ఖాయమని జోష్యం చెప్పారు. ఇప్పటికైనా ప్రజలను మభ్యపెట్టే మాటలు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు బసయ్య, సహదేవరెడ్డి, సంబేపల్లె రైతు నాయకుడు మధుసూదన్‌రెడ్డి, టీడీపీ నాయకుడు సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

రేపు సీతారామస్వామి ఆలయ ఆరాధనోత్సవం

కలసపాడు : మండల కేంద్రమైన కలసపాడులోని సగిలేటి ఒడ్డున ఆహ్లాదకర వాతావరణంలో వెలసిన సీతారామస్వామి ఆలయ 74వ ఆరాధనోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు సీతారామిరెడ్డి, రామసుబ్బారెడ్డిలు తెలిపారు. ఈఆరాధనోత్సవంలో పూజా కార్యక్రమాలు, భజనలు, సాయం త్రం భజన పోటీలు ఉంటాయన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఎమ్మెల్యే తీరు పార్టీకి నష్టం... విజయమ్మ

బద్వేలు : బద్వేలు నియోజకవర్గ ఎమ్మెల్యే జయరాములు వ్యవహరిస్తున్న తీరు పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని, కార్యకర్తలు మనస్తాపానికి గురవుతున్నారని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి బిజివేముల వీరారెడ్డి హయాం నుంచి 30సంవత్సరాలపాటు టీడీపీని నమ్ముకొని కష్టపడి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే జయరాములు వైసీపీ నుంచి వచ్చినప్పటికీ ఆపార్టీలో ఉండే కార్యకర్తలకు మాత్రమే న్యాయం చేస్తున్నారు తప్ప, టీడీపీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయడం లేదని ఆమె ఆరోపించారు. టీడీపీ అంటే క్రమశిక్షణకు మారుపేరని, కష్టపడి పనిచేసేవారికి టీడీపీలో పదవులు కల్పించాలని ఆమె అన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన నాయకులకు సభ్యత్వ నమోదు లేకున్నా వారికి పదవులు కేటాయించారని, ఈవిషయం జిల్లా అధ్యక్షుడు, జిల్లా మంత్రి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే ఇదే తీరును ప్రవర్తిస్తే పార్టీకి తీవ్రనష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా పార్టీ అధినేతలు పార్టీని నమ్ము కున్న కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, వారికి న్యాయం చేయాలన్నారు. ఎంపీపీ బైసాని ప్రతాప్‌రెడ్డి, టీడీపీ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఎల్లారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రంతూ, గోడి రమణారెడ్డి, సర్పంచ్ రమణారెడ్డి, దుగ్గిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, హాజరైన కార్యకర్తలు

సొంతపార్టీ నాయకులకు రక్షణ కరువు : 30 ఏళ్ల నుంచి పార్టీలో పనిచేస్తూ, సర్పంచ్ స్థాయి నుంచి ఎంపీపీ పదవిని చేపట్టి, పార్టీ అభివృద్ధికోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాపై ఎమ్మెల్యే జయరాములు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటని ఎంపీపీ బైసాని ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలపరిషత్తు కార్యాలయం ఎదుట ఉన్న రూముల ఆక్రమణలకు పాల్పడుతున్నామని ఫిర్యాదు చేశారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం నియమనిబంధనల ప్రకారమే బాడుగలకు ఇచ్చామన్నారు. ఇందులో ఎలాంటి స్వార్థంకు పాల్పడలేదని, డబ్బులు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడే వారిని ఇబ్బందులకు గురిచేస్తే.. పార్టీ అభివృద్ధి కష్టతరంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే తనపై ఇలాంటి ఆరోపణలు చేస్తే పార్టీకి, ఎంపీపీ పదవికి రాజీనామా చేస్తానని ఆయన అన్నారు.

ఒక టీకాతో రెండు వ్యాధులు దూరం

పోరుమామిళ్ళ : ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరమవుతాయని టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ఇన్‌చార్జి వైద్యాధికారి శివక్రిష్ణ, సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ చిత్తా సునందారెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్లో 1530 విద్యార్థినీ విద్యార్థులకు ఎంఆర్‌టీకా వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 15సంవత్సరాల లోపు పిల్లలందరూ ఈటీకా వేయించుకోవడం వల్ల రూబెల్లా, తట్టు వంటి ప్రాణాంతక వ్యాధులు దరిచేరవన్నారు. కార్యక్రమంలో విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయండి

గోపవరం : పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు రవిశంకర్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. మంగళవారం పీఆర్‌టీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఉద్యోగులకు జీవిత భద్రత లేకుండా పోతుందన్నారు. పాత పెన్షన్ ద్వారా ఉద్యోగులు పొందే గ్రాడ్యువిటీ పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్, కమ్యుటేషన్ లు ఈ కొత్తపెన్షన్ విధానం ద్వారా ఉద్యోగులు కోల్పోయారన్నారు.

నేడు బండలాగుడు పోటీలు

బద్వేలు : వరసిద్ధి వినాయక చవితి 3వ వార్షికోత్సవ సందర్భంగా పట్టణంలోని సిద్దవటం రోడ్డులో రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మొట్టమొదటిసారిగా సీనియర్ విభాగం బండలాగుడు పోటీలను ఎన్జీఓకాలనీలో మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహిస్తున్నారు. మొదటి బహుమతి రూ. 50,116, ద్వితీయ బహుమతి రూ.35,116, తృతీయ బహుమతి రూ.20,116, నాలుగో బహుమతి రూ.10,116 ఉంటాయని ఉత్సవ కమిటీవారు పేర్కొన్నారు.

ఉక్కుపరిశ్రమ కోసం రాజకీయాలకు అతీతంగా పోరాడాలి



దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న విజయకుమార్

బద్వేలు టౌన్ : జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం రాజకీయాలకు అతీతంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్టీఎఫ్ కన్వీనర్ విజయకుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఆర్టీఎఫ్, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో 24గంటల దీక్షలను రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వీనర్ విజయకుమార్, కోకన్వీనర్ ఓబుళరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన చట్టంలో పొందుపరిచిన ప్రకారం జిల్లాలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉన్నప్పటికీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రజాసంఘాలు, దళిత సంఘాలు, రాజకీయపార్టీలు కలిసి ఉక్కుపరిశ్రమను ఏర్పాటుకు ఉద్యమించాల్సి అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చిన్ని, రెడ్డెప్ప, భరత్, సీఐటీయూ నాయకులు రమణ, చాంద్‌బాషా, ఎస్ఎఫ్ఐ నాయకులు గోపి, సునీల్ పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు... కేసు నమోదు

పోరుమామిళ్ళ : అదనపు కట్నం కోసం వేధించినందుకు రామాంజనేయులు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. పోరుమామిళ్ళ మండలం కమ్మవారిపల్లెకు చెందిన యాగంటి బాలరంగమ్మను గోపవరం మండలం శ్రీనివాసపురానికి చెందిన రామాంజనేయులకు నాలుగేళ్ల క్రితం వివాహం అయింది. వివాహ సమయంలో రూ.5లక్షల కట్నం, 15 తులాలు బంగారు కానుకలుగా ఆమె తల్లిదండ్రులు ఇచ్చారు. వీరికి ఒక కుమార్తె సంతానం. ప్రస్తుతం బాలరంగమ్మ గర్భిణీ కావడంతో పుట్టింట్లో ఉండిపోయింది. ఇదే అదనుగా చూసుకొని రామాంజనేయులు అదనపు కట్నం కోసం వేధించడంతో బాలరంగమ్మ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

టీడీపీ బలోపేతానికి శాయశక్తులా కృషి

బద్వేలు పట్టణ అధ్యక్షుడు కొంకుల రాంబాబు

బద్వేలు : టీడీపీ కోసం కష్టపడి పనిచేసి పార్టీ అభివృద్ధికి పాటుపడతానిని ఆ పార్టీ బద్వేలు పట్టణ అధ్యక్షుడు కొంకుల రాంబాబు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో టీడీపీ కార్యకర్తలు పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన కొంకుల రాంబాబును ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రాంబాబు మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని చేసిన సేవను గుర్తించి సముచిత స్థానం కల్పించిందన్నారు. గతంలో పార్టీ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేసి బలోపేతం చేశామని ఆయన అన్నారు. నా ఎంపికకు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే జయరాములు సహకరించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొంకుల రమణ, రవి, శ్రీరాములు, కొమ్ము రాజు శ్రీనివాసులు, జమాల్‌బాష, కె.వేణుగోపాల్, క్రిష్ణ, నాగిపోగు ప్రసాద్, సుభాన్ బీ, జకరయ్య, రంగనాయకులు, పశువులేటి రమణయ్య, ప్రతాప్, గాంధీ, తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ పట్టణ అధ్యక్షుడిని సన్మానిస్తున్న కార్యకర్తలు

ముస్లింమైనారిటీల ఆధ్వర్యంలో సన్మానం : టీడీపీ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన కొంకుల రాంబాబును మంగళవారం ముస్లిం మైనారిటీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రాంబాబు నియామకంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ముస్లిం మైనారిటీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్.మహమ్మద్‌గౌస్, ఉర్దూ స్కూలు కమిటీ చైర్మన్ ఎస్. ఖాదర్‌బాష, ఎస్. కరిముల్లా, ఎస్. అంజాద్, బచేమియా, పి.అలంగీర్, రసూల్, ఎస్. సత్తార్ తదితరులు ఉన్నారు.



కొంకుల రాంబాబును సన్మానిస్తున్న ముస్లిం మైనారిటీ నాయకులు

బలిజసేవాసంఘం ఆధ్వర్యంలో... : టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన కొంకుల రాంబాబును మంగళవారం బద్వేలుకు చెందిన బలిజసేవాసంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రాంబాబు ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే జయరాములు, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, వైఈయూ పాలక మండలి సభ్యురాలు ఎన్ డి విజయజ్యోతి, టీడీపీ నేతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బలిజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని, వెనుకబడిన తరగతుల జాబితాలో బలిజలను చేర్చాలని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోనే బలిజలకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బలిజసంఘం నాయకులు బాలనరసింహులు, కొంకుల వెంకటరమణ, పందుగాయల రమణ, కొమ్మురవి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



కొంకుల రాంబాబును సన్మానిస్తున్న బలిజసంఘం నాయకులు

పాముకాటుకు మహిళ మృతి

కాశినాయన : మండలంలోని రెడ్డికొట్టాల గ్రామంలో మంగళవారం పాముకాటుకు గురై ఆదిబోయిన పార్వతమ్మ(60) మృతి చెందింది. గ్రామస్థుల వివరాల మేరకు చిల్లర వ్యాపారం చేసుకునే పార్వతమ్మ ఉదయం కొట్టుతెరిచి పని చేసుకుంటు ఉండగా, అప్పటికే బంకులో ఉన్న నాగుపాము చేతికి కాటు వేసింది. వెంటనే గుర్తించిన గ్రామస్థులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని వీఆర్వో సుధాకర్ సందర్శించి, ప్రభుత్వపరంగా వచ్చే సహాయం కోసం నివేదిక పంపిస్తామని తెలిపారు.

సినిమాగైడ్

బద్వేలు

శేఖర్	: ఆనందోబ్రహ్మ
నౌషాద్	: వీఐపీ-2
లక్ష్మీనరసింహ	: వివేకం

పోరుమామిళ్ళ

వెంకటేశ్వర	: జయ జానకి నాయక
దేశాయి	: నేనే రాజు, నేనేమంత్రి

విలేఖరులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

కడప, రవీంద్రనగర్ : విలేఖరులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత గిరిజనుల హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. స్థానిక డీజీ హెచX పీఎస్ కార్యాలయంలో మంగళవారం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు సమాజంలో జరిగే విషయాలను తెలియజేసే వృత్తిలో వున్నారన్నారు. అలాంటి వారిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. వెంటనే దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే తమ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయపరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

సీనియర్ సివిల్ జడ్జి యు.యు. ప్రసాద్

కడప లీగల్ : విద్యార్థినులు చట్టాలపై అవగాహన కలిగి ఉండి తద్వారా న్యాయపరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యు.యు. ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని కేఎస్ఆర్ అండ్ కేఎస్ఆర్ ఉమన్స్ డిగ్రీ కళాశాలలో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రినిపాల్ పి. సుబ్బలక్షుమ్మ, లెక్చరర్లు ఎం వీరభద్రయ్య, యుగరాణి పాల్గొన్నారు.

ఉన్నత విద్యా ప్రమాణాలు రాయలసీమకు కావాలి

కడప, రవీంద్రనగర్ : ఉన్నత విద్యా ప్రమాణాలు రాయలసీమకు రావాలంటే జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపించాలని శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆర్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలకు మద్ధతుగా 54వ రోజు మంగళవారం దీక్షలో పాల్గొన్న వారికి పూలమాల వేసి మాట్లాడారు. ఈ దీక్షలో ఓబయ్య, వెంకటేష్, గోవర్ధనX , మురళి, కుమారి, రమణ, ఈశ్వర్‌రెడ్డి, విజయ్‌కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల ఓటర్లది సరైన నిర్ణయం


సమావేశంలో మాట్లాడుతున్న సలావుద్దీన్

కడప, మారుతీనగర్ : నంద్యాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ అక్కడి ప్రజలు టీడీపీకి తిరుగులేని మెజారిటీ గెలిపించడం సరైన నిర్ణయమని మైనార్టీ నాయకుడు, సంఘ సేవకుడు సయ్యద్ సలావుద్దీనX పేర్కొన్నారు. మంగళవారం వైవీస్ట్రీట్‌లోని ఆయన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. నంద్యాల పట్టణంలో ముస్లిం మైనార్టీ ప్రజలు సుమారు 60శాతం వున్నారని వారు ఏ పార్టీవైపు మొగ్గుచూపితే ఆ పార్టీ విజయకేతనం వేయగలదన్నారు. ఆ మేరకు టీడీపీ వైపు ఆకర్షితులై 27వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించడం హర్షనీయమన్నారు.ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు ఫైరోజ్‌ఖానX , గౌస్‌మియ, అమీర్, జోహర్‌అలి తదితరులు పాల్గొన్నారు.

డీఈవో పూల్ ఉపాధ్యాయులకు

నేడు బదిలీల కౌన్సెలింగ్

కడప, ఎర్రముక్కపల్లె : డీఈవో పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులకు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు బదిలీలు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారులు శైలజ తెలిపారు. సంబంధిత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు తమ పరిధిలో డీఈవో పూల్‌లో ఉన్నటువంటి ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు.

నీళ్లలో బ్యాంకు, గెజిటెడ్ కాలనీలు


నీళ్లలో అవస్థలు పడుతున్న వాహనచోదకులు

కడప, రవీంద్రనగర్ : కడప నగరంలోని బ్యాంకు కాలనీ, గెజిటెడ్ కాలనీల్లో నీరంతా చేరి సముద్రంలా రోడ్లన్నీ తలపిస్తున్నాయి. మురుగుకాలువలు పొంగి వర్షంనీరు ఎక్కువై ఇళ్ల చుట్టూ చేరాయి. ఇక్కడి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఇలాగే వర్షంకురిస్తే లోతట్టు ప్రాంతమైన బ్యాంకుకాలనీ గెజిటెడ్ కాలనీ మునిగే పరిస్థితి ఉంది. కాలనీ ఏర్పడి 40ఏళ్లు అయినా ఇప్పటికీ మట్టిరోడ్లలోనే జీవనం గడుపుతున్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు ఓట్లు కోసం తప్ప ఇలా వరదలు వచ్చినప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు కనిపించరని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎన్నిసార్లు కార్పొరేషనX లో అర్జీలు ఇచ్చినా కానీ పట్టించుకునే నాథుడు లేడు. వర్షం వస్తే నీరంతా ఇళ్లలోకి వస్తోంది. చిన్నపిల్లలతో చాలా అవస్థలు పడుతున్నాం. మట్టిరోడ్లు కావడంతో బురదలోనే నివాసాలలోకి వెళుతున్నాం. స్కూలుకు వెళ్లాలంటే పిల్లలు బురదలోనే వెళుతున్నారు. అందులో మురుగుకాలువలు పొంగి పొర్లుతున్నాయి. వెంటనే అధికారులు సమస్యలను పట్టించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : కమిషనర్


నగరంలో క్రీడాదినోత్సవ ర్యాలీలో కమిషనర్

కడప, స్పోర్ట్స్ : నేటితరంలోని పోటీతత్వాన్ని జయించాలంటే కేవలం చదువు మాత్రమే వుంటే సరిపోదని క్రీడల్లో రాణిస్తే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని డీఎస్ఏ మైదానం నుంచి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ క్రిష్ణసర్కిల్ మీదుగా గోకుల్‌లాడ్జి, వనX టౌనX , పాతకలెక్టరేట్ వరకు సాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ధ్యానX చంద్ జన్మదినాన్ని క్రీడా దినోత్సవంగా ప్రకటించారంటే ఆయన ఎంతటి గొప్పవారే చెప్పనవసరం లేదన్నారు. అనంతరం డీఎస్‌డీవో ఎంఎస్ ఉమాశంకర్ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణిస్తున్నారన్నారు. జిల్లా హాకీ అసోసియేషనX కార్యదర్శి సుబానX బాష మాట్లాడుతూ రాబోయే రోజుల్లో హాకీని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కోచX లు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా మున్సిపల్ పాఠశాలలు

కడప, ఎర్రముక్కపల్లె : కార్పొరేట్‌కు దీటుగా మున్సిపల్ పాఠశాలలు ఉన్నాయని 37వ డివిజనX కార్పొరేటర్ జాకీరుద్దీనX పేర్కొన్నారు. అగాడీ మున్సిపల్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉచితంగా టై, బెల్ట్, ఐడీ కార్డులు పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచX ఎం అసీఫ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కాపునాడు నగర కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం

కడప, మారుతీనగర్ : కాపునాడు నగర కార్యదర్శిగా గాజుల సుబ్రహ్మణ్యం నిమితులయ్యారు. ఆ మేరకు మంగళవారం రాష్ట్ర కాపునాడు అధ్యక్షుడు వీపీఎనX .స్వామి చేతులమీదుగా కడపలోని కాపునాడు రాష్ట్ర కార్యాలయంలో నియామక ఉత్తర్వుల పత్రాన్ని అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన కాపునాడు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎం.రాఘవయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలను సుబ్రహ్మణ్యం తెలిపారు. కార్యక్రమంలో యూతX విభాగం జిల్లా కార్యదర్శి గంగిరెడ్డి ఎం.రమణ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయదుర్గాదేవి ఆలయంలో ఘనంగా రాహుకాల పూజలు


పూజలు చేస్తున్న భక్తులు, ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

కడప మారుతీనగర్: కడప నగరం బిల్టప్ సమీపంలోని విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం రాహుకాలపూజలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకుడు దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రధాన అర్చకుడు ఫణి భూషణశర్మ భక్తుల చేత పూజా కార్యక్రమాన్ని నిర్వహింపజేశారన్నారు. రాహుకాల పూజ చేయడం వల్ల తాము కోరిన కోర్కెలను ఆ తల్లి వెంటనే తీరుస్తుందని, కనుకనే తామందరం తమ బంధువులకు, స్నేహితులకు పూజ విశేషాన్ని, ఆనందాన్ని వారందరికి అందించాలని చెప్పి పిలుచుకుని వస్తున్నామని తెలిపారు. ప్రతి మంగళవారం, విశేషకుంకుమార్చన, అభిషేకాలు నిర్వహిస్తున్నామని, ఆ తల్లి మహిమలను భక్తులు చెప్తుంటే చాలా సంతోషంగా ఉందని ఆలయ వ్యవస్థాపకుడు సుధా మల్లికార్జునరావు తెలిపారు.

నంద్యాలలో టీడీపీది అప్రజాస్వామిక గెలుపు

కడప, ప్రకాష్‌నగర్ : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపు అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ నగరఅధ్యక్షుడు బండిజకరయ్య తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల్లో పెద్దఎత్తున అధికార దుర్వినియోగం జరిగిందని టీడీపీది నైతిక గెలుపు కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎనX ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, బీసీ సెల్‌నగర అధ్యక్షుడు కుళాయప్ప పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

కడప, ఐటీఐసర్కిల్ : దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వాములు కావడానికి అవసరమైన లక్ష్యాలను నిర్దేశించుకొని ఆ దిశగా రాణించాలని శ్రీచైతన్యస్కూల్ ప్రిన్సిపల్ సుబ్బరామరాజు అన్నారు. నగరంలోని శ్రీచైతన్య స్కూల్‌లో మంగళవారం ఎంపవర్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచే నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అభ్యసించాలన్నారు. పాఠశాల ఏజీఎం రమణయ్య మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులుతో పాటు సమాజాన్ని గౌరవించాలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక వితరణ

కడప, ఎర్రముక్కపల్లె : తిలక్‌నగర్ ఉర్దూపాఠశాల విద్యార్థులకు ఉపకార వేతనాలకు సంబంధించి డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా బ్యాంక్ అకౌంట్ తెరిచేందుకుగాను రూ.7500 ఆర్థిక సహాయం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో స్కూల్ కమిటీ ఛైర్మనX గౌస్‌పీర్‌కు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆరీఫుల్లా మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో పేదవారు ఉన్నారని వారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

అవీ.. ఇవీ..

మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం



ప్రొద్దుటూరు అర్బన్: ప్రొద్దుటూరు పట్టణంలోని కాటన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. మంగళవారం కొర్రపాడు రోడ్డులో వివేకానంద క్లాత్ మర్చంట్ దగ్గర కాటన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవ విగ్రహాన్ని మంగళవారం రాత్రి చైర్మన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన్ను కాటన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కాటన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా నాగార్జున జన్మదిన వేడుకలు

ప్రొద్దుటూరు క్రైం : ప్రముఖ హీరో అక్కినేని నాగార్జున 59వ జన్మదిన వేడుకలు స్థానిక శ్రీవేంకటేశ్వర థియేటర్‌లో మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి థియేటర్ అధినేత బద్వేలి ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అక్కినేని నాగార్జున గొప్పనటుడుగా రాణించారన్నారు. అయన నటించిన అనేక చిత్రాలు మహిళల అదరణను చూరగొన్నాయన్నారు. అనంతరం జన్మదిన కేక్‌ను ఆయన కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. డిస్ట్రిబ్యూటర్ శోభన్‌బాబు, అక్కినేని ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు నల్లం రవిశంకర్, అభిమానులు శేఖర్‌రెడ్డి, సుదర్వన్, రామస్వామి, పాషా, భాస్కర్, షాకీర్, కొండయ్య, అశోక్, మూర్తి, లక్ష్మిరెడ్డి, బాబు, శ్రీనాధ్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఏవో

రాజుపాళెం: వారం రోజులుగా భారీ వర్షాలు పడడంతో ఖరీఫ్‌లో సాగైన పత్తిపంటలో నీరు నిలిచి పంట పూర్తిగా దెబ్బతింది. మంగళవారం ఏవో అమర్‌నాథ్‌రెడ్డి ఆద్వర్యంలో అర్కటవేముల, సోమాపురం గ్రామాల్లోని పత్తిపంటను ఆయన పరిశీలించారు. పడుగు ప్రాంతాలు కావడంతో భారీ వర్షాలు పడడంతో వలన నీరు నిలువ ఉండి దాదాపు 50 శాతం దెబ్బతిన్న పంట పొలాలను గుర్తించి నివేదికలు ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. వర్షాలు ఎక్కువ పడడంతో తెల్లదోమ, పచ్చదోమ వస్తుందని, పంట పొలాలు బురదగా ఉన్నా మందులు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

31, సెప్టెంబరు 1న నీటి సరఫరా నిలిపివేత

జమ్మలమడుగు: నగర పంచాయతీ పరిధిలో దొమ్మరనంద్యాల నుంచి నీటి ట్యాంకును శుభ్రం చేస్తున్నందున నీటి సరఫరాను ఈనెల 31వ తేదీ, సెప్టెంబరు 1వ తేదీ రెండు రోజులు నీటి సరఫరాను నిలిపివేస్తామని ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ లక్ష్మిరాజ్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నీటి సరఫరాను ఎంపీడీవో కార్యాలయం రోడ్డు, అమ్మవారిశాలవీధి, అంబాభవానీవీధి, ముచ్చర్లవీధి, చాకలివీధి, కుమ్మరివీధి, మార్వాడివీధి, చిన్నబసప్పవీధి, కాపువీధి, తలారి వీధి, కోటవీది, బెల్లాలవీధి, మార్కెట్‌వీధి, గడ్డవీధి, పక్కీరవాడ వీధి, పలగాడివీధి, టెక్కాయచేను, డొంకవీధి, దుత్తలూరు, రోటరీనగర్, సొసైటీ కాలనీ, నేతాజీనగర్, ఎత్తపువారికాలనీ, బ్యాంకు కాలనీ, దిగువపట్నం కాలనీ, లక్ష్మినగర్, వెంకటేశ్వరకాలనీ, భాగ్యనగర్ కాలనీ, రామిరెడ్డిపల్లె రోడ్డు, టీచర్స్ కాలనీ నీటి సరఫరాను నిలిపివేస్తామని తెలిపారు.

ఆనందోత్సాహాల మధ్య గణేష్ నిమజ్జనం


విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళుతున్న దృశ్యం


వినాయక విగ్రహాన్ని నిమజ్జనం కోసం తీసుకెళుతున్న దృశ్యం

జమ్మలమడుగు: నగర పంచాయతీ పరిధిలోని ఈడిగపేటలో భక్తులు వినాయక చవితి సందర్భంగా నిలిపిన గణేష్ విగ్రహాన్ని మంగళవారం 5వ రోజు రంగులు వెదజల్లుకుంటూ, డప్పు వాయిద్యాల మధ్య బాణసంచా పేల్చుతూ ఆనందోత్సాహాల మధ్య ప ట్టణంలో ఊరేగించారు. పెద్దముడియం మండలంలోని కుందూ నదికి తరలించి నిమజ్జనం చేశారు.

రాజుపాళెంలో...

రాజుపాళెం: రాజుపాళెం, టంగుటూరు గ్రామాల్లో మంగళవారం సా యంత్రం వినాయకుని భారీ విగ్రహాలను ఘనంగా ఊరేగిస్తూ నిమజ్జనానికి తరలించారు. రాజుపాళెం గ్రా మంలో అత్యంత వైభవంగా ఈ నిమజ్జన కార్యక్రమాన్ని ఉత్సాహంగా యు వకులు నిర్వహించారు. అనంతరం వెల్లాల వద్ద రాజుపాళెం విగ్రహాన్ని, టంగుటూరు వద్ద టంగుటూరు విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమం ఎస్ఐ శ్రీనివాసుల ఆద్వరంలో భద్రతా ఏర్పాట్లు చేశారు.

గణనాథునికి వీడ్కోలు

పెద్దముడియం: కుందూ నది వద్ద 5వ రోజు మంగళవారం గణనాథుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల పరిధిలోని మేడిదిన్నె, చిన్నపసుపుల గ్రామాలకు చెందిన విగ్రహాలతోపాటు జమ్మలమడుగు మండలానికి సంబంధించిన పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలతోపా టు జమ్మలమడుగు టౌన్‌లోని విగ్రహాలు 30 వరకు కుందూ నది వద్ద నిమజ్జనం చేశారు. చెక్కభజనలు, కోలాటాలతో గుండ్లకుంట, చిన్నపసుపులలో గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జనం వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన బందోబస్తును పెద్దముడీఎం ఎస్ఐ హరిప్రసాద్, సిబ్బంది నిర్వహించారు.


కుందూ నది వద్ద వినాయక నిమజ్జన దృశ్యం

ఘనంగా నిమజ్జనం

జమ్మలమడుగు రూరల్: ఎత్తపువారికాలనీ, కన్నెలూరు తదితర చోట్ల నుంచి వినాయక విగ్రహాలను మంగళవారం సాయంత్రం నిమజ్జనం కోసం తరలించారు. ఈ సందర్భంగా విగ్రహాల వెంట ప్రజలు సంబరాలు చేసుకున్నారు. పాత బస్టాండులో 20 నిమిషాలపాటు విగ్రహాలన్నీ చేరి పెద్ద ఎత్తున వినాయక ఉత్సవ కమిటీవారు సంబరాలు చేసుకున్నారు.

అండర్ గ్రౌండ్ బ్రిడ్జిల నిర్మాణ స్థలాల పరిశీలన

ప్రొద్దుటూరు కల్చరల్ : రైల్వే ట్రాక్‌లైన్‌లలో కాపలాలేని ప్రదేశాలలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాట్లకు అవసరమైన స్థలాలను రైల్వేశాఖాధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలించారు. మంగళవారం సాయం త్రం 6గంటలకు తహసీల్దారు వెంకటరెడ్డి, రైల్వేశాఖకు చెందిన ఏఈఈ, సీనియర్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఇంజనీర్లతో కలసి ప్రొ ద్దుటూరు-జమ్మలమడుగు మార్గంలో ఉన్న రైల్వేకాపలాలేని ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు రైలు వచ్చే సమయంలోనూ పొలాలకు వాహనాలతో వెళ్ళేందుకు అనుగుణంగా లిమిటెడ్ హైట్ సబ్‌వేలను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ఆంధ్రజ్యోతికి తెలిపారు. ఈనిర్మాణాలను రైల్వేకు చెందిన స్థలాల్లోనే ఏర్పాటు చేయాలని అధికారులు ఓనిర్ణయానికి వచ్చారు. యర్రగుంట్ల రైల్వేస్టేషన్ నుండి ప్రొద్దుటూరు మీదుగా గుండ్లకుంట వరకు 15బ్రిడ్జిల నిర్మాణానికి రూ.37వేల కోట్లతో పనులను చేపడుతున్నట్లు రైల్వేఅధికారులు చెప్పారు. మండల రెవెన్యూ సర్వేయర్ గురివిరెడ్డి, విఆర్వోలు మహేంద్రరెడ్డి, మహబూబ్‌బాషా, రైల్వేకాంట్రాక్టరు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

పెద్దముడియం: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని పెద్దముడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు పెద్దముడియం మండలంలో మంగళవారం ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని పెద్దముడియం, భీమగుండం, గుండ్లకుంట, ఎన్.కొట్టాలపల్లె, పెద్దపసుపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పెద్దముడియంకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు కలిమి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు.

నేటి నుంచి రిలే నిరాహార దీక్షలు

కొండాపురం : ముంపువాసులు బుధవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. కొండాపురం పట్టణానికి సంబంధించి పునరావాసం భూమిని కొండాపురం పంచాయతీలోనే కేటాయించాలని, పరిహారం పెంచాలని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు పేర్కొన్నారు.

పల్లె నిద్రలో పలు సమస్యలు

ముద్దనూరు: మండల పరిధి తిమ్మాపురం గ్రామ పంచాయతీలో మంగళవారం రాత్రి తహసీల్దారు రమ పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా పలు సమస్యలు ఆమె దృష్టికి గ్రామ ప్రజలు తీసుకొచ్చారు. తిమ్మాపురం గ్రామ పంచాయతీలోని కొసినేపల్లె గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదని రోడ్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. అలాగే గ్రామంలో సిమెంట్ రోడ్డు ,మురికి కాల్వలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇంకా ప్రభుత్వం అందిస్తున్న పథకాల పై తహసీల్దారు రమ ప్రజల నుంచి ఆరాతీశారు. గ్రామంలోని వీధి వీధి ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జ్యోతీర్మయి, సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మాతృభాషాదినోత్సవం



ప్రొద్దుటూరు క్రైం : రోటరీక్లబ్ ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మాతృభాషాదినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక యూత్ క్రికెట్ క్లబ్ కార్యాలయంలో జరిగిన మాతృభాషాదినోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అసం రఘురామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. తెలుగు భాషను తెలుగువారిగా గౌరవించుకోవాలన్నారు. తెలుగు గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. కాగా శతావధాని నరాల రామిరెడ్డిని ఈ సందర్భంగా రోటరీక్లబ్ వారు ఘనంగా దుశ్శాలువతో సన్మానించారు. సన్మాత గ్రహిత రామిరెడ్డి మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగులెస్స అని, దీనిని ప్రతి ఒక్కరు గుర్తు ఉంచుకోవాలన్నారు. తెలుగు భాష ఔనత్యాన్ని కవితా రూపంలో గొప్పగా వర్ణించారు. మున్సిపల్ కౌన్సిలర్ కె.అనంద్, రోటరీక్లబ్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, కార్యదర్శి పెంచలయ్య, కోశాధికారి బాలాజీ, సభ్యులు సాదు గోపాలక్రిష్ణ, రామిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, ఏపీ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాష హాజరయ్యారు.

ప్రభుత్వ కళాశాలలో క్రీడా దినోత్సవం

కడప, స్పోర్ట్స్ : ప్రభుత్వ పురుషుల కళాశాలలో ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ సుబ్బనరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు దేశానికి ప్రాతినిథ్యం వహించేలా సాధన చేయాలని సూచించారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ పి.డి.నారాయణరెడ్డి, ఏసీసీ అధికారులు, నీలయ్య, సెరికల్చర్ సీనియర్ సహాయకుడు శ్రీనివాసులు,విద్యార్థులు పాల్గొన్నారు.


ధ్యాన్ చంద్‌కు నివాళులర్పిస్తున్న సుబ్బనరసయ్య

ఘనంగా తెలుగుభాష దినోత్సవం







సెయింట్ జోసెఫ్ కాలేజీ, బాలవికాస్ పాఠశాలలో నివాళులు అర్పిస్తున్న ఈశ్వర్‌రెడ్డి, కళాశాల యాజమాన్యం, నివాళులు అర్పిస్తున్న గానుగపెంట తదితరులు

కడప, ఎర్రముక్కపల్లె : కడప నగరంలో తెలుగుబాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నగరంలో పలు పాఠశాలల్లో రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగుభాష దినోత్సవాన్ని నిర్వహించారు.

సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో... మరియాపురం సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. వైవీయూ తెలుగుశాఖ సహాయ ఆచార్యులు ఈశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలుగుభాషకు శ్రీక్రిష్ణదేవరాయలుచేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలస్వామిరెడ్డి, ప్రిన్సిపాల్ రజనీకాంత్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్‌లో...
కడప హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపకుడు గానుగపెంట హనుమంతరావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు కమాండర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటాక్ ఆధ్వర్యంలో... శంకరాపురం శాంతినికేతన్ పాఠశాలలో ఇంటాక్ ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ సంస్థ అధ్యక్షుడు ఎలియాస్‌రెడ్డి, రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

బాలవికాస్ హైస్కూల్‌లో... కడప బాలవికాస్ హైస్కూల్‌లో తెలుగుభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పాఠశాల వ్యవస్థాపకుడు ఎస్.సుబ్బరాయుడు, కరస్పాండెంట్ లక్ష్మీదేవి, డైరెక్టర్ గంగయ్య పాల్గొని రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ హైస్కూల్ మెయిన్ లో..
కడప మున్సిపల్ హైస్కూల్‌మెయిన్ లో మెప్మా ఏపీవో మొగిలిచండు సురేష్ తెలుగుభాష దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పీవీ సుబ్బారెడ్డి, ఇంటాక్ అధ్యక్షులు ఎలియాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సాయివిజ్ఞాన్ పాఠశాలలో..
కడప వివేకానంద నగర్ సాయివిజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భూపతిరాయల్, కరస్పాండెంట్ మైథిలి పాల్గొని గిడుగు చేసిన సేవలను వివరించారు.

వైవీయూలో...
కడప, వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీగిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏడాది తెలుగుశాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుశాఖ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.రాంప్రసాద్‌రెడ్డి , డీన్ ప్రొఫెసర్ పి.పద్మ, తెలుగుశాఖ అధ్యాపకుడు డాక్టర్ వినోదిని, పార్వతి, ఈశ్వర్‌రెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.

తేనె కన్నా తీయనైంది తెలుగుభాష

కడప, మారుతీనగర్ : తేనెకన్నా తీయనైన తెలుగుభాషను ప్రేమించి, ఆరాధించి ఆచరించిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని తెలుగు రక్షణ వేదిక ప్రధాన కార్యదర్శి విద్వాన్ గానుగపెంట హనుమంతరావు, నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ కళావతి, చిన్నలక్ష్మీ, మొల్ల సాహితీపీఠం కార్యదర్శి చంద్ర ప్రసాద్, ఎన్టీఆర్ వీరాభిమాని రామానాయుడు కొనియాడారు. మంగళవారం భాషా వ్యవహారిక ఉద్యమపితామహుడు గిడుగురామమూర్తి 154వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

జెమ్స్ పాఠశాలలో...
తెలుగుభాష ఎనలేని సేవలందించిన మహానాయుడు గిడుగు రామమూర్తి పంతులని జెమ్స్ జాతీయ ఉన్నత పాఠశాల సంచాలకుడు కె.మజహల్ అలిఖాన్ కొనియాడారు. తెలుగుభాషా దినోత్సవం, గిడుగు రామమూర్తి పంతులు జయంతి నిర్వహించారు. తదనంతరం విద్యార్థులు తెలుగు పాటలను , పద్యాలను, కవితలను చెప్పి ఉపాధ్యాయులను ఆనందపరిచారు. కార్యాక్రమంలో హెచ్ వోడి ఆపోజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న మొగిలిచెండు సురేష్ తదితరులు

పవన్ అడుగుజాడల్లో నడవండి

దుర్గామల్లికార్జునరావు


ప్రసాదాలు పంపిణీ చేస్తున్న మల్లికార్జునరావు

కడప, మారుతీ నగర్ : జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అడుగుజాడల్లో అభిమానులు నడుస్తూ ప్రజోపయోగసేవా కార్యక్రమాల ద్వారా పార్టీని బలోపేతం చేయాలని పారిశ్రామికవేత్త, శ్రీవిజయదుర్గాదేవి ఆలయ వ్యవస్థాపకులు దుర్గామల్లికార్జునరావు సూచించారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా మూడోరోజు మంగళవారం నగర బిల్టప్ సమీపంలోని శ్రీవిజయదుర్గాదేవి ఆలయంలో జనసేన సేవా నాయకుడు రంజిత్ ఆధ్వర్యంలో అమ్మవారి ఉపవాస దీక్షలో వున్న మహిళ భక్తులకు పసుపు, కుంకుమ ప్రసాదవితరణ గావించారు. అనంతరం జనసేన సేవానాయకులు రంజిత్ మాట్లాడుతూ సెప్టెంబర్ 2న పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా ఎస్ఎల్‌వీ కల్యాణమండపంలో జరుగనున్న రక్తదాన శిబిరానికి అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభిమానులు చలపతి, రాహుల్, అమీర్, ఎం.శివ, మస్తాన్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె రెవెన్యూ భూలీలలు



- ఒక ఎకరాను పది ఎకరాలుగా మార్చుకోవచ్చు
- ఒకరి భూమి మరొకరి పేరుతో ఆన్‌లైన్

లక్కిరెడ్డిపల్లె: తరతరాలుగా వస్తున్న స్థిరాస్తి భూమి. ఈ భూమిని వారసత్వంగా వారి వారి అనుభవంలోనే ఉండేవి. గతంలో తాలూకా, రెవెన్యూ కార్యాలయాల్లో ఎవరి పేరుతో భూమి ఉంటే వారి తరాల వారికే చెందేవి. మండలాలు ఏర్పడినప్పటి నుంచి గ్రామంలోని భూములు, వాటి వివరాలు తహసీల్దార్ చేతుల్లో ఉండేవి. వీరి చేతివాటంతో వారసత్వపు పట్టాదారు సర్వేనెంబర్లు ఒకరిపేరుతో ఉంటే మరికొరి పేరుతో ఎక్కించే దందాగా మారింది. ఈ మధ్యకాలంలో పట్టాదారుని పేరు, విస్తీర్ణం వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చే విధానం వచ్చింది. ఈ విధానం ద్వారా ఒకరి భూమి మరొకరి పేరుతో ఎక్కించుకోవడానికి వీలుకాదు. ప్రభుత్వం నిబంధనలు పెట్టినా లక్కిరెడ్డిపల్లె రెవెన్యూ కార్యాలయంలో ఎకరాను పది ఎకరాలుగా మార్చే మాయాజాలం ఉంది. మండలంలోని కుర్నూతల పంచాయతీలో సర్వే నెంబర్ 859లో 11 ఎకరాల 30 సెంట్లు పట్టా ఉంది. అయితే ఈ 11.30 ఎకరాలను 20 ఎకరాలుగా మార్చి 9 మంది పేరున ఆన్‌లైన్‌లో పొందుపర్చారు. అంతేగాదు 865 సర్వే నెంబర్‌లో నిక్కాగా 5 ఎకరాల 93 సెంట్లు ఉండగా ఆన్‌లైన్‌లో మాత్రం 7 ఎకరాల 76 సెంట్లు ఇద్దరి పేర్లతో ఆన్‌లైన్ చేసుకున్నారు. ఒకటి రమణయ్య పేరుతో 4 ఎకరాల 55 సెంట్లు, 3 ఎకరాల 21 సెంటు అసలు పేరేలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అవకతవకలు ఉన్నాయి. ఒక గ్రామ పంచాయతీలోనే 22 ఎకరాలను 42 ఎకరాలుగా మార్చి బ్యాంకుల్లో లోన్లు పొందుతున్నారు. ఆవులకుంట వెంకటేష్ అనే రైతు ఈ నెంబర్లకు సంబంధించి 5 ఎకరాలు పట్టా ఉండేది. గతంలో వన్‌బీ అడంగల్ తీసుకుని బ్యాంకులో రెన్యూవల్ చేసుకునేవాడు. ఈ ఏడాది తనకున్న 8 ఎకరాల భూమిని ఆన్‌లైన్‌లో లేకుండా ఇతర పేర్లతో చూపిస్తోంది. ఈ బాధితుడు ఎన్నోసార్లు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి చివరకు ధర్నాకు దిగాడు. వాటిలో కొన్ని నెంబర్లు మాత్రమే ఆవులకుంట వెంకటేష్‌కు ఆన్‌లైన్ చేశారు. మిగిలిన రెండు ఎకరాలు మాత్రం పెండింగ్‌లో పెట్టారని బాధితుడు వాపోయాడు. చెయ్యి తడిపితే భూమి విస్తీర్ణం తక్కువున్నా ఆన్‌లైన్‌లో మాత్రం ఎన్ని ఎకరాలకైనా ఎక్కించుకోవచ్చు. ఎక్కించిన డూప్లికేట్ నెంబర్లతోనే లక్కిరెడ్డిపల్లె, రాయచోటి బ్యాంకుల్లో రుణాలు పొందుతున్నట్లు సమాచారం. దీంతో రెవెన్యూ కార్యాలయంలో దళారుల ద్వారా ఒకరి నెంబర్లు ఒకరికి మార్చి, లేనిది ఉన్నట్లు సృష్టించి బాధితులను ఇబ్బందులు పెడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేసి ఇలా ఒకటిని రెండు మార్చే విధానం లేకుండా చేయాలని పలువురు కోరుతున్నారు.

30 సంవత్సరాల అనుభవంలో ఉన్న భూమిని తొలగించారు...



30 సంవత్సరాల నుంచి నా అనుభవంలో ఉన్న భూమిని అడంగల్‌లో లేకుండా ఆన్‌లైన్ ద్వారా మార్చేశారు. అధికారులను గట్టిగా నిలదీస్తే కొన్ని నెంబర్లను మాత్రమే ఎక్కించారు. మిగతా నెంబర్లు ఎక్కించి నాకు న్యాయం చేయండి.

- వెంకటేష్, బాధిత రైతు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే 'పల్లెనిద్ర'

- ఆర్డీఓ చినరాముడు

గాలివీడు: ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికే పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కడప ఆర్డీవో చిన్నరాముడు పేర్కొన్నారు. సోమవారం రాత్రి పందికుంట పంచాయతీ ఎస్టీ తాండాలో పల్లెనిద్ర నిర్వహించారు. రాత్రి 7 గంటల నుంచి ఉదయం వరకు అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు, ప్రజలు ఆయన దృష్టికి తాండా సమస్యలను తీసుకొచ్చారు. అనంతరం ఆయన గిరిజనులతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసమే పల్లెనిద్రకు వచ్చామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, అధికారులు పాల్గొన్నారు.



పందికుంట తాండాలో పల్లెనిద్రలో పాల్గొన్న ఆర్డీవో చిన్నరాముడు

ఘనంగా క్రీడా దినోత్సవం

రాయచోటిటౌన్: మాసాపేటిలోని సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సాయంత్రం వ్యాయామ ఉపాధ్యాయుడు జగదీశ్వరయ్య ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలని అర్చనా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక అర్చనా బీపీఈడీ కళాశాలలో ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ శారీరక దారుఢ్యం కలవారే చదువులో ముందంజలో ఉంటారన్నారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు జగదీశ్వరయ్య మాట్లాడుతూ సచిన్ టెండూల్కర్, సీకే నాయుడు, పీటీ ఉష, పీవీ సింధూ, ధ్యాన్‌చంద్ వంటి వారిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అలాగే పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు ఉత్తన్న, నాగయ్య, జయప్రద మాతృభాష దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్రామయ్య, ఆంజినేయులు, పాఠశాల కార్యదర్శి నల్లబోతుల మురళీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు

రాయచోటిరూరల్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుభాషోద్యమంలో ఎనలేని సేవలందించిన గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మునిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుభాషను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో గిడుగు రామ్మూర్తి సేవలు మరువలేనివన్నారు. ప్రతి తెలుగుజాతీయుడు ఆయన సేవలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీవో నరసింహారెడ్డి, అధ్యాపకులు రఘురామయ్య, రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో...: మండల పరిధిలోని సుండుపల్లె మార్గంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ తెలుగుభాష అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలతక్రిష్ణవేణి, అధ్యాపకులు షాకీర్ బాషా, వివేకానందరెడ్డి, సంధ్య, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో...: పట్టణంలోని మార్కెట్ వీధిలో ఉన్న శారదా ఎయిడెడ్ స్కూల్‌లో మంగళవారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించి గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ తెలుగుభాషలో మాట్లాడడమే కాకుండా భాష కనుమరుగు కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం హైదరాబాదుకు చెందిన వసుధ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు సయ్యద్ అస్రఫ్‌అల్లీ, జిల్లా అధికారి మహమ్మద్‌హుస్సేన్, ట్రెజరర్ కొత్తసుబ్బరాజ, షబ్బీర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మాతృభాష తల్లితో సమానం

గాలివీడు: మాతృభాష తల్లితో సమానమని, మనభాషను మనమందరం గౌరవించి ఆదరించాలని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నాగయ్య, తెలుగు ఉధ్యాయుడు రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం తెలుగుభాష, క్రీడా దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తెలుగు తల్లికి మల్లెపూదండ అనే గేయం తెలుగు ప్రజల్లో దేశభక్తిని పెంపొందించిందన్నారు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా తెలుగు ప్రజలు భాషను మరిచిపోకూడదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రిష్ణానాయక్, గోపాల్, కాళిదాసు, రమణయ్య, గౌస్, నారాయణ, సౌభాగ్యమ్మతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గిడుగు రామూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం.. నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న రొటేరియన్లు.. గాలివీడు బాలుర ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి హెచ్‌ఎం నాగయ్య

సినిమాగైడ్

రాయచోటి	
ప్రసాద్	: అర్జున్‌రెడ్డి
గౌతమ్	: నేనేరాజు నేనేమంత్రి
సాయి	: వివేకం
సోనీరాజ్	: జయజానకినాయక
గాలివీడు	
పావని	: బాహుబలి-2

అమ్మభాషను బతకనిద్దాం...ఘనంగా మాతృభాషా దినోత్సవం

పోరుమామిళ్ల : మాతృభాష అయిన అమ్మభాషను బతకనిద్దామని ప్రముఖ రచయిత బొల్లు రామ్మోహన్ అన్నారు. మంగళవారం స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలలో గిడుగురామ్మూర్తి 125వ జయంతిని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ బాలవెంకటరెడ్డి ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొల్లు రామ్మోహన్ మాట్లాడుతూ తెలుగువాడిగా పుట్టి, తెలుగుభాషను మాట్లాడకపోవడం తీరని అపచారమన్నారు. అది మాతృభాషకు, మన సంస్కృతికి అవమానమన్నారు. కార్యక్రమంలో సైకాలజిస్ట్ అల్లం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వెంగమాంబ ఉన్నత పాఠశాలలో : మాతృభాష దినోత్సవాన్ని పురష్కరించుకొని స్థానిక వెంగమాంబ ఉన్నత పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ పుల్లప్పనాయుడు ఆధ్వర్యంలో గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాలలో రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పుల్లప్పనాయుడు మాతృభాష గురించి, గిడుగు రామ్మూర్తి గురించి విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

తెలుగుభాషను కాపాడుకోవాలి

బద్వేలు టౌన్ : ప్రస్తుత కాలంలో ఇంగ్లీష్‌పై మోజుపెంచుకుంటూ తెలుగుభాషను విస్మరిస్తున్నారని, తల్లిలాంటి తెలుగుభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లాపరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుల్లయ్య అన్నారు. మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలుగుభాషపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా సేవను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. మాతృభాష అంతరిస్తే మానవజాతికి పెనుముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. గిడుగు రామ్మూర్తి తెలుగుభాషకు చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్తాన్ , శ్రీనివాసులు, వైదేహి, ఎలిజిబెత్ రాణి, అరుణకుమారి, సత్యరాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



బద్వేలు జడ్పీ పాఠశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు



వెంగమాంబ హైస్కూల్లో రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న పుల్లప్పనాయుడు

కలసపాడులో..:

మండల కేంద్రమైన కలసపాడులోని సెయింట్ ఆంటోనీస్, ఆంగ్ల పాఠశాలలో మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పాఠశాల కరెస్పాండెంట్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ప్రభావతి మాట్లాడుతూ గిడుగురామమూర్తి జయంతిని మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. తెలుగుభాష గ్రాంధిక భాషలో ఉండేదని, దానిని వ్యవహారిక భాషగా మార్చిన వ్యక్తి రామమూర్తి పంతులు అని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోండి



ముఖ్యమంత్రి సహాయనిధి అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

గోపవరం : సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి రూ.50వేలు చెక్కును పోకల రామసుబ్బారెడ్డికి అందజేశారు. ఇతను గుండె ఆపరేషన్ చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించిన విజయమ్మ సీఎం సహాయనిధి ద్వారా రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని ఇప్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ఆరోగ్య పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పల్లెం ఎల్లారెడ్డి, బద్వేలు ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, అట్లూరు అమర్‌నాథ్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విఘ్నాలను తొలగించు వినాయక...
ఆనందోత్సాహాల మధ్య గణేష్ నిమజ్జనం



సిద్దవటం రోడ్డులో ప్రత్యేక పూజలు అందుకుంటున్న వినాయకుడు



సహస్త్రనామ కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

బద్వేలు టౌన్ : పట్టణంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయా విగ్రహాల వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థాని క నాలుగు రోడ్ల కూడలిలో ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద విద్యా ర్థులతో తెలుగు భాషపై వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. అనంతరం కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సిద్దవటంరోడ్డులోని ఎన్జీఓ కాలనీ సమీపంలో వరిసిద్ధి వినాయక ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలతో సహస్ర కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహాన్ని కరెన్సీ నోట్లతో సుందరంగా అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయా మండపాల వద్ద ఉత్సవకమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తెలుగుగంగ కాలనీలో నిమజ్జనం సందర్భంగా భక్తులకు గోపిరెడ్డిస్కూలు కరెస్పాం డెంట్ బ్రహ్మానందరెడ్డి, సాంబశివారెడ్డి, ఉత్సవకమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు.

గోపవరం మండలంలో..

గోపవరం : వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పా టు చేసిన గణనాథులకు మంగళవారం నిమజ్జన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. మండలంలోని పీపీకుంట, కాలువపల్లె, ఎస్. రామాపురం, వడ్డె అగ్రహారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను 5వ రోజు నిమజ్జనం చేశారు. ఎస్. రామాపురం గ్రామంలో వినాయకుని వద్ద ఉంచిన లడ్డు వేలంపాటలో పల్లెం వెంకటసుబ్బారెడ్డి రూ. 18వేలకు దక్కించుకున్నారు. కాలువపల్లె వినాయకుని లడ్డూ వేలంపాటలో నాగేళ్ల ఓబుళమ్మ రూ.1.5 లక్షకు దక్కించుకున్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ హేమాద్రి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్.రామాపురం సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, గోవింద్‌రెడ్డి, బేతాయిపల్లె సర్పంచ్ సునీత, పెంచలయ్య, పశుపులేటి రమణయ్య, రాచాయిపేట సర్పంచ్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

కాశినాయన మండలంలో...

కాశినాయన : మండల కేంద్రమైన నర్సాపురం 5వ రోజు అయిన మంగళవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. గ్రామంలోని 5మండపాల వద్ద ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలవద్ద ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యువకులంతా రంగులు చల్లుకుంటూ బాజా భజంత్రీల మధ్య ఉత్సాహంగా గ్రామోత్సవం నిర్వహించి నిమజ్జనానికి తీసుకువెళ్లారు.



గోపవరం : నిమజ్జనానికి తరలుతున్న బొజ్జగణపయ్య



కాశినాయన : నిమజ్జనానికి తరలిపోతున్న గణనాథులు

లడ్డువేలంపాటలు : గ్రామంలోని బస్టాండు మండపం వద్ద వినాయకుని లడ్డును రూ. 25వేలకు శ్రీరాములు, ఆర్యవైశ్య బజారులోని మండపం వద్ద రూ.21వేలకు వెంకటసుబ్బయ్య, చెన్నకేశవస్వామి ఆలయం వద్ద రూ. 13వేలకు కనక రమణాచారి, ఆంజనేయస్వామి గుడి వద్ద రూ. 16వే లకు నాగేంద్రరెడ్డి, మరాఠవీధిలోని మండపం వద్ద రూ. 34వేలకు జాజెం శ్రీనివాసులు, గంగనపల్లె వినాయక లడ్డు ను రూ. 65వేలకు బసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు వేలంపాటలు పాడి దక్కించుకున్నారు.

రేపు మైలవరం మండల సమావేశం

మైలవరం: ఈనెల 31వ తేదీన మండల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. సమావేశంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలతోపాటు పలు అంశాలపై చర్చించనున్నట్లు వివరించారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.

ఆహ్లాదకర వాతావరణంలో విద్యాభ్యాసం


వనంలా దర్శనమిస్తున్న ఉన్నత పాఠశాల

మైలవరం: ఆ పాఠశాలలకు వెళితే పచ్చదనం కనువిందు చేస్తుంది. ఆవరణాలు చెట్లతో నిండిపోయి మనస్సుకు ఆహ్లాదాన్ని పంచుతాయి. ఈ బడులకు వెళ్లేందుకు విద్యార్థులు కూడా ఇష్టపడుతారు. ఉన్న స్థలంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. నేడు అవి చెట్లుగా ఎదిగి కనువిందు చేస్తున్నాయి. మండల పరిధిలోని వేపరాల, దొమ్మరనంద్యాల, శ్రీశాంతినికేతన్ ఓరియంటల్ ప్రాథమిక పాఠశాలలో పచ్చని చె ట్లతో అలరాడుతున్నాయి. నీటి సంరక్షణ, మొక్కల పెంపకం విషయం ఈ పాఠశాలలు ఆదర్శంగా నిలిచాయి. పాఠశాలల ఆవరణంలో వేప, కానుగ, కొబ్బెరి, గిరిశన, పలు రకాల చెట్లతో నిండి ఉన్నాయి. గతంలో పని చేసిన ఉపాధ్యాయుల అంకితభావం, శ్రద్ధ ఇప్పుడు చెట్లరూపంలో ప్రతిఫలం అందిస్తున్నాయి. ఈ బడుల్లో నీటి సంరక్షణల్లో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టారు. విద్యార్థులు ఉదయం చల్లని ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అభ్యసిస్తున్నారు. వారితోపాటు ఉపాధ్యాయులు కూడా ఉండి వారి అనుమానాలు నివృత్తి చేస్తుంటారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా చెట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. చిన్నకొమెర్ల ఉన్నత పాఠశాలలో కూడా 200లకుపైగా మొక్కలు నాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు నీరుపోసి వాటిని కాపాడుతున్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో పచ్చదనంతో నిండాయి. దీంతో విద్యార్థులు కూడా ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అభ్యసిస్తున్నారు.

దేశభాషలందు తెలుగు లెస్స



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం అరుణకిరణ్

ఎర్రగుంట్ల: దేశభాషలందు తెలుగు లెస్స అని, తేనెకన్నా తియ్యనైనది తెలుగుభాష అని పోట్లదుర్తి హెచ్‌ఎం అరుణకిరణ్ పేర్కొన్నారు. మంగళవారం పోట్లదుర్తి హైస్కూల్‌లో 'మాతృభాషా దినోత్సవం', జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలుగుభాష పద్యపఠన, వక్తృత్వ పోటీలును నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ తెలుగుభాషా ఔన్నత్యాన్ని తెలిపే గీతాన్ని ఆలపించారు. తెలుగు భాషలో మాట్లాడుకోవాలని, మాతృ భాష గౌరవాన్ని చాటిచెప్పేవిధంగా ముందుకెళ్లాలన్నారు. తెలుగు భాషకు గిడుగు వెంకట రామమూర్తి చేసిన సేవను వివరించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. తెలుగు ఉపాధ్యాయులు ఏవీ రమణరాజు, కేవీక్రిష్ణారెడ్డి, రామారావు,కే. ప్రభాకర్‌రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయుడు హరిహరప్రసాద్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు

ఆ రోడ్డు నిలయం


అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన బేస్‌మట్టం

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు మండలంలోని మోరుగుడి మూడు రోడ్ల సమీపం నుంచి బైపాస్ రోడ్డు దాకా అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో మట్కా, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్‌దారులు ఆరోడ్డులో కార్యకలాపాలు జోరుగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు పోలీసులే మట్కా నిర్వాహకులకు ఆట ఆడాలని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. కోవెలకుంట్ల రోడ్డు మార్కెట్‌యార్డు సమీపాన ప్రధాన రోడ్డు పక్కన ఉన్న బేస్‌మట్టంపై మట్కా బీటర్లు, జూదరులు రాత్రి 12 గంటలు అయినా మద్యం సేవిస్తూ స్థానికులకు అసౌకర్యం కల్పిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం ఆ రోడ్డులో దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అనాథాశ్రమ విద్యార్థుల శ్రమదానం

ఎర్రగుంట్ల: ఆర్టీపీప ప్రొద్దుటూరు రోడ్డులోని పెన్నానదిపై బారీగా వేసిన వేస్టేజిని వెంటనే తొలగించాలని, లేదంటే ప్రమాదాలు జరుగుతాయని 1535యూనియన్ రిజినల్ సెక్రటరీ, ఆర్టీపీపీ ఎంపీటీసీ భర్త ఎన్.రమణయ్య ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డికి మంగళారం వినతిపత్రాన్ని ఇచ్చారు. గతంలో అనేక సార్లు విన్నవించినా మళ్లీ వేస్టేజి వేస్తున్నారని, దీని వల్ల వర్షపు నీరు బారీగా నిలిచి రోడ్డు గుంతలమయమైందన్నారు. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు కిందపడి ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వేస్టేజిని తొలగించి రోడ్డుకు ఇరువైపులా చెట్టునాటించి పర్యాయవరణాన్ని కాపాడాలని కోరారు.

భవిత కేంద్రానికి సాయమందించండి


డీవీడీ ప్లేయర్ అందజేస్తున్న దృశ్యం

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు మండలంలోని భవిత కేంద్రానికి మండలంలోని దాతలు ముందుకు రావాలని ఎంఈవో చిన్నయ్య అన్నారు. భవిత కేంద్రంలో మానసిక వికలాంగులు ఉన్నారని, వారికి సహాయ సహకారాలు దాతలు కల్పించాలని కోరారు. అందులో భాగంగా మంగళవారం మన సేవా సంస్థ ఆధ్వర్యంలో 2014 డీఎస్సీ అభ్యర్థులు వెంకటేషు, శర్వాణి, రజని తదితరులు భవిత కేంద్రానికి డీవీడీ ప్లేయర్ అందజేసి వారికి సహకరించారు. మానసిక వికలాంగులకు సహాయం చేస్తే భగవంతునికి సేవ చేసినట్లేనని 2014 డీఎస్సీ ఉపాధ్యాయులు తెలిపారు. ఐఈఆర్‌టీ అర్చన, చంద్రమోహన్, ఉపాధ్యాయులు, మానసిక వికలాంగులు పాల్గొన్నారు.

రుణాలు పొందినవారు ఆదాయాన్ని పెంచుకోవాలి

జమ్మలమడుగు రూరల్: మెప్మా ఆధ్వర్యంలో రుణాలు తీసుకున్న డ్వాక్రా సంఘాల మహిళలు వారి వారి వ్యాపార సంస్థలను పెంచుకుంటూ ఆదాయ మార్గాన్ని పెంచుకోవాలని, కనీసం నెలకు రూ.10 వేలు సంపాదన కలిగి ఉండాలని ఛైర్‌పర్సన్ తాతిరెడ్డి తులసి సూచించారు. మంగళవారం స్థానిక మెప్మా కార్యాలయంలో ఎస్‌హెచ్‌జీ మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. రుణాలు పొందిన సంఘాల సభ్యులు వారి వారి వ్యాపారాల సంస్థల వద్ద మెప్మా వారు అందించిన బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. టైలరింగ్ చేసేవారు టైలరింగ్ మెటీరియల్‌తోపాటు కావాల్సిన వస్తువులు పెట్టుకోవాలన్నారు. అనంతరం స్థానిక దిగువపట్నం కాలనీలో నాలుగు నెలల క్రితం కరెంటు షాక్‌తో దుర్మరణం చెందిన కె.కమలమ్మ కుటుంబానికి నామిని సుబ్బరాయుడుకు చంద్రన్న బీమా రూ.15 కట్టిన కారణంగా ఇంటికి భరోసాగా ప్రభుత్వం రూ.5 లక్షలు బీమా చెక్కు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ డబ్బులను కుటుంబం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీమా మిత్ర రత్నకుమారి, మెప్మా సిబ్బంది శ్రీనివాసులు, నాగలక్ష్మి, రమణారెడ్డి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

- మీ సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.
- ఎర్రగుంట్ల - 9441112349
- ముద్దనూరు - 8099575259
- జమ్మలమడుగుటౌన్ - 9948300003
- జమ్మలమడుగురూరల్- 9848855313
- మైలవరం - 9912265711
- పెద్దముడియం - 9494835608
- కొండాపురం- 9440941345

సినిమా గ్రైడ్

జమ్మలమడుగు

టీపీఆర్:	జయజానకి నాయకి
టీఎన్ఆర్:	ఫిదా
సాయిరాం :	నేనే రాజు నేనే మంత్రి

కర్మాగారాల్లో అప్రెంటిషిప్ కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బిరెడ్డి

ఎర్రగుంట్ల: ఐటీఐ, పాలిటెక్నిక్, ఇతర టెక్నికల్ విద్యార్థులకు అప్రెంటిషిప్ కల్పించాలని, 1961 యాక్టుని విధిగా అమలు చేయాలని హిందూ మద్జూర్ సభ రాష్ట్ర నాయకుడు వి.సుబ్బిరెడ్డి, కార్మికనాయకుడు ఎస్.గంగిరెడ్డి, ఏఐఎస్‌బీ రాయలసీమ కన్వీనర్ మస్తాన్, సాంకేతిక విద్యార్థి సమాఖ్య బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఎర్రగుంట్ల ఐటీఐలో విద్యార్థులు సెమినార్ నిర్వహించారు.
క్రేంద్రప్రభుత్వం స్కిల్ ఇండియా అని చెబుతున్నా పరిశ్రమల్లో మాత్రం విద్యార్థులకు అప్రెంటి షిప్ కల్పించి స్కిల్ వర్కర్‌గా తయారు చేయడంలేదన్నారు. స్థానిక ఐసీఎల్, జువారి, భారతి సిమెంట్, ట్రాన్స్‌కో, డిస్కంలలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నా ఎంప్లాయ్‌మెంట్ బోర్డు మాత్రం మెద్దు నిద్రలో ఉందని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలేదని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఎక్కడా ఐటీఐ చదువుకున్న విద్యార్థులకు ఎక్కడా అప్రెంట్‌షిప్ కల్పించలేదన్నారు. ఇప్పటికైనా పారిశ్రామిక కేంద్రాల్లో అప్రెంటిషిప్ కల్పించి విద్యార్థులను స్కిల్ వర్కర్స్‌గా తయారు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

బై...బై...గణేశా..!



ఎన్జీవోకాలనీలో అన్నదాన కార్యక్రమం



అన్నదానం నిర్వహిస్తున్న టీడీపీ నాయకుడు జయచంద్రారెడ్డి



రాజీవ్‌మార్గ్ వద్ద అన్నదానంలో ఆసం నరసింహారెడ్డి



అన్నదానం ప్రారంభిస్తున్న వికాస్ హరిక్రిష్ణ

కడప, కల్చరల్ : నగరంలో ఐదోరోజు గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. వినాయకచవితి నాడు విగ్రహాలను మండపాలలో వుంచి వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడోరోజు ఎక్కువ విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఐదోరోజు సోమవారం మరికొన్ని విగ్రహాలు నిమజ్జనానికి తరలించారు. అంతకుముందు మండపాల వద్ద పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. టీటీడీ కల్యాణ మండపం వెనుక టీడీపీ నాయకులు జయచంద్రారెడ్డి, రాజీవ్‌మార్గ్ వద్ద టీడీపీ నాయకులు ఆసం నరసింహారెడ్డి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. నిమజ్జన ర్యాలీలో డప్పువాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ల మధ్య నగర వీధుల గుండా గణేష్ విగ్రహాన్ని ఊరేగిస్తూ బచ్చుంపల్లె చెరువు, చెన్నూరు పెన్నా నది, సిద్ధవటం వద్ద పెన్నానదిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఆయా ప్రాంతాల్లో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో పోలీసులు ప్రత్యేక బారికేడ్లను ఏర్పాటు చేసి క్రేన్ ల ద్వారా విగ్రహాలను నిమజ్జనం చేయించారు. ప్రజలెవరినీ చెరువులోకి దిగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో ఐదో రోజు నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది.

ఎన్జీవోకాలనీ వినాయకుడు

నగరంలోని ఎన్జీవోకాలనీలో అతిపెద్ద సెట్టింగ్ మండపంలో భారీ వినాయకుడిని ఏర్పాటు చేశారు. ఐదురోజులుగా ఈ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా అధికారులు, రాజకీయ నాయకులు విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం నిమజ్జనం సందర్భంగా దాదాపు 10వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని బెంగుళూరుకు చెందిన జి.ప్రభాకర్‌రెడ్డి, అనసూయ దంపతులు ఏర్పాటుచేశారు. అలాగే లడ్డూను రూ.లక్ష15వేలకు వెంకటేశ్వర్లు దక్కించుకున్నాడు. నిమజ్జనానికి పెద్ద వాహనంలో విగ్రహాన్ని తరలించారు. ఈ సందర్భంగా కేరళ నుంచి ప్రత్యేక వాయిద్యాలు, చెక్కభజనలు,తప్పెట, డప్పు వాయిద్యాలు భారీగా బాణాసంచా పేలుళ్లతో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొనగా



నిమజ్జనానికి బయలుదేరిన ఎన్జీవో కాలనీ భారీ వినాయకుడు, చెక్కభజన కళాకారుల విన్యాసం

విగ్రహాన్ని సిద్ధవటం వద్ద పెన్నానదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజగోపాల్‌రెడ్డి, ఆసం నరసింహారెడ్డి, ఆదూరి రాంప్రసాద్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నగేష్‌శెట్టి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

45వ డివిజన్ లో...

కడప , ఎర్రముక్కపల్లె : కడప నగరం 45వ డివిజన్ లో గల ఊటుకూరులో గోసుల గోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం ఆయన తండ్రి గోసుల వెంకటసుబ్బారెడ్డి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప సిటీ జనరల్ సెక్రటరీ వికాస్ హరిక్రిష్ణ విచ్చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోసుల గోపాల్, సుబ్బారెడ్డి, గోసుల లక్ష్మిమోహన్ రెడ్డి మాట్లాడుతూ అన్నిదానాల్లోకి అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు ప్రజలు పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.



బై...బై...

ఆంజనేయ స్వామి గుడిలో అన్నదానం



అన్నదానంలో మేయర్ సురేష్‌బాబు

కడప, ఎర్రముక్కపల్లె : కడప చిన్నచౌక్ ఆంజనేయగుడి సమీపంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ సురేష్‌బాబు పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు రాజా, మహేష్, ప్రసాద్, శివ, బాబు పాల్గొన్నారు.

ధ్యాన్ చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

కడప, స్పోర్ట్స్ : క్రీడాకారులు మేజర్ ధ్యాన్ చంద్‌ను ఆదర్శంగా తీసుకొని రాణించాలని జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు పుష్పగిరి విద్యా సంస్థల డైరెక్టర్ ఎం. వివేకానందరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక చిన్నచౌకులో పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం క్రీడా పోటీలు నిర్వహించి బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, వ్యాయమ ఉపాధ్యాయుడు చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడాకారులతో పాఠశాల సిబ్బంది

క్రీడాకారులకు హాకీ బ్యాట్ల వితరణ



కడప, స్పోర్ట్స్ : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడాకారులకు జిల్లా హాకీ అసోషియేషన్ ఆధ్వర్యంలో హాకీ బ్యాట్స్, బాల్స్ వితరణ చేశారు. మంగళవారం కడప నగరంలో నగర పాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబాన్ బాష మాట్లాడుతూ క్రీడాకారులు ధ్యాన్ చంద్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి రోజు సాధన చేయాలని సూచించారు. అనంతరం ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు హాకీ బ్యాట్, బాల్స్, అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.వి.సుబ్బారెడ్డి, పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు సాజద్, సీఆర్‌పీ శంకర్ పాల్గొన్నారు.

అధిక కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలి

- లోక్ అదాలత్‌ను అగ్రస్థానంలో నిలపాలి
- న్యాయవాదుల సమీక్షలో జిల్లా ప్రధాన జడ్జి శ్రీనివాస్

కడప లీగల్: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో సెప్టెంబర్ 9 నిర్వహించే నేషనల్ మెగా లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి న్యాయవాదులు తగిన సహాయ సహకారాలను అందించాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ (డిఎల్ఎస్ఏ) ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయవాదుల సంఘ భవనంలో నేషనల్ మెగా లోక్ అదాలత్ విజయవంతంపై న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన జడ్జి మాట్లాడుతూ 2017 జూలై నెలలో జిల్లాలో నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్‌లో 1700లకు పైబడి కేసులను పరిష్కరించి రాష్ట్రంలో 6వ స్థానం పొందడం జరిగిందన్నారు. ఇలాంటి నేపథ్యంలో సెప్టెంబర్‌లో నిర్వహించే నేషనల్ లోక్ అదాలత్‌కు 2000ల కేసులు వచ్చేలా న్యాయవాదులు తమ వంతు సహకారాలను అందించాలన్నారు. నేషనల్ మెగా లోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి చక్కని వేదికగా గుర్తించాలన్నారు. లోక్‌అదాలత్ ప్రాముఖ్యతను కక్షిదారులకు వివరించాలన్నారు.ఇలాంటి ప్రాముఖ్యత కలిగిన నేషనల్ మెగా లోక్‌అదాలత్ ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈమేరకు కేసులకు సంబంధించిన జిల్లాలోని ఆయా కోర్టుల న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్, రెవెన్యూ, ఫారెస్టు, మునిసిపాలిటీ, ఎక్సైజ్, టెలిఫోన్, ఇన్సూరెన్స్, ఎలక్ట్రికల్ సంబంధిత అధికారులతో కూడా సమీక్షలు నిర్వహిస్తామన్నారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యు.యు. ప్రసాద్ న్యాయమూర్తులు, బార్‌అసోసియేషన్ నాయకులు అడ్వకేట్లు పాల్గొన్నారు.

భద్రంపల్లెలో భాగవత పఠనం

తొండూరు: భద్రంపల్లె తిరుమలనాథ స్వామి ఆలయంలో ప్రజలు భాగవత పఠనం నిర్వహిస్తున్నారు. ఐదు రోజులు నిర్వహిస్తామన్నారు. పలువురు ప్రజలు మాట్లాడుతూ మండలం సస్యశ్యామలంగా ఉండాలని, వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలని కోరుతూ భాగవత పఠనం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ ప్రజలే కాక చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.


భాగవత పఠనంలో భక్తులు, ప్రజలు

సమష్టి కృషితోనే భాషా పరిరక్షణ

గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్‌కు ఘన నివాళులు

వేంపల్లె: తెలుగు భాషను మాట్లాడేందుకు సమష్టిగా కృషి చేయాలని, తెలుగు భాషా పితామహుడు, వ్యవహారిక భాషగా మార్చిన మహనీయుడికి మనమిచ్చే గౌరవం ఇదేనని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్లు భగవన్నారాయణ, బసవరావు పేర్కొన్నారు. ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డైరెక్టర్లు మాట్లాడుతూ విద్యాబోధన మాతృభాషలో ఉన్నప్పుడే సక్రమంగా అవగాహన కలుగుతుందన్నారు. ట్రిపుల్‌ఐటీల్లో సాంకేతిక విద్య, మాతృభాషలోని పంచతంత్ర కథలు, పేదరాసి పెద్దమ్మ, తెనాలి రామకృష్ణుడు వంటి పుస్తకాలు చదవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పరిపాలనా అధికారులు అమరేంద్ర కుమార్ సంద్ర, అకడమిక్ డీన్ కొండారెడ్డి, ఫైనాన్స్ అధికారి భానుకిరణ్, ప్రొఫెసర్లు కేవీఎల్‌ఎన్ రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, లక్ష్మీనరసప్ప, కోఆర్డినేటర్ బ్రహ్మానందయ్య, మీనాక్షి దేవి, భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ బాలికల హైస్కూల్‌లో...

వేంపల్లె: తెలుగుభాషను రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ సుధాకర్ పిలుపునిచ్చారు. వేంపల్లె జడ్పీ బాలికల హైస్కూల్లో తెలుగు భాష పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం, అంతర్జాతీయ క్రీడా దినోత్సవంపై నిర్వహించిన సమావేశంలో తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి, హాకీక్రీడా పితామహుడు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ఇంగ్లీష్ మోజుతో తెలుగును మరిచిపోకూడదన్నారు. తెలుగు పద్యాలు, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులను అందించారు. డీఎస్పీ సుధాకర్, హెచ్ ఎం మేరీలను శాలువ, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి నేతలు శ్రీనివాసులు, మహేష్ బాబు, ఉపాధ్యాయులు రమాదేవి, పీఈటీ జయప్రద, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ట్రిపుల్‌ఐటీలో తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని మాట్లాడుతున్న డైరెక్టర్లు భగవన్నారాయణ, బసవరావు, తెలుగు భాషా దినోత్సవ సభలో మాట్లాడుతున్న డీఎస్పీ సుధాకర్

సింహాద్రిపురంలో....

సింహాద్రిపురం: తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి సేవలు ప్రశంసనీయమని కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌బాబు, సీనియర్ అధ్యాపకుడు, కళాశాల ప్రాంగణ నియమాధికారి సురేష్‌బాబు తెలిపారు. మంగళవారం పాలిటెక్నిక్ కళాశాలలో ఫైన్ ఆర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవం, హెల్త్ అండ్ ఫిట్‌నెస్ ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తెలుగు భాషకు చేసిన సేవలను గుర్తించి ఆయన జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా ఏటా ఆగస్టు 29న చేసుకుంటున్నామన్నారు. ధ్యాన్ చంద్ జయంతిని క్రీడా దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. అధ్యాపకులు సుబ్బారెడ్డి, రాంబాబు, కృష్ణకిషోర్, వీరాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వలన మానసిక దృఢత్వం, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, ఆరోగ్యం కలుగుతాయన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొని అన్ని విధాలా మంచి ఫలితాలు పొందాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తెలుగు భాషా ప్రసంగాలపై నిర్వహించిన పోటీలో ప్రిన్సిపాల్ అశోక్‌బాబు ప్రథమ, ద్వితీయ బహుమతులు దేవేందర్ రెడ్డి, నరేష్‌కు అందించారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం


సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం

పులివెందుల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రామగోపాల్, స్కూల్ కమిటీ ఛైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, తెలుగు పండితుడు శంకర్ గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ నేడు చాలా దేశాల్లో, చాలా రాష్ట్రాల్లో వారి మాతృభాషకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. సొంత భాషపై పట్టు లోపిస్తే ముఖ్యంగా పిల్లల్లో సరైన వ్యక్తీకరణ ఉండదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయశంకర్ , విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అచ్చ తెలుగు ఉపాధ్యాయులు

వేంపల్లె: తెలుగు భాష కన్నా కమ్మనైన భాష లేదని ఎందరో మహనీయులు చాటిచెప్పారు. ప్రస్తుతం తెలుగుభాషను, వేషాన్ని మరచిపోతున్న రోజుల్లో తెలుగు ఉపాధ్యాయులుగా తెలుగును బతికించాలని ఉపాధ్యాయులు చెరుకూరి శ్రీనివాసులు, పాలెం మహేష్‌బాబు కృషిచేస్తున్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితిని వేంపల్లెలో ఏర్పాటు చేసి తమవంతు కృషిచేస్తున్నారు. తాము పాటించి అందరూ పాటించేలా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి సోమవారం పాఠశాలకు వెళ్లే సమయంలో వేషధారణ పంచ, చొక్కాతో వెళ్తున్నారు. మూడేళ్లగా కొనసాగిస్తున్నామని ఉపాధ్యాయులు చెబుతున్నారు.


పంచ, చొక్కాతో శ్రీనివాసులు, మహేష్‌బాబు

నేటి నుంచి పల్లె నిద్ర

చక్రాయపేట: మండలంలో 30వ తేదీ బుధవారం నుంచి పల్లె నిద్ర చేపడుతున్నట్లు ఎంపీడీఓ విజయమ్మ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ఆయా గ్రామాల్లో నిద్ర చేసి వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. 30న అద్దాలమర్రి, సెప్టెంబర్ 9న గండి కొప్పోలు, 11న చక్రాయపేట, 13న మారెళ్లమడక, అక్టోబర్ 11న కుమార్లకాల్వ, 2018 జనవరి 8వ తేదీ ఎర్రబొమ్మనపల్లె, ఫిబ్రవరి 12న కె రాజుపల్లె, మార్చి 12వ తేదీ ఎర్రగుడి, ఏప్రిల్ 9న కల్లూరుపల్లె, మే 14న కుప్పం, జూన్ 11న నెర్సుపల్లె, జూలై 9న సురభి, ఆగస్టు 13న చిలేకాంపల్లె, సెప్టెంబర్ 10న గడ్డంవారిపల్లె, అక్టోబర్ 8వ తేదీన మహదేవపల్లె, నవంబర్ 12న గంగారపువాండ్లపల్లె గ్రామాల్లో ఆయా తేదీల్లో పల్లె నిద్ర కార్యక్రమం ఉంటాయన్నారు. అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

నేడు నూతన కార్యవర్గ ఎన్నిక

పులివెందుల టౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి కొండారెడ్డి తెలిపారు. ఈ ఎన్నిక పట్టణంలోని బొగ్గుడుపల్లె ప్రాథమిక సహకార పరపతి సంఘంలో బుధవారం నిర్వహిస్తారన్నారు. ఎన్నికైన 9 మంది డైరెక్టర్లు 28వ తేదీ తప్పక హాజరు కావాలన్నారు. వీరు కొత్త అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు, ఆఫీస్ బేరర్లను ఎన్నుకుంటారన్నారు.

వైసీపీ నవరత్నాలపై రేపు అవగాహన

పులివెందుల టౌన్: వైసీపీ ప్రవేశపెట్టిన తొమ్మిది హామీలపై 31న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశం పట్టణంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. కావున ఈ సదస్సుకు పార్టీ శ్రేణులు, బూత్ కమిటీ కన్వీనర్లు, కౌన్సిలర్లు, సభ్యులు హాజరై అవగాహన సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన తొమ్మిది హామీలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.

సినిమా గైడ్

పులివెందుల	
మారుతి	: అర్జున్ రెడ్డి
లక్ష్మీ	: ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	: నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	: జయ జానకి నాయక
సుజాత	: వివేకం
వేంపల్లె	
తిరుమల	: శమంతకమణి
వెంకటేశ్వర	: ఫిదా
నూర్జహాన్	: గౌతంనంద

ఉద్యోగం కల్పించకుంటే ఎలా బతకాలి

వేముల: ఉద్యోగం కల్పించకుంటే మేమెలా బతకాలని యూసీఐఎల్ భూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎం తుమ్మలపల్లె వద్ద నిర్మించిన యూసీఐఎల్ కర్మాగారానికి తమ పొలం తీసుకున్నారని చిట్టి బోయిన సుబ్బమ్మ, ఓబులేసు దంపతులు వాపోయారు. ఎం తుమ్మలపల్లెలో 728/10బి సర్వే నెంబర్‌లో 3.02 భూమి ఉండగా అందులో 13సెంట్లు మాత్రమే తీసుకుని మిగిలిన భూమిని మళ్లీ తీసుకుంటామన్నారు. ఇందుకుగాను ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు. దీంతో సుబమ్మ అల్లుడికి ఉద్యోగం కూడా ఇచ్చారు. ఆ ఉద్యోగం నచ్చక తమ అల్లుడు ఉద్యోగం మానేశాడన్నారు. ఈ విషయమై యూసీఐఎల్ అధికారులను అడిగితే మళ్లీ అవకాశం కల్పిస్తామన్నారన్నారు. యూసీఐఎల్ అధికారులు అలి, ప్రానేష్ పలు మీటింగ్‌లలో కూడా ప్రకటించారన్నారు. అయితే 28వ తేదీ భూమి కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పిస్తూ జాబితా విడుదల చేశారన్నారు. ఆ జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సుబ్బమ్మ నిరాశ చెంది ఆస్పత్రి పాలైంది. సుబ్బమ్మకు ఇద్దరు కుమార్తెలు. యూసీఐఎల్‌లో ఉద్యోగం రాకుంటే మేము బతికేందుకు ఇబ్బందులు పడతామని, ఉద్యోగం కల్పించాలని కోరుతున్నారు.

గెలుపునకు సహకరించిన వారికి కృతజ్ఞతలు

పులివెందుల టౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయీస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికల్లో తమ ప్యానెల్ గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ డైరెక్టర్లు సునందనరావు, రాజకుళాయప్ప, నాగ్గానాయక్, హేమశేఖరాలరెడ్డి, పిచ్చయ్య, వెంకటలక్షుమ్మ, వెంకటరెడ్డి, కణికరమ్మ, ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికల్లో తమ విజయానికి కృషిచేసిన ఎన్జీఓ సంఘ నేతలకు, ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వేపచెట్టుకు పాలు

చక్రాయపేట: వేపచెట్టుకు పాలుకారుతుండడం చూసి బ్రహ్మంగారు చెప్పిన మాట ఇదేనని పలువురు చర్చించుకుంటున్నారు. బాలతిమ్మయ్యగారిపల్లె సమీపంలో ఒక వేపచెట్టుకు పాలు కారడం విశేషం. నడిపెన్న కుమారుడు ఓబులేసు పొలంలో ఉన్న వేపచెట్టుకు సోమవారం సాయంత్రం నుంచి భారీగా పాలు కారుతుండడం గ్రామస్తులు గమనించారు. ఆ వేపచెట్టుకు బొటికెన వేలంత రంధ్రం పడింది. దీంతో ఆ రంధ్రంలోని పాలు వేగంగా వస్తున్నాయి. రంధ్రంలో వేలు పెట్టినా పాలు నిలిచిపోకుండా బయటకు రావడం గమనార్హం. ఆ పాలు తాగేందుకు ఎంతో మధురంగా ఉన్నాయని, వేపచెట్టు పాలు చేదుగా రావాలి కానీ తియ్యగా రావడంతో ఆశ్చర్యమేస్తోంది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు చెట్టు వద్దకు తండోపతండాలుగా వెళ్లి పూజలు చేసి టెంకాయలు కొడుతున్నారు. మండల ప్రజలకు తెలియడంతో ఎందరో వెళ్లి చూసి ఆశ్చర్యపడుతున్నారు. వేపచెట్టుకు పాలు కారడమనేది అక్కడక్కడా జరిగినదే.


వేపచెట్టుకు పాలు కారుతున్న దృశ్యం

మూడు నెలలైనా...డబ్బు చెల్లించని అధికారులు

చాపాడు : కడప మార్కెట్‌యార్డులో మూడు నెలల క్రితం 16 క్వింటాళ్ల ఎండిన పసుపును రూ.96,600లకు విక్రయించానని, అయితే కడప మార్కెటింగ్‌శాఖ అధికారులు తనకు ఇంతవరకు డబ్బులు చెల్లించలేదని సీతారామపురం గ్రామానికి చెందిన వనిపెంట పుల్లమ్మ ఆరోపించారు. అధికారులు నెల రోజులకు డబ్బులు చెల్లిస్తామని చెప్పి ఇప్పటికీ చెల్లించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బుల గురించి అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు డబ్బులను తమ బ్యాంకు ఖాతాలో జమ చేయాలని ఆమె కోరారు.

లక్షలు వెచ్చించి...లక్షణంగా వదిలేశారు

ఖాజీపేట: లక్షలు వెచ్చించి భవనం నిర్మించారు. ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోకపోవడంతో నిరుపయోగంగానే మిగిలిపోయింది. స్థానిక మండల కార్యాలయాల సముదాయంలో అంగన్‌వాడీ సెంటర్ కొరకు ఐదేళ్ల క్రితం లక్షలాది రూపాయలు వెచ్చించి భవనం నిర్మించారు. ఈభవనం నిర్మించారే కానీ ప్రారంచకుండా వదిలేశారు. ప్రభుత్వ సముదాయానికి వినియోగించుకుంటే సరిపోతుందని స్థానికులు చెబుతున్నారు. భవనం లేక ఎన్టీఆర్ గృహాలకు ఇచ్చే సిమెంటు మైదుకూరుకు వెళ్ళి తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ భవనం గృహ నిర్మాణశాఖకు ఇస్తే లబ్ధిదారులకు మేలు జరుగుతుందని పలువురు చెబుతున్నారు. అధికారులు స్పందించి లబ్ధిదారులకు అందుబాటులో సిమెంటుకు అవసరమైన భవనాన్ని ఇవ్వాల్సిన అవసరం ఎంతైన వుంది.


ప్రారంభానికి నోచుకోని భవనం



భవనాన్ని ఉపయోగించుకోవాలి

భవనం నిర్మించి ఉపయోగించుకోకుండా వదిలేశారు. ఏదైనా ప్రభుత్వ కార్యాలయానికి ఉపయోగించుకుంటే మంచిది. ప్రజాధనం వృధా కాకుండా భవనాన్ని ఎన్టీఆర్ గృహాలకు అందించే సిమెంటు బస్తాల కొరకు వినియోగించాలి. భవనం లేకపోవడంతో మైదుకూరుకు వెళ్ళి సిమెంటు బస్తాలు తెచ్చుకునేందుకు లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు గమనించి భవనం ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలి.

-డి.ఎన్.ఎరుకలరెడ్డి,
రైతు సంఘం నాయకుడు

మాతృభాష గొప్పది

దువ్వూరు: తెలుగుభాష స్వచ్ఛదనం, తెలుగు కమ్మదనం గురించి తెలుగులో మాట్లాడే వారికే సొంతమని రేడియో వ్యాఖ్యాత, టీటీడీ ధార్మిక మండలి ఉపన్యాసకుడు ఎ.వి.నారాయణ పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరులోని షిరిడీసాయి హైస్కూలులో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.వి.నారాయణ మాట్లాడుతూ తెలుగుభాష గొప్పదనం గురించి వివరించారు. మాతృభాషను మరువరాదన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ ప్రచారకర్త ఓబులేసు మాట్లాడుతూ నేడు తెలుగుభాష కనుమరుగు అవుతుందని, పూర్వం అక్షరాస్యులు, నిరక్షరాస్యులు కూడా చక్కటి తెలుగు పద్యాలను, గేయాలను పని పాటలలో ఆలపించేవారన్నారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మస్తాన్, తెలుగు పండితుడు ఇజ్రాయిల్ వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామమూర్తి గురించి వివరించారు. సామాజిక కార్యకర్త, డ్యాన్స్‌మాస్టర్ జెర్రి శంకర్ విద్యార్థులచే సాంప్రదాయ నృత్యం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి



మైదుకూరులో రిలేదీక్షలు చేపడుతున్న కార్మిక సంఘాల నాయకులు

మైదుకూరు : విభజన చట్టం మేరకు కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళనలు చేపట్టారు. స్థానిక మండల కార్యాలయాల సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన శిబిరంలో సీఐటీయూ, ఆర్‌డీయఫ్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంయుక్తంగా 24 గంటల పాటు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని మూడేళ్లుగా అడుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు వల్ల దాదాపు 25వేల మందికి ఉద్యోగాలు, లక్ష మందికి ఉపాది లభిస్తుందని, ఉక్కుపరిశ్రమ హక్కు అని పేర్కొన్నారు. కాగా బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఆందోళనలలో యస్‌యఫ్ఐ,డివైయఫ్ఐ,ఆర్‌డీయఫ్ నాయకులు ఎం.చిన్న, సునీల్, జగన్‌మోహన్‌లు, సీపీయమ్ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమే... పేదల జీవనాధారం

చాపాడు : మండలంలోని పేదలు పాడిపరిశ్రమ ద్వారా జీవనోపాధి పొందవచ్చని చాపాడు పశువైద్య అధికారిణి గీతాప్రియ అన్నారు. నెర్రవాడ గ్రామంలో మంగళవారం జిల్లా పశుగణాంకశాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాప్రియ మాట్లాడుతూ పచ్చిగడ్డిని మేతగా ఇస్తే పాలదిగుబడి ఎక్కువగా వస్తుందన్నారు. ఈ శిబిరంలో 42 సాధారణ, 23 గర్భకోశ, 46 దూడలకు నట్టల నివారణ మందులు, 327 గొర్రెలు, మేకలకు పంపిణీ చేశారు. 392 గాలికుంటువ్యాధి టీకాలు వేసినట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో చిన్న గురవలూరు పశువైద్య అధికారిణి శిరీష, గోపాలమిత్రలు రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, సుబ్బయ్య, నారాయణ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం


విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

చాపాడు: క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని హెడ్మాస్టర్ నరహరిశర్మ అన్నారు. జాతీయ క్రీడలు, తెలుగుభాష దినోత్సవాల సందర్భంగా మంగళవారం లక్ష్మిపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ప్రోత్సాహం ఇస్తున్నామన్నారు. విద్యార్థులకు త్రోబాల్, 200, 400 మీటర్ల పరుగు పందేలు, షాట్‌పుట్, లాంగ్‌జంప్, వాలీబాల్ వంటి పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించారు.గిడుగు రామమూర్తిపంతులు, ధ్యాన్‌చంద్‌లను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ సుమలత, ఉపాధ్యాయులు భారతి, పీఈటీ ఉపాధ్యాయుడు ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి


విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

దువ్వూరు: ప్రభుత్వం విద్యారంగంలో అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి శైలజ పేర్కొన్నారు. మంగళవారం పుల్లారెడ్డిపేటలోని కస్తూరిబాగాంధీ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థినులతో మాట్లాడుతూ గురుకులంలో వసతులు, విద్యాబోధనపై అడిగి తెలుసుకున్నారు. మహిళలు ప్రతి రంగంలో రాణించాలని, ఉన్నత విద్యను అధిరోహించేందుకు కిందిస్థాయి నుంచి పట్టుదలతో విద్యను అభ్యసించాలని సూచించారు. అనంతరం గురుకులంలోని సౌకర్యాలను, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌వో నాగలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీనగరంలో పట్టపగలు చోరీ

మైదుకూరు : పట్టణ శివారులోని శ్రీనగరంలో మంగళవారం మధ్యాహ్న సమయం లో చోరీ జరిగింది. కశెట్టి క్రిష్ణయ్య అనే రైతు వర్షాలు కురవడంతో పొలం పనుల నిమిత్తం ఉదయాన్ని ఇంటికి తాళం వేసి వెళ్లారు. తిరిగి సాయంత్రం ఇంటికి రాగా, బీగాలు పగుల కొట్టి ఉండటంతో ఇంటిలోకి వెళ్లి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించారు. బీరువాలో ఉన్న దాదాపు 12తులాలు బంగారం, వెండి దొంగలించినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రామకృష్ణ తన సిబ్బందితో కలసి చోరీ జరిగిన తీరును పరిశీలించి డాగ్‌స్క్వాడ్, వేలినిర్ధారణ నిపుణులను పిలిపించే ఏర్పాట్లు చేస్తున్నారు.

సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్

మైదుకూరు : పట్టణంలోని కోర్టు ఆవరణలో సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జడ్జి సత్యకుమారి పేర్కొన్నారు. పరిష్కారం కాని వివిధ రకాల కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కుటుంబం కేసులు పరిష్కరించవచ్చని, ఈఅవకాశాన్ని మైదుకూరు, ఖాజీపేట, దువ్వూరు, చాపాడు మండలాల వారు వినియోగించుకోవచ్చని ఆమె తెలిపారు.

పరివర్తనపై కళాజాత

మైదుకూరు : పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో మంగళవారం రాత్రి పోలీసుల ఆధ్వర్యంలో పరివర్తన కార్యక్రమంపై కళాజాత నిర్వహించారు. మట్కా ఆడటం వల్ల కలిగే నష్టాలను, కుటుంబం నాశనం అయ్యే పరిస్థితులను జానపద గీతాల ద్వారా కళాకారులు ప్రజలకు అవగాహన కల్గించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

విలేకరులపై దాడికి నిరసనగా ఆందోళన



మైదుకూరులో ఆందోళన చేస్తున్న పాత్రికేయులు

మైదుకూరు : చెన్నూరులో పాత్రికేయులపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం మైదుకూరులో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో పాత్రికేయులు ఆందోళన నిర్వహించారు. వినాయక చవితి పండుగ రోజు చెన్నూరులో ఇద్దరు విలేకరులపై కొందరు దాడి చేసిన ఘటనపై అన్ని ప్రాంతాల్లో నిరసన వ్యక్తమైంది. కాగా మైదుకూరులో స్థానిక మండల తహసీల్దారు కార్యాలయం నుంచి రాయల్ కూడలి వరకు విలేకరుల బృందం నిరసన ర్యాలీ నిర్వహించి, విలేకరులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. పత్రికా స్వేచ్ఛను హరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల డిప్యూటీ తహసీల్దారు అహ్మద్, డీఎస్పీ శ్రీనివాసులకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు యాపరాల వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి వాసు, బొమ్మిశెట్టి మోహన్, నందిరెడ్డి నాగశివారెడ్డి, కశెట్టి చంద్ర, శేగినేని.మురళి, బద్వేలి.సుబ్బరాయుడు, దస్తగిరి, రాము, చంద్ర, శివానందరెడ్డి,బాస్కర్‌రెడ్డి, వరకుమార్, చంద్ర, సుబ్బయ్య, వరకుమార్, శీకాకొల్లు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆర్డీవోకు వినతి

జమ్మలమడుగు రూరల్: ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, వంట ఏజెన్సీల కార్మికులు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో కనిపించని స్వచ్ఛభారత్


స్టాఫ్‌రూం కిటికీ పక్కనే చెత్తకుప్ప

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్ కాలేజిల్లో స్వచ్ఛ భారత్ కేవలం ప్రకటనలకే పరిమితమైందన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇక్కడ విద్యార్థులు, అధ్యాపకులతో సహా చెత్తను స్టాఫ్‌రూం, ఆటస్థల పరిసరాల్లో పడేసి మరింత దుర్గంధంగా మారుస్తున్నారు. పై అంతస్తులో విద్యార్థులు క్లాస్‌రూంల పక్కనే పడేస్తుండటంతో అవి వర్షపు నీరువెళ్లే తూములకు అడ్డుపడుతున్నాయని దీని వల్ల క్లాస్‌రూంల పైభాగంలో నీరు నిలిచి పూర్తిగా ఉరుస్తున్నట్లు స్థానిక జడ్పిపాఠశాల ఉపాధ్యాయులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమ విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలోని కాగితాలను, చెత్తను ఎప్పటికప్పుడు ఏరిపారేస్తుంటే వీరుమాత్రం ఇలా చేయడం సరికాదని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు తినుబండారాలు తెచ్చుకునిచెత్తను పైభాగంలో పారవేయడం గమనార్హం. ఈవిషయంలో అధ్యాపకులు,ప్రిన్సిపాల్స్ తగిన శ్రద్ధ తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్వచ్ఛభారత్‌పై అనేక ర్యాలీలు, ప్రకటనలు చేస్తున్న వీరు తమ వద్దకు వచ్చేసరికి అసలు పాటించడంలేదు. కొన్ని నెలలుగా చెత్తను ఇక్కడే పారేస్తుండటంతో గాలికి కాగితాలు, చెత్త ఆటస్థలం అంతటా విస్తరిస్తోంది. చెత్తను బుట్టలో వేసి నగరపంచాయతి ట్రాక్టర్స్, ఆటోలకు తరలించాల్సి అధ్యాపకులే స్టాఫ్ రూం కిటికీల గుండా చెత్తను పారేస్తూ దిబ్బగా మార్చేశారు.

నష్టపరిహారం పెంచాలని వినతి

జమ్మలమడుగు: జమ్మలమడుగు-ముద్దనూరు నాలుగు రోడ్ల విస్తరణలో భాగంగా పట్టణంలోని పాత బస్టాండు మొదలుకుని ప్రొద్దుటూరులోని ఆర్‌అండ్‌బీ బంగ్లా వరకు వాణిజ్య సముదాయాలు, స్థలాలు కోల్పోతున్న బాధితులు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. మంగళవారం ఆ సందర్భంగా ఆర్డీవో కార్యాలయ ఆవరణంలో రోడ్డు విస్తరణలో భాగంలో ఆస్తులు కోల్పోతున్న బాధితులు విలేకరులతో మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఒక సెంటు స్థలానికి రూ.10.20 లక్షలు నష్టపరిహారం చెల్లిస్తుందని హామీ ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఒక సెంటు స్థలానికి రూ.4.30 లక్షలు చెల్లించడం అన్యాయమన్నారు. వాణిజ్య సముదాయాలు కోల్పోవడం వలన తమ కుటుంబాలు రోడ్డున పడవలసి వస్తుందని వాపోయారు. ఆర్డీవో, జిల్లా కలెక్టర్ తమపై దయచూపి నష్టపరిహారం పెంచి చెల్లించాలని కోరారు.

ఎక్కువ నష్టపరిహారం చెల్లిస్తున్నాం - ఆర్డీవో

నాలుగు లైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా స్థలాలు, వాణిజ్య సముదాయాలు కోల్పోయిన బాధితులకు కడప, తిరుపతి వంటి నగరాల్లో స్థలాలు, వాణిజ్య సంస్థలు కోల్పోయినవారికి ఇచ్చిన దానికంటే ఎక్కువ మొత్తంలో నష్టపరిహారం చెల్లిస్తున్నామన్నారు. సెంటు స్థలానికి రూ.4.30 లక్షలు చెల్లిస్తున్నామన్నారు. స్టక్చర్లు కోల్పోయిన వారికి వంద రూపాయలకు అదనంగా రూ.12 కలిపి ఇస్తున్నామన్నారు. బాధితులు జిల్లా కలెక్టర్‌కు అర్జీ పెట్టుకుంటే ఆయన ప్రభుత్వానికి బాధితులకు మధ్యవర్తిగా (ఆర్బిట్రేటర్) వివరించే అవకాశం ఉందన్నారు. బాధితులు కోర్టుకు కూడా వెళ్లే అవకాశం ఉందని సూచించారు.

చెక్కుల పంపిణీ

తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం నాలుగు రోడ్ల విస్తరణలో స్థలాలు, వాణిజ్య సంస్థలు కోల్పోయిన బాధితులకు తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. 67 మంది బాధితులకు ఈ సందర్భంగా ఆయన చెక్కులు పంపిణీ చేశారు.

ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఐక్యంగా ఉద్యమించాలి


సమావేశంలో మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం గౌరవాధ్యక్షుడు పొన్నారి దస్తగిరి

జమ్మలమడుగు రూరల్: కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, అందుకు అందరూ కలిసికట్టుగా ఉద్యమించాలని పలువురు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జమ్మలమడుగు ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నందు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పెన్షనర్స్ సంఘం గౌరవాధ్యక్షుడు మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వలన కడపజిల్లాలో ఉద్యోగ, ఉపాధి దొరుకుతుందని తెలిపారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ జమ్మలమడుగులో నిరుద్యోగులు విపరీతంగా పెరిగిపోతున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను విభజన చేసే సమయంలో కడపజిల్లాకు ఉక్కు ఫ్యాక్టరీ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. టీడీపీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి డేవిడ్‌రాజు, వినయ్, సీఐటీయూ కార్యదర్శి లక్ష్మినారాయణ, రజక సంఘం అధ్యక్షుడు చెన్నప్ప, రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, డీవైఎఫ్ఐ ఎల్లయ్య, సుబహాన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆశరేపిన వాన... విస్తారంగా వరి సాగు


సాగు చేసిన వరి పంట

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు మండలంలో వరి సాగు రైతులు విస్తారంగా సాగు చేశారు. మండలంలో అంబవరం, హనుమత్X గిరి, గూడెం చెరువు, బీఆర్‌కొట్టాల, బొమ్మేపల్లె, పెద్దదండ్లూరు, దేవగుడి, సుగుమంచిపల్లె, సిరిగేపల్లె తదితర గ్రామాల్లో వరి పంటలు బాగా పండిస్తారని మండలంలోని ప్రజలందరికి తెలిసిందే. పెన్నానదిలో బోర్ల కింద రైతులు వరి సాగు చేస్తారని, ఆధాన్యం మంచి దిగుబడితోపాటు వరి ధాన్యం రుచికరంగా ఉంటాయని స్థానికులు చెప్పుకుంటుంటారు. అందులో భాగంగా ఆగస్టు 20వ తేదీ నుంచి భారీ వర్షం కురవడంతో బోర్లకు, పెన్నానది గుంతల్లో నీళ్లు చేరాయి. దీంతో రైతులు వరినార్లు పంట సాగు చేశారు. జమ్మలమడుగు మండలంలో 250 హెక్టార్లకు పైగా వరి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ రైతులు తెలిపారు. కూలీలకు కూడా మంచి గిరాకీ ఉందని రైతులు తెలిపారు.

అవీ.. ఇవీ..

డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయండి

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు పట్టణంలోని పలు వీధుల్లో డ్రైనేజీ కాలువల్లో వ్యర్థపదార్థాలు పేరుకుపోయాయని వెంటనే వాటిని శుభ్రం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనారాయణ శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఎత్తపువారి కాలనీ, డీఎస్పీ బంగ్లా ఎదురుగా తదితర చోట్ల మురికినీరు, వర్షపునీరు కలుషితం అయ్యాయన్నారు. దోమలతో స్థానికులు అల్లాడుతున్నారన్నారు. ముద్దనూరు రోడ్డులో డ్రైనేజీ కాలువలు, మంచినీటి కుళాయిల వద్ద నీరు కలుషితమై ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. దీంతో వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. మున్సిపల్ అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి


చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు శాఖా గ్రంథాలయంలో మంగళవారం సంఘ సంస్కర్త గిడుగు రామ్మూర్తి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రదేశంలో వ్యవహారిక భాషోద్యమానికరి మూలపురుషుడు గిడుగు రామ్మూర్తి అన్నారు. అనంతరం డాక్టర్ ఎం.ఎల్.నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన గిడుగు రామ్మూర్తి సేవలను గూర్చి కొనియాడారు. గ్రంథాలయం సమీపాన విద్యార్థులకు చిచ్చరపిడుగు గిడుగు రామ్మూర్తి వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి శివగణపతి, బండారు శ్రీనివాసులు, గ్రంథాలయ అధికారి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీరు


ఇళ్ల మధ్యలో దారికి అడ్డంగా నిలిచిన నీరు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగులో ఇటవల తుఫాను కారణంగా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. మోరగుడిలోని తాడిపత్రి రోడ్డు, కోవెలకుంట్ల రోడ్డులలో తుఫాను కారణంగా కురిసిన వర్షానికి చేనేత కార్మికుల పడుగు, అల్లులు కట్టే దోళ్లు నీళ్లలో ఉన్నాయి. దీంతో గత అయిదు రోజుల నుంచి చేనేత కార్మికులు పని లేకుండా ఖాళీగా ఉన్నారు. కొన్ని చోట్ల అల్లులు కట్టే ప్రదేశం కంపచెట్లలో నీరు నిలువ ఉండడం వలన మోటార్ల ద్వారా పంపింగ్ చేశారు. కోవెలకుంట్ల రోడ్డు ప్రధాన రోడ్డు పక్కనే ఇండ్ల మధ్య దారికి అడ్డంగా వర్షపునీరు నిలువ ఉన్నాయి. గ్రామ పంచాయతీ అధికారులు నీళ్లు ఎక్కువగా ఉన్న చోట్ల మోటార్ల ద్వారా తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

జడ్పీ హైస్కూల్‌లో చెట్లకిందే చదువులు

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల పేర్లనాగిరెడ్డి ఉన్నత పాఠశాలలో చదువులు చెట్లకిందనే సాగుతున్నాయి. వర్షాలకు రూములు ఉరుస్తున్నాయి. దీంతో వరండాల్లో, చెట్లకింద చదువు సాగుతోంది. చెట్లకింద చదువుకునేందుకు కూడా వీల్లేకుండా నీరు నిలిచి ఉంది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే మరమ్మతులు చేయించడంతో పాటు, కొత్తగదులను మంజూరు చేయించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

తెలుగుభాష తీయనైనది

సికె.దిన్నె: తెలుగు భాష ఎంతో తీయనైనదని, దీనిని ప్రతి ఒక్కరూ ఆస్వాదించాలని ఎంఈవో నాగమునిరెడ్డి తెలిపారు. మండలంలోని చింతకొమ్మదిన్నెలో మంగళవారం తెలుగుభాష దినోత్సవం సందర్భంగా గడుగు రామమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర భాషపై పట్టు సాధించాలంటే మాతృభాషపై పూర్తి పట్టు ఉండాలన్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలనే పెద్దల సామెతను గుర్తుంచుకొని తెలుగును నేర్పించాలన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో మొక్కల పెంపకం

వీరపునాయునిపల్లె: స్థానిక మండల తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల ప్రాంగణాల్లో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కల పెంపకాన్ని చేపడుతున్నట్లు ఎంపీపీ ప్రసాదరెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం పచ్చదనం పరుచుకునేందుకు ప్రణాళికలు తయారు చేశామని, ఇందులో భాగంగానే 1000 మొక్కలు నాటేందుకు గుంతలు తీయించామని, మొక్కల రక్షణ కోసం చుట్టూ కంచెను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వారం రోజుల్లో ఈ కార్యక్రమాన్ని చేపడతామన్నారు.

ప్రతి రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించాలి


రికార్డులు పరిశీలిస్తున్న ఏపీడీ విజయ కుమారి

చెన్నూరు: ఉపాధి హామీ పథకంలో నిర్వహించే 22 రకాల రిజిష్టర్లు సక్రమంగా ఉన్నప్పుడే పనులు బాగుంటాయని డ్వామా ఏపీడీ విజయకుమారి అన్నారు. స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలోని రికార్డులను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. పనుల పుస్తకాలు, ఎంబుక్, పేఆర్డర్ ఫైళ్ళు, సాంకేతిక అనుమతులు, సామాజిక తనిఖీ వంటి రికార్డులలో ఏమాత్రం తప్పులు దొర్లకూడదన్నారు. వర్క్ ఫైల్ అప్‌డేట్‌గా ఉండాలన్నారు. ప్రతి మూడు నెలలకొక్క రికార్డులన్నీ తనిఖీ చేసుకుంటే ఉన్నత పులు సరి చేసుకోవచ్చన్నారు. సెంట్రల్ టీం పరిశీలనకు వచ్చినప్పుడు రికార్డులు బాగుంటే వారి దృష్టిలో ఉపాధిహామీ పథకం బాగా చేసినట్లవుతుందన్నారు. అలా కాకుండా తప్పులుంటే సిబ్బందికి సమస్యలొస్తాయన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రేష్మ, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పశువైద్యశాలకు మరమ్మతులు చేయరూ...!

వీరపునాయునిపల్లె: గ్రామీణ ప్రాంతల్లోని మూగ జీవాలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అప్పట్లో ఏర్పాటుచేసిన పశువైద్యశాలలు నేటికి శిథిలావస్థకు చేరుకున్నాయి. మండల పరిధిలోని పాయసంపల్లె గ్రామంలో పశువుల కోసం ఏర్పాటుచేసిన గ్రామీణ పశువైద్యశాల శిథిలావస్థకు చేరుకుందని పలుమార్లు ప్రజా ప్రతినిధులకు తెలియజేసినా పలితం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పశువైద్యశాలకు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్గా నిధులు విడుదల చేయించి మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారని, సంవత్సరాలు గడుస్తున్నా హామీ అమలుకు నోచుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ భవనం శిథిలావస్థకు చేరుకొని పైకప్పు పెచ్చులూడుతుండటంతో బిక్కుబిక్కుమంటూ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాలకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవం

సికె.దిన్నె: మండలంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. మంగళవారం అన్ని పాఠశాలల్లో క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో నాగమునిరెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు పిల్లలను చదువు పేరుతో మానసిక ఒత్తిడికి గురి చేయడం సరికాదన్నారు.

విద్యార్థికి వాతలు పడేలా కొట్టిన పీఈటీ

● పాఠశాల ముందు ధర్నా నిర్వహించిన విద్యార్థులు, తల్లిదండ్రులు

వల్లూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు, తల్లిదండ్రులు ధర్నా నిర్వహించారు. ఆ వివరాలల్లోకెళితే... స్థానిక పీఈటీ తిరుపాల్‌రెడ్డి విద్యార్థులను కొట్టగా వారికి వాతలు పడ్డాయి. ఈ విషయాన్ని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలుపడంతో పాఠశాలకు తాళం వేసి ధర్నా నిర్వహించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ బైఠాయించారు. దీంతో ప్రధానోపాధ్యాయురాలు చంద్రమ్మ ఫోన్ ద్వారా డిప్యూటీ డీఈవో జిలానీబాషకు, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి ఎంత నచ్చచెప్పినా వినలేదు. దీంతో అక్కడికి వచ్చిన డిప్యూటీ డీఈవోకు పిల్లలు, తల్లిదండ్రులు, స్థానికులు, ఆర్‌ఎస్‌వైఎఫ్ సంఘ నాయకులు విన్నవించారు. విచారణ చేసి ప్రతి ఒక్కరి వద్ద వివరాలు సేకరించారు. ఈ విషయంపై ఏం చర్యలు తీసుకున్నారని విలేఖరులు అడుగగా అందరి వివరాలు సేకరించామని, ఈ విషయంపై డీఈవోకు నివేదిక ఇచ్చి తదుపరి విషయాలను తెలుపుతామని తల్లిదండ్రులకు తెలుపగా వారు శాంతించారు.


విచారణ నిర్వహిస్తున్న డిప్యూటీ ఈవో

కడప సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

పెండ్లిమర్రి: నందిమండలం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా సబ్ జూనియర్స్ హ్యాండ్‌బాల్ జిల్లా జట్టుకు ఎంపికలు జరిగాయి. ఈ పోటీల్లో వేంపల్లి, అంకాలమ్మగూడూరు, కడప, చిన్నమండెం, బయనపల్లె, యర్రగుంట్ల పాఠశాలలకు చెందిన 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారి నుంచి 16 మందిని ఎంపిక చేసి సెప్టెంబర్ 2, 3 తేదీలలో కృష్ణాజిల్లాలోని జి.కొండూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ పోటీల్లో పీఈటీలు కౌశిక్, ఫ్రాన్సిస్, రామాంజనేయులు, సెక్రటరీ లక్షణ్ ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం పాఠశాల హెచ్ఎం కళావతి ఆధ్వర్యంలో క్రీడా, మాతృభాషా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పీడీ రాజశేఖర్, తెలుగు ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి ధ్యాన్ చంద్, గిడుగు రామ్మూర్తి గురించి విద్యార్థులకు వివరించారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి - జెడ్పీటీసీ

వల్లూరు: మండల పరిధిలోని సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా చూడాలని జడ్పీటీసీ వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండల సర్వసభ్య సమావేశం మండలాధ్యక్షురాలు పి.పిచ్చమ్మ, ఎంపీడీవో సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ వర్షాకాలం అయినందున దోమలు దరిచేరకుండా పారిశుధ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అంతకు ముందు అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఏవో పద్మజ మాట్లాడుతూ మండలంలో విస్తారంగా వర్షాలు పడితే రైతులు పంటలు వేసే సమయంలో సలహాలను, సూచనలు అందజేస్తామన్నారు. తాగునీటికి సంబంధించి ఎక్కడైనా లీకేజీలు వుంటే వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ లక్ష్మీప్రసన్న, శివకుమార్‌రెడ్డి, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీటీసీ వీరారెడ్డి

2019లో టీడీపీదే గెలుపు

కమలాపురం రూరల్: రాష్ట్రవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వాసుదేవరెడ్డి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అధిక మెజారిటీ సాధించడం శుభపరిణామమన్నారు. వైఎస్ జగన్ నంద్యాల ఎన్నికల్లో ధర్మానికి అధర్మానికి ఎన్నికలు జరుగుతున్నాయని ప్రచారం చేశారని, నంద్యాల ప్రజలు మాత్రం ధర్మం టీడీపీ వైపు వుందని ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు ఖాదర్‌బాష, ప్రసాద్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

కమలాపురం టౌన్ లోకి బస్సులు నడపాలి

కమలాపురం రూరల్: కడప నుంచి కమలాపురం మీదుగా ప్రొద్దుటూరుకు వెళ్లే బస్సులను కమలాపురం బైపాస్ నుంచి కాకుండా టౌన్ వరకు నడపాలని ఎస్‌ఎఫ్‌ఐ కమలాపురం డివిజన్ కార్యదర్శి బత్తల సాయి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు కమలాపురం టౌన్ లోపలే ఉన్నాయని, అధికారులు కాని విద్యార్థులు కాని టౌన్ లోపలికి వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయిస్తోందన్నారు. దాదాపు కమలాపురంలోని 150మంది బయటి ప్రాంతాల నుంచి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారని బైపాస్ పేరుతో ఆర్టీసీ వారు నడపుతున్న బస్సులు పట్టణంలోకి రావడం లేదన్నారు. అలా కాకుండా అన్ని బస్సులను టౌన్ లోకి వచ్చే విధంగా చూడాలన్నారు. అలాగే కడప-ప్రొద్దుటూరు డిపోల నుంచి స్పెషల్ బస్సులు నడపాలని, దాని వలన విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యార్థుల సమస్య పరిష్కారం కోసం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలెంపల్లె గౌతమ్, వినయ్, రాజశేఖర్, కైలాష్, తదితరులు పాల్గొన్నారు.

అర్హత గల ప్రతి సంఘానికి బ్యాంక్ లింకేజీ

చెన్నూరు: స్వయం సహాయక సంఘాలు అభివృద్ధిపరంగా, రికార్డుల పరంగా బాగా ఉంటే బ్యాంక్‌లింకేజి వస్తుందని డీఆర్‌డీఏ ప్రాజెక్టు అధికారి రామచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక మహిళా సమాఖ్య భవనంలో మంగళవారం వీవోఏ, సీసీ, ఏపీఎండీలతో సమావేశం నిర్వహించారు. రుణాలు పొంది తిరిగి సక్రమంగా చెల్లించని సంఘాల నుంచి ఖచ్చితంగా రికవరీ చేయాలన్నారు. సంఘాల సమావేశం గ్రామ సమాఖ్య పనితీరు ప్రతి విషయాన్ని అప్‌డేట్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నాగరాజు, ఏసీ రమునాథ్, ఏపీఎం వెంకటరాధిక, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

వల్లూరు: మన మాతృభాష తెలుగును ప్రతి ఒక్కరూ గౌరవించాలని జిల్లా ఒలంపిక్ సమన్వయకర్త, రాష్ట్ర ఉపాధ్యాయ ఐక్యవేదిక గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రమ్మ, పీఈటీ తిరుపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవాన్ని, జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఒంటేరు మాట్లాడుతూ మనక్రీడలకు ఆరాధ్యదైవం ధ్యాన్ చంద్, మాతృభాషను తెలుగు గిడుగు రామమూర్తిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. క్రమశిక్షణతో కూడిన ఆటలు ఆడి దేశ ప్రతిష్టను పెంచాలన్నారు. అనంతరం క్రీడాకారులకు క్రీడాదుస్తులను అందజేశారు. అలాగే మొక్కలు నాటారు. క్రీడామైదానం సరిగా లేదని, గదుల కొరత వుందని ఆయన దృష్టికి తీసుకరాగా అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో సహదేవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్ లడ్డు రూ.16 వేలు

సికె.దిన్నె: వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం చేతులోని 5 కేజీల లడ్డును బయనపల్లెకు చెందిన మిట్టా యుగంధర్‌రెడ్డి రూ.16 వేలకు దక్కించుకోగా 3 కేజీల లడ్డును శేఖర్ రూ.12 వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు. అదే విధంగా రూ.5 బిళ్లలను చెన్నకృష్ణారెడ్డి రూ.8 వేలకు దక్కించుకున్నారు. మంగళవారం ఐదో రోజు సందర్భంగా మిట్ట నారాయణరెడ్డి నగర్‌లో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద లక్ష్మిరెడ్డి, జయప్రకాష్, రెడ్డిప్రసాద్, వర్మ అన్నదానం చేశారు. అనంతరం విగ్రహ ఊరేగింపులో బాణాసంచా పేల్చుతూ నిమజ్జనానికి తరలించారు.


అన్నదానం చేస్తున్న దృశ్యం

సింహాద్రిపురం మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	7674950740	హౌసింగ్ ఏఈ	7093931133
ఎంపీడీఓ	9959558658	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9100122393
ఎస్ఐ	9440796978	ఎంఈఓ	9966452012
పీఆర్ ఏఈ	9440979754	ఏఓ	9966438569
విద్యుత్ ఏఈ	9440811936	వైద్యాధికారి	9491358849

బైబై గణేశా





నిమజ్జనంలో చిందులేస్తూ వెళ్తున్న భక్తులు, వేంపల్లె గాజులపేట వినాయక నిమజ్జనం కోలాహలం

పులివెందుల టౌన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో కాలువుదీరిన వినాయకునికి మంగళవారం ఘనంగా నిమజ్జనం చేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా 5వ రోజు జై గణేష్ మహరాజ్‌కి జై అంటూ నినాదాలు చేస్తూ భక్తులు నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ చిందులు వేసుకుంటూ రంగులు చల్లుకుంటూ చిన్నాపెద్దా తేడా లేకుండా తరలివెళ్లారు. కౌన్సిలర్ కోడిరమణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 18 అడుగుల పెద్ద గణనాథుడి ప్రతిమను క్రేన్ సహాయంతో భారీ వాహనంపైకి ఎత్తి నిమజ్జనానికి తరలించారు. చెన్నారెడ్డి కాలనీ, రాజారెడ్డి కాలనీ, ఆర్టీసీ సర్కిల్, భజన మందిరం వీధి, అహోబిలాపురం, మారుతి హాలు రోడ్డు తదితర ప్రాంతాల్లో వినాయక ప్రతిమలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. మారుతి హాల్ రోడ్డులోని చౌడమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డూను రాకేష్ రూ. 41వేలకు పాట పాడి దక్కించుకున్నారు.

వేంపల్లెలో....

వేంపల్లె: వేంపల్లెలో గణేష్ నిమజ్జనం ఘనంగా జరిగింది. మూడు, నాలుగు రోజుల ప్రత్యేక పూజల అనంతరం చాలా వరకు వినాయక విగ్రహాలకు గ్రామోత్సవాలు నిర్వహించి నిమజ్జనం పూర్తిచేయగా ఐదో రోజు మంగళవారం మిగిలిన ప్రాంతాలన్నింటిలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు పురవీధుల్లో ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. గాజులపేట, వడ్డెవీధి, గండిరోడ్డు, శ్రీరాంనగర్, పలు గ్రామాల్లో అన్నిచోట్ల గ్రామోత్సవం నిర్వహించి నిమజ్జనం పూర్తిచేశారు. చక్రాయపేట మండలం తక్కెళ్లపల్లె గ్రామం, మర్రిపల్లె సమీప జీఎన్ఎస్ఎస్ కాల్వలో భక్తులు నిమజ్జనం చేశారు. ముత్తరాసువీధిలో ఏర్పాటు చేసిన వినాయకున్ని సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు దర్శించుకున్నారు.

గణేష్ లడ్డూ రూ. 50వేలు



వేంపల్లె శ్రీరాంనగర్‌లో దక్కించుకున్న గణేష్ లడ్డూతో మేస్త్రీ వెంకటరమణ తదితరులు

స్థానిక శ్రీరాంగనర్‌లో, శ్రీరాముల గుడివద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన లడ్డూలను వేలం వేశారు. ఇందులో శ్రీరాంగనర్ లడ్డు రూ. 50వేలు, శ్రీరాముల గుడివద్ద లడ్డు రూ 55 పలికింది. శ్రీరాంనగర్‌లో టీడీపీ నేత మేస్త్రీ వెంకటరమణ, శ్రీరాముల గుడివిగ్రహ కమిటీ లడ్డును యువజన సంఘ నేతలు ప్రసాదాన్ని దక్కించుకున్నారు.

వేములలో...

వేముల: వేముల వేంకటేశ్వరపురంలో వినాయక విగ్రహ నిమజ్జనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ కమిటీ నిర్వాహకులు స్వామి వారి లడ్డూను వేలం వేయగా వేముల వాసి అన్నారెడ్డి పుల్లారెడ్డి రూ. 73వేలకు దక్కించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. జానపద గేయాలు, చక్కభజనలు నిర్వహించారు.

హనుమద్వాహనంపై శ్రీరంగడు

రేపటి నుంచి మహాకుంభాభిషేకం

పులివెందుల టౌన్



హనుద్వాహనంపై శ్రీరంగనాథస్వామి

శ్రీరంగనాథస్వామి ఆలయంలో నూలు పూజ పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 4వ రోజు స్వామి వారు హనుమద్వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ విశేష పూజలు జరిపించారు. కండువాలతో సత్కరించి ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవదేవున్ని మనసారా భక్తులు వేడుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులు వనభోజన మహోత్సవం నిర్వహించారు. 31వ తేదీ గురువారం నుంచి శ్రీరంగనాథస్వామి ఆలయ రాజగోపురం పునరుద్ధరించిన సందర్భంగా మూడు రోజులు మహా కుంబాభిషేక మహోత్సవాలు జరుగనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. యాగశాల ప్రవేశం, మహాగణపతి, స్వస్తి వాచన, గోపూజ, నవగ్రహ, శ్రీచక్ర స్థాపన, పంచ హోమకుండ అగ్ని ప్రతిష్ఠ, హోమాలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 1న బండలాడుగు పోటీలు నిర్వహించనున్నారు.

జీవ నదుల ఉనికిని కాపాడుకుందాం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీఐ ప్రసాద్

పులివెందుల టౌన్: మనదేశంలో ఉన్న జీవనదుల ఉనికిని కాపాడుకుందామని, దీనికి ప్రజల సమష్టి కృషి అవసరమని పులివెందుల అర్బన్ సీఐ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ లో స్నేహత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నదుల సంరక్షణ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనదులుగా పిలువడే గంగా, యమున, పెన్నా, తుంగభద్ర, గోదావరి, కృష్ణా తదితర నదులన్నీ ప్రస్తుత ఉనికిని కోల్పోయే ప్రమాదంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒకప్పుడు కళకళలాడే జీవనదులు నీరు లేక తమ ఉనికిని కోల్పోతున్నాయన్నారు. సద్గురు జగ్గీవాసుదేవ్ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు చేపడుతున్న ర్యాలీకి మద్దతుగా నిలబడాలన్నారు. అలాగే చెట్లను సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐలు రవి, గోపీనాథ్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సేవా సమితి రాజు పట్టణంలో ప్రచారం చేపట్టారు. 8000980009 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవాలన్నారు.

వేడుకగా విగ్రహ ప్రతిష్ఠ

హాజరైన ఎంపీ అవినాష్‌రెడ్డి

వేంపల్లె: కత్తలూరు పంచాయితీ తాటిమాకులపల్లె గురివిరెడ్డి స్వామి ఆశ్రమంలో శ్రీయోగానంద గురివిరెడ్డి స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం వేడుకగా జరిగింది. ఆశ్రమ నిర్వహణా కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. మంగళవారం వేకువజామున గురివిరెడ్డి స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ఈ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ రవికుమార్‌రెడ్డి, కత్తలూరు సర్పంచు ప్రసాదరెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆశ్రమ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ అవినాష‌రెడ్డిని శాలువ, పూలమాలలతో సత్కరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. రాత్రికి వీరబ్రహ్మంగారి జీవిత చరిత్రను నాటక రూపంలో ప్రదర్శించారు.

జాతీయ స్థాయి కరాటేలో రాణించాలి



కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ఏఎస్పీ కృష్ణారావు

పులివెందుల టౌన్: కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో రాణించాలని ఏఎస్పీ కృష్ణారావు పేర్కొన్నారు. మంగళశారం ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీని కరాటే మాస్టర్ విజయ్ కలిసి కరాటేలో విద్యార్థులు సాధించిన పతకాలును ఆయన చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు. 27,28వ తేదీల్లో రాజంపేటలో నిర్వహించిన 4వ ఏపీ రాష్ట్రస్థాయి రాటే చాంపియన్ షిప్-2017 పోటీల్లో పులివెందులకు చెందిన నారాయణ పాఠశాల విద్యార్థులు బీబీజాన్ కటా, ఫైట్‌లో గోల్డ్‌మెడల్ సాధించగా, జాన్ విల్సన్ కటాలో గోల్డ్‌మెడల్, ఫైట్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు. స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థులు సోహెల్ ఆమీన్ కటా, ఫైట్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు. హరిసాయినాథ్ కటాలో గోల్డు మెడల్, ఫైట్‌లో బ్రాంజ్ మెడల్ సాధించాడు. వీరిని ఏఎస్పీ కృష్ణారావు మెడల్స్‌ను అందించి అభినందించారు.